అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 2-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 243 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

నేడు నింగిలోకి ఆదిత్య ఎల్-1

కౌంట్‌డౌన్ షురూ..

- సూర్యునిపై ప్రయోగానికి ఇస్రో సిద్ధం



న్యూఢిల్లీ : చంద్రయాన్-3 విజయవంతమైన తర్వాత ఇస్రో మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఈసారి సూర్యునిపై ఇస్రో ప్రయోగం చేయనుంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో ఈ ప్రయోగానికి శుక్రవారం మధ్యాహ్నం 12.10 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. 23 గంటలకు పైగా ఈ కౌంట్‌డౌన్ ప్రక్రియ కొనసాగనుంది. శనివారం (సెప్టెంబరు 2) ఉదయం 11.50 గంటలకు ఆదిత్య-ఎల్ 1 ఉపగ్రహాన్ని మోసుకుని పీఎస్ఎల్వీ సీ-57 ...13లో



ఇండియా కూటమి సమావేశానికి హాజరైన వివిధ పార్టీల నేతలు

జట్టుగా పోటీ..

ఉమ్మడిగా పోరాటం

- 30లోగా సీట్ల సర్దుబాటు
- దేశవ్యాప్తంగా భారీ సభలు, ర్యాలీలు
- సమన్వయ కమిటీతోపాటు ఐదు కమిటీల నియామకం
- దాడులు, అరెస్టులకు భయపడేది లేదని స్పష్టీకరణ
- వచ్చే లోక్‌సభ ఎన్నికలపై ఇండియా కూటమి నిర్ణయం

రాబోయే లోక్‌సభ ఎన్నికలలో మతతత్వ బీజేపీని మట్టికరిపించేందుకు కలసికట్టుగా పోరాడాలని ప్రతిపక్ష ఇండియా కూటమి నిర్ణయించింది. ముంబయిలో రెండు రోజుల పాటు జరిగిన 28 పార్టీల ఇండియా కూటమి సమావేశం శుక్రవారం ఈ మేరకు తీర్మానం ఆమోదించింది. సాధ్యమైనంత వరకూ ఉమ్మడి పోరాటం సాగించాలని, ఇందుకోసం వెంటనే సీట్ల సర్దుబాటుపై సంప్రదింపులు ప్రారంభించి ఈ నెల 30వ తేదీ లోగా ముగించాలని, ఈ ప్రక్రియలో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ప్రదర్శించాలని సమావేశంలో నిర్ణయించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సమన్వయ కమిటీ, ప్రచార కమిటీ, మీడియా కమిటీతో పాటు సామాజిక మాధ్యమాల కార్యాచరణ బృందాన్ని ఏర్పాటుచేశారు. చంద్రయాన్ ప్రయోగాన్ని విజయవంతం చేసిన ఇస్రో బృందాన్ని సమావేశం అభినందించింది. సమావేశ తీర్మానాలను శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) నేత ఆదిత్య ఠాక్రే చదివి వినిపించారు.

న్యూఢిల్లీ : 'ఇండియా ఏకమవుతోంది... ఇండియా గెలుస్తుంది' అనే నినాదంతో ముందుకు సాగనున్నట్టు ఇండియా కూటమి కూటమి ప్రకటించింది. ప్రజా ప్రాధాన్యత కలిగిన అంశాలు, ప్రజా సమస్యలపై దేశంలోని వివిధ ప్రాంతాలలో సాధ్యమైనంత త్వరగా భారీ సభలు, ర్యాలీలు చేపట్టాలని నిర్ణయించింది.

బీజేపీకి అధికారం కల్ల

ఈ వేదిక దేశానికి ప్రాతినిధ్యం వహిస్తోందని సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారు. ఈ పార్టీలన్నీ ఏకమైతే బీజేపీ అధికారంలోకి రావడం అసంభవమని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలన్నీ సమర్థవంతంగా పని చేయాలని, అందుకోసమే సమన్వయ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. నాయకుల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకుంటామన్న నమ్మకం తమకు ఉన్నదని అన్నారు. కలసికట్టుగా పని చేయాలని నిర్ణయించామని, దేశ ప్రజలు ...6లో

14 మందితో సమన్వయ కమిటీ, ఎన్నికల వ్యూహ కమిటీ

ఇండియా కూటమి 14 మందితో సమన్వయ కమిటీ, ఎన్నికల వ్యూహ కమిటీని ప్రకటించింది. ఈ కమిటీలో కెసి వేణుగోపాల్ (కాంగ్రెస్), శరద్ పవార్ (ఎన్‌సీపీ), టిఆర్ బాలు (డీఎంకే), జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ (జేఎంఎం), సంజయ్ రౌత్ (శివసేన), బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ (ఆర్జేడి), అభిషేక్ బెనర్జీ (టీఎంసీ), రాఘవ్ చద్దా (ఆప్), జావేద్ ఖాన్ (ఎస్పీ), లలన్ సింగ్ (జేడీయూ), డి రాజా (సీపీఐ), ఒమర్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), మెహబూబా ముఫ్తీ (పీడీపీ) ఈ కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు. ఈ కమిటీకి కన్వీనర్‌ను ప్రకటించలేదు.

వేదాంత రహస్య లాబీయింగ్

పర్యావరణ నిబంధనలకు తూట్లు

- కేంద్ర మాజీమంత్రి జవదేకర్ ప్రమేయం
- దొడ్డిదారిన మార్పులు
- ఓసీసీఆర్‌పీ రిపోర్ట్



ప్రధాని నరేంద్ర మోడీతో వేదాంత చైర్మెన్ అనిల్ అగర్వాల్ (ఫైల్)


న్యూఢిల్లీ : కార్పొరేట్ల మోసాలు, అక్రమాలకు మోడీ సర్కార్ దన్నుగా నిలుస్తోందని.. వారి లాబీయింగ్‌కు తలొగ్గుతోందని ఓసీసీఆర్‌పీ రిపోర్ట్ స్పష్టం చేసింది. అదానీ అక్రమాలు, ఆర్థిక మోసాలను బయటపెట్టిన లాభాపేక్షలేని సంస్థ ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ (ఓసీసీఆర్‌పీ) తాజాగా మైనింగ్ వ్యాపార దిగ్గజం అనిల్ అగర్వాల్‌కు చెందిన వేదాంత గ్రూపు ప్రభుత్వంతో చేసిన తెరచాటు లాబీయింగ్‌ను బయటపెట్టింది. కరోనా సమయంలో కీలక పర్యావరణ నిబంధనలను బలహీనపర్చేందుకు రహస్య లాబీయింగ్ చేసిందని ఓసిసిఆర్‌పి తన రిపోర్ట్‌లో వెల్లడించింది. సొంత షేర్లలో అదానీ కుటుంబం అజ్ఞాత పెట్టుబడులతో భారీగా అక్రమాలకు పాల్పడి పెద్ద మొత్తంలో లబ్ధి పొందినట్లు ఆరోపించిన ఓసీసీఆర్‌పీ.. మరుసటి రోజే వేదాంత గ్రూపు మోసాలను బయటపెట్టింది.

జనవరి 2021లో వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ అప్పటి పర్యావరణ శాఖ మంత్రి ప్రకాష్ జవదేవకర్‌తో మోసపూరిత సంప్రదింపులు చేసిందని తెలిపింది. కొత్త పర్యావరణ అనుమతులు పొందకుండానే మైనింగ్ కంపెనీలు 50 శాతం వరకు ఉత్పత్తిని పెంచుకోవడానికి ప్రభుత్వంతో లాబీయింగ్ చేశారని తేలింది. దీంతో ప్రపంచ వేదికలపై భారత్ మరింత కఠినమైన పర్యావరణ చట్టాలపై ...13లో

జమిలిపై కమిటీ

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో నియామకం





న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ, శాసనసభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ విధానం ఆచరణ సాధ్యమేనా? దీనిని అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యలేమిటి? వంటి అంశాలను అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ దేశంలోని రాజకీయ పార్టీలతోనూ, రాష్ట్రాలతోనూ విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతుంది.

అయితే లోక్ సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు, వెనుకగా 13 రాష్ట్రాల శాసన సభల ఎన్నికలు జరగవలసి ఉంటుంది. కేంద్రం తీరుతో ఈ రాష్ట్రాల ఎన్నికలపై ప్రభావం పడుతుంది. 'ఒక దేశం-ఒకేసారి ఎన్నికలు' కోసం చట్టాన్ని తీసుకురావాలంటే శాసన పరిశీలన సంఘం ద్వారా సిఫారసులను పొందాల్సి ఉంటుంది. కానీ దీని కోసం ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయడంపై సర్వత్రా చర్చ జరుగుతుంది. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం లేదని కొందరు చెబుతున్నారు. ఇప్పటికే దీనిని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.

రాష్ట్రాలను ఒప్పించాలి

లోక్‌సభ ఎన్నికలు షెడ్యూలు ప్రకారం జరుగుతాయని అనుకుంటే, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒరిస్సా, సిక్కిం శాసన సభల ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరగవలసి ఉంది. కానీ ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, మిజోరాం, తెలంగాణ, రాజస్థాన్ శాసన సభల ఎన్నికలు లోక్‌సభ ఎన్నికల కన్నా ఐదు నెలల ముందుగానే జరగవలసి ఉంది. మరోవైపు హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ శాసన సభల ...13లో

నాటి ప్రబుద్ధులే నేడూ ఉన్నారు

తెల్లోళ్లకు తొత్తులుగా పనిచేశారు

- గాంధీ మార్గంలోనే తెలంగాణ స్వప్నం సాకారం
- సకల జనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య పోరాట కాలంలో బ్రిటీష్ పాలనే బాగుందనీ, వారు మన దేశాన్ని ఉద్ధరిస్తున్నారంటూ కొందరు దురాలోచనాపరులు తెల్లోళ్లకు తొత్తులుగా పని చేశారని సీఎం కేసీఆర్ తెలిపారు. అలాంటి ప్రబుద్ధులు నేడు కూడా ఉన్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. మహాత్ముని విగ్రహానికి, భరతమాత చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గాంధీ మార్గంలోనే తెలంగాణ స్వప్నం సాకారమైందని ...6లో



అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు

ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ ప్రకటిస్తాం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

- ఏటా ఉపాధ్యాయ నియామకాలు
- యూఎస్‌పీసీ మహాధర్నాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం విధ్వంసం : హరగోపాల్
- రాజ్యాంగబద్ధంగా లేని పాలన అంతం కావాలి : కోదండరామ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తాము అధికారంలోకి వస్తే కాంట్రిబ్యూరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేస్తామని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి చెప్పారు. ఉద్యోగాల భర్తీ కోసం క్యాలెండర్‌ను ప్రకటిస్తామన్నారు. ఉద్యోగ విరమణను దృష్టిలో ఉంచుకుని ...6లో



రాజనర్సింహ, కుమార్తె త్రిష



మైనంపల్లి , కుమారుడు రోహిత్

ఒకే కుటుంబంలో రెండు టికెట్లు సాధ్యమేనా?

మైనంపల్లికి దారులు మూసకుపోయినట్టేనా?

- ఒక్కో లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలో బీసీలకు రెండు అసెంబ్లీ సీట్లు దక్కుతాయా..?
- కాంగ్రెస్‌కు సమస్యగా మారిన ఉదయ్‌పూర్ డిక్లరేషన్

నవతెలంగాణ-
మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/సిటీ బ్యూరో

"పార్టీలో ఐదేండ్ల కన్న తక్కువ అనుభవమున్న నాయకుల కుటుంబంలో ఒక్కరికే టికెట్ ఇవ్వాలి. అలాగే ప్రతి లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో రెండు సీట్లను బీసీలకు కేటాయించాలి' అని గతేడాది మేలో రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ చింతన్ శిబిరంలో డిక్లరేషన్ చేశారు. దీన్ని కర్నాటక ఎన్నికల్లో అమలు చేయగా, తెలంగాణలో అమలు చేయాలా.. వద్దా అనే చర్చ నడుస్తోంది. పీఈసీ సమావేశంలో 'ఉదయ్‌పూర్ డిక్లరేషన్' పైనే ప్రధానంగా చర్చ సాగింది. అంతిమంగా అధిష్టానం నిర్ణయం వచ్చే వరకు రెండు టికెట్లు ఆశించే కుటుంబాలు, దరఖాస్తు చేసిన బీసీలకు ఉత్కంఠ తప్పదని తెలుస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. అలాగే రెండు లోక్‌సభ సెగ్మెంట్లున్నాయి. పది స్థానాలకు 22 మంది ఆశావహులు టికెట్ల కోసం దరఖాస్తు చేశారు. వీరిలో ఒకే కుటుంబం నుంచి రెండు టికెట్లు ఆశిస్తున్న వారున్నారు. ఏడుగురు బీసీలు తమకు టికెట్ కావాలని పట్టుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో దరఖాస్తుల పరిశీలన, అభ్యర్థుల బలాబలాల్ని పరిశీలించేందుకు పీఈసీ కమిటీ సమావేశమైంది. అందులో రెండు టికెట్లపై పెద్ద వాగ్వివాదమే జరిగింది. కాంగ్రెస్‌లోని సీనియర్ నాయకులు ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అంశాన్ని తెరమీదికి తెచ్చారు. దీంతో రెండు టికెట్లు ఆశిస్తున్న రెండు పెద్ద కుటుంబాలకు నిరాశ ఎదురయ్యే అవకాశముందంటున్నారు. బీసీలు మాత్రం అదే డిక్లరేషన్‌ను బేస్ చేసుకుని టికెట్లు ...6లో

విషజ్వరాలను అరికట్టాలి

ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విషజ్వరాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తీవ్రమైన జ్వరంతోపాటు ఒళ్లు నొప్పులు, జలుబు, దగ్గుతో ప్రజలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఫ్లూ, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాలతో ఆస్పత్రులకు జనం క్యూ కడుతున్నారని వివరించారు. స్థానికంగా ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేకపోవడంతో ప్రయివేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లకు వెళ్లడంతో డబ్బులు విపరీతంగా ఖర్చవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోనూ వైరల్ జ్వరాలతో ప్రజలు పెద్దఎత్తున మంచాన పడుతున్నారని తెలిపారు. సీజనల్‌గా వచ్చే ఈ జ్వరాల నుంచి ప్రజలు వాటి బారిన పడకుండా ముందుస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే ఏఎన్ఎంలు గత 15 రోజులుగా సమ్మెలో ఉండడంతో పర్యవేక్షణ, వైద్యం అందడంలేదని పేర్కొన్నారు. దోమల ...13లో

నేటి నుంచి డబుల్ ఇండ్ల పంపిణీ

జీహెచ్ఎంసీ పరిధిలో ఒకే రోజు 11700 ఇండ్ల పంపిణీ



- లబ్ధిదారుల సమక్షంలోనే లాటరీ
- బీజేపీకి ఓటమి భయం..అందుకే తెరపైకి జమిలి: మంత్రి తలసాని

నవతెలంగాణ- సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సొంతిల్లు లేని పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని పశు సంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ...13లో

కాంగ్రెస్ కూర్పు ఎలా..?

ఖమ్మంలో జనరల్ స్థానాలన్నింటికీ బలమైన నేతలు

- 'కారు' దిగిన నేతలతో కాంగ్రెస్‌లో ఫుల్ జోష్
- ఎవర్ని ఎక్కడ సర్దుబాటు చేయాలో తెలియక సతమతం



పొంగులేటి | జలగం వెంకట్రావు | షర్మిల | తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కొక్కరిగా కారు దిగుతున్న నేతలతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం పెరగడంతో పాటు, కొత్త తలనొప్పులూ వచ్చి పడుతున్నాయి. ముఖ్యంగా జనరల్ స్థానాలు పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం విషయంలో తీవ్ర పోటీ నెలకొంది. ఎవర్ని ఎక్కడ సర్దుబాటు చేయాలో తెలియని స్థితిలో కాంగ్రెస్ అధిష్టానం దీర్ఘాలోచనలో పడింది. కొద్ది రోజుల క్రితం టీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తాజాగా కారు దిగేందుకు సిద్ధమైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేపోమాపో చేయందుకోవాలని భావిస్తున్న జలగం వెంకట్రావు, ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలతో టచ్‌లో ఉన్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత షర్మిల... ఇలా అందరూ ఉమ్మడి జిల్లాలో ఉన్న మూడు అన్ రిజర్వుడు అసెంబ్లీ స్థానాల కోసం పోటీ పడుతున్నారు. వీరిలో ఎవరిని ఎక్కడి నుంచి బరిలో దింపాలనే విషయమై కాంగ్రెస్ పార్టీలో సందిగ్ధత నెలకొంది.

పాలేరు సీటు యమా హాటు గురూ..!

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాంగ్రెస్ బాగా బలంగా ఉన్న నియోజకవర్గాల్లో పాలేరు ముందంజలో ఉంటుంది. ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్‌లో చేరబోతున్న షర్మిల, తుమ్మల నాగేశ్వరరావు ఆసక్తి చూపుతున్నారు. కొత్తగూడెం నుంచి పోటీ చేస్తారని భావిస్తున్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి సైతం పాలేరు సీటుకే మొదటి ప్రాధాన్యత అన్నట్టుగా ఉన్నారు. ఖమ్మం లేదా పాలేరు నుంచి పోటీ చేయాలని పొంగులేటి అనుచరుల ప్రధాన డిమాండ్‌గా ఉంది. 'పోయిన చోటే వెతుక్కోవాలనే' కోణంలో తుమ్మల నాగేశ్వరరావు గత ఎన్నికల్లో ఓడిన పాలేరు నుంచే గెలిచి తన సత్తా ఏంటో చూపించుకోవాలని భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరే విషయంలో ...13లో

చర్చలు సఫలం... సమ్మె విరమణకు ఒప్పందం

డీహెచ్ డాక్టర్ జి.శ్రీనివాసరావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్/ ముషీరాబాద్

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలు, సమ్మెపై సీఐటీయూ, ఏఐటీయూసీ, బీఆర్టీయూ, తదితర సంఘాలు నాయకులు, కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ప్రతినిధులతో నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు.

శుక్రవారం ఆయన వివిధ సంఘాల నాయకులతో హైదరాబాద్ కోఠిలోని తన కార్యాలయంలో చర్చించారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంల డిమాండ్ల అమలుకున్న సాధ్యాసాధ్యాలపై కమిటీ వేయాలని ఆయా యూనియన్ల కోరికను మన్నించి ప్రభుత్వం అందకు అంగీకరించిందని తెలిపారు. ప్రభుత్వం తరపున సమ్మె విరమించాలని కోరగా యూనియన్ నాయకులు సానుకూలంగా స్పందించారనీ, ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చిన నాటి నుంచే సమ్మె విరమిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల 4న కమిటీ వేస్తూ ఉత్తర్వులు విడుదల చేయ నున్నట్టు తెలిపారు.

జీవో వచ్చాకే సమ్మె విరమణ :భూపాల్

చర్చల అనంతరం తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ - సీఐటీయూ అనుబంధం) గౌరవాధ్యక్షులు భూపాల్ మీడియాతో మాట్లాడారు. అన్ని జిల్లాల నాయకులతో సంప్రదించిన వారి సమ్మతితోనే జీవో వచ్చాక సమ్మె విరమించాలని నిర్ణయించినట్టు తెలిపారు. అప్పటి వరకు సమ్మె యధాతథంగా కొనసాగుతుందని చెప్పారు. ప్రభుత్వం కమిటీ వేశాక నివేదిక సమర్పించాల్సి ఉంటుందనీ, అందుకోసం నాలుగైదు రోజుల్లో రాష్ట్ర కమిటీ సమావేశం ఉంటుందని తెలిపారు. సోమవారం జీవో వచ్చేంత వరకు ముందు నిర్ణయించినట్టుగానే సమ్మె కార్యక్రమాలను కొనసాగించాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు సూచించారు.



విద్యుత్ రిసోర్స్ ప్లాన్ ఇచ్చిన డిస్కంలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ రిసోర్స్ ప్లాన్‌ను డిస్కంలు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ)కి సమర్పించాయి. 5, 6 వ నియంత్రిత కాలాలకు సంబంధించిన ప్రణాళికల్ని వేర్వేరుగా ఇచ్చారు. 2024-25 నుంచి 2028-29 వరకు 5వ నియంత్రణ కాలంగా, 2029-30 నుంచి 2033-34 వరకు 6వ నియంత్రణ కాలంగా పేర్కొన్నారు. 5వ నియంత్రణ కాలంలో మొత్తం విద్యుత్ అమ్మకాలు - 66,012 మిలియన్ యూనిట్లు కాగా, 6వ నియంత్రణ కాలంలో మొత్తం విద్యుత్ అమ్మకాలు - 88,689 మి.యూ.,గా లెక్కించారు. వరుస నియంత్రణ కాలాల్లో నష్ట అంచనా 3.56 శాతం - 3.53 శాతంగా నిర్ణయించారు. పంపిణీ నష్టాలు 10.36 శాతం - 10.14 శాతంగా లెక్కించారు. విద్యుత్ అవసరాలు - 2028-29 నాటికి 1,05,957 మి.యూ., 2033-34 నాటికి 1,40,637 మి.యూ.,కాగా, విద్యుత్ లభ్యత - 2028-29 నాటికి 1,22,090 మి.యూ., 2033-34 నాటికి 1,14,657 మి.యూ.,ఉంటుందని అంచనా వేశారు. ఈ నివేదికపై టీఎస్ ఈఆర్సీ పరిశీలన చేసి, బహిరంగ విచారణ నిర్వహించాల్సి ఉంటుంది.

నెలరోజుల్లో సింగరేణీయులకు బకాయిలు చెల్లింపు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కార్మికులకు వేజ్‌బోర్డ్ బకాయిలు రూ.1,726 కోట్లను నెలరోజుల్లోపు చెల్లిస్తామని ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల ఒక్కో కార్మికుడికి సగటున రూ.4 లక్షల వరకు బకాయిల సొమ్ము లభిస్తుందని వివరించారు. దీనికి సంబంధించిన లెక్కల కోసం అన్ని విభాగాలను డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) ఎన్ బలరామ్ సన్నద్ధం చేశారు. ఈ బకాయిలను ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న కార్మికులకు చెల్లిస్తున్నామనీ, పదవీ విరమణ చేసిన కార్మికులకు త్వరలో చెల్లిస్తా మన్నారు.

రాష్ట్రంలో బీజేపీ ఎక్కడా లేదు

- బీఆర్ఎస్ గెలుపు ఖాయం : ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎక్కడా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ గెలుపు ఖాయమనీ, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతా రని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసం లో జగిత్యాల కార్యకర్తల సమా వేశంలో కవిత మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సంజయ్ మరింత స్ఫూర్తితో పనిచేయాలని చెప్పారు. గత ఎన్నికల్లో జగిత్యాల అడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం సంతోషమనిపించిందని అన్నారు. కరోనా సమయంలో విశేష సేవలందించిన సంజయ్ ని అభినందించారు. ఎమ్మెల్సీ రమణ సమన్వయంతో ఎమ్మెల్యే సంజయ్ మరోసారి అద్భుతమైన మెజార్టీతో గెలుస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. అయితే ఈ నియోజక వర్గానికి జీవన్‌రెడ్డి చేసిందేమీ లేదని ఆమె ఆరోపించారు.

ఆర్టీసీ 'రాఖీ' ఆదాయం రూ.22.65 కోట్లు

- గమ్యస్థానాలకు చేరిన 40.92 లక్షల మంది ప్రయాణీకులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్‌ఆర్టీసీ రాఖీ పౌర్ణమి సందర్భంగా 40.92 లక్షల మంది ప్రయాణీకుల్ని గమ్యస్థానాలకు చేర్చి రూ.22.65 కోట్ల రాబడిని సాధించింది. అత్యధికంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 104.68 శాతం ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) నమోదయ్యింది. గత ఏడాది రాఖీ పౌర్ణమికి ఆర్టీసీకి రూ.21.66 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది దానికంటే ఎక్కువ ఆదాయం వచ్చినట్టు సంస్థ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. గత ఏడాది కంటే దాదాపు లక్ష మంది ప్రయాణీకులు అదనంగా రాకపోకలు సాగించారని వివరించారు. అలాగే, గత ఏడాది రాఖీ రోజు 35.55 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరిగాయి. ఈ ఏడాది 36.77 లక్షల కిలోమీటర్లు తిరిగినట్టు తెలిపారు. 20 డిపోల్లో 100 శాతానికి పైగా ఓఆర్ నమోదైందన్నారు. రికార్డుస్థాయిలో అత్యధికంగా ఒక కిలోమీటర్‌కు రూ.65.94 పైసలు వరంగల్-1 డిపో, రూ.65.64 పైసలు భూపాలపల్లి డిపో సాధించాయని పేర్కొన్నారు. 'ప్రజా రవాణా వ్యవస్థ వెంటే తాము ఉన్నామని ప్రజలు మరోసారి నిరూపించారు' అని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు ముఖ్యంగా మహిళా ఉద్యోగులు రాఖీ పండుగ రోజును త్యాగం చేసి మరీ విధులు నిర్వర్తించారని గుర్తు చేశారు. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఆర్టీసీపై ప్రజలు ఇదే తరహా విశ్వాసాన్ని వ్యక్తంచేసేలా సిబ్బంది కృషి చేయాలని ఆకాంక్షించారు.

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

రూ. 934 కోట్లతో తయారీ ప్లాంట్ ఏర్పాటు సుముఖత

- మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ డివైస్‌లు, గొరిల్లా గ్లాసుల తయారీ
- రాష్ట్రంలో 800 మందికి ఉపాధి
- కార్నింగ్ సంస్థ బృందంతో మంత్రి కేటీఆర్ సమావేశం
- భారీ పెట్టుబడుల పట్ల హర్షం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కార్నింగ్ సంస్థ తన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. న్యూయార్క్ కేంద్రంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తున్న కార్నింగ్ సంస్థ మెటీరియల్ సైన్స్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థగా నిలిచింది. ఆ సంస్థ రాష్ట్రాన్ని తన తయారీ కేంద్రంగా ఎంచుకున్నది. రూ. 934 కోట్లతో తన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సంస్థ ముందుకు వచ్చింది. తద్వారా హైదరాబాద్ కేంద్రంగా మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అవసరమైన గొరిల్లా గ్లాస్‌ను తయారు చేయనుంది. ఇలాంటి గొరిల్లా గ్లాస్ తయారీ ప్లాంట్‌కు దేశంలోనే తెలంగాణ తొలి కేంద్రం కానున్నది. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఎనిమిది వందల మందికిపైగా ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్‌తో సంస్థ సీనియర్ ఉపాధ్యక్షులు జాన్ బెయిని ప్రతినిధి బృందం శుక్రవారం సమావేశమైంది. సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఐటీ శాఖ ఎలక్ట్రానిక్స్ డైరెక్టర్ సుజయ్ కారంపురి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ సంబంధిత రంగాలకు రాష్ట్రం తయారీ కేంద్రంగా మారుతున్న తీరును వివరించారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగ ఈకో సిస్టం రాష్ట్రంలో బలోపేతమైన తీరును, అందుకోసం గత తొమ్మిదేండ్లు కొనసాగుతున్న కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా అనేక ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయనీ, మరికొన్ని సంస్థలు తమ కార్యకలాపాలను విస్తృతపరుస్తున్న విషయాన్ని మంత్రి కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వ్యాపార అనుకూలతలు, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అనుబంధ రంగాల్లో తయారీ రంగ పెట్టుబడుల కోసం ప్రభుత్వం చూపిస్తున్న చొరవను, ప్రోత్సాహాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని తమకు తయారీ ప్లాంట్ కేంద్రంగా ఎంచుకున్నట్టు కార్నింగ్ సంస్థ ప్రతినిధులు మంత్రికి తెలిపారు. తమ తయారీ కేంద్రాన్ని హైదరాబాద్ నగరానికి తీసుకువచ్చే విషయంలో మంత్రి కేటీఆర్ నాయకత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ నిరంతరం తమతో సంప్రదింపులు జరిపిన విషయాన్ని, ప్రభుత్వ చిత్తశుద్ధిని సంస్థ ప్రత్యేకంగా ప్రశంసించింది.

రాష్ట్రానికి గత తొమ్మిదేండ్లుగా అనేక అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయనీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ సంస్థలతోపాటు అనేక అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రంగా తన తయారీ కార్యకలాపాలను ప్రారంభిస్తున్న కార్నింగ్ సంస్థకు మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ కార్యకలాపాల ప్రారంభానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలను అందిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు.

అధికారంమదంతో బీజేపీ విధ్వంసం

- త్రిపురలో పరాకాష్టకు చేరిన దాడులు
- సంఘటిత ఉద్యమాలతో ప్రతిఘటిద్దాం : వ్యకాస ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపు



అగర్తల : అభివృద్ధి మార్గంలో ఉన్న త్రిపురలో జాతి, మతం పేరుతో పేరుతో బీజేపీ విధ్వంసం సృష్టిస్తున్నదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ విమర్శించారు. గత రెండు రోజులుగా త్రిపుర గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తున్నా ఆయన శుక్రవారం నాడిక్కడ మీడియాతో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరుగుతున్న దురాగతాలను వెల్లడించారు. నాటి వామపక్ష పాలనలో అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాన్ని ఇప్పుడు ఆకలి చావులు, ఆత్మహత్యలు, అరాచకాలతో కల్లోల రాష్ట్రంగా అధికార బీజేపీ మార్చిందని విమర్శించారు. ఆదివాసీల హక్కులను పరిరక్షించడంలో అగ్రభాగాన ఉండటంతో పాటు గిరిజనేతర ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలోనూ నాటి ప్రభుత్వం ప్రగతి శీలంగా వ్యవహరించిందని తెలిపారు. ఉపాధి హామీని గత వామపక్ష ప్రభుత్వం సగటున ఏడాదికి 98 పనిదినాలు కల్పించి, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. నేడు 10, 15 రోజులకు మించి ఉపాధి కల్పించడం లేదనీ, చేసిన పనికి వేతనాలు అందించడం లేదన్నారు. కువాయి, అగర్తలా తూర్పు, పశ్చిమ, ఉత్తర జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనిని పరిశీలిస్తే ఆ చట్టం స్ఫూర్తికే విరుద్ధంగా ఉందని చెప్పారు. దీనితో ఆ ప్రాంతంలో గ్రామీణ పేదల ఆకలి చావులు ప్రారంభమయ్యాయనీ, ప్రత్యేకించి గిరిజనులు నివసించే ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువైందని అన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు జరిపి, నాలుగు లక్షల మందికి పట్టాలు ఇచ్చిన ఘనత నాటి మాణిక్ సర్కార్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. నేడు అటవీ భూహక్కుల పత్రాలు నిలిపివేశారని ఫారెస్ట్ కన్జర్వేటివ్ యాక్ట్ సవరించి గిరిజన భూములను సంపన్నులకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. వామపక్ష ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు అటానమస్ కౌన్సిల్ ఇచ్చిందనీ, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించారని తెలిపారు. నేడు దాన్ని బిజెపి బలహీన పరిచిందన్నారు. వీటి పట్ల ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు అరాచకాలకు, హత్యలకు బీజేపీ పాల్పడుతున్నదని, వామపక్షాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతల పై భౌతిక దాడులు, వారి ఆస్తులు ధ్వంసం, ఇల్లును కూలగొట్టడం లాంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇటువంటి అకత్యాలను అడ్డుకునేందుకు రాష్ట్రంలో 1200 పంచాయతీలలో పర్యటించి సభలు జరపాలని, బాధ్యత కుటుంబాలను పరామర్శించాలని వ్యవసాయ కార్మిక సంఘం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అరాచకాలను ప్రతిఘటించేందుకు సెప్టెంబర్ 27న మార్చ్ టు అగర్తల సెక్రటేరియట్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ పర్యటనలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అధ్యక్షులు తుషార్ ఘోష్, త్రిపుర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామలదేవ్, రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సీతా రంజిత్‌రెడ్డికి సీఎం శుభాకాంక్షలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పాలకమండలి సభ్యురాలుగా నామినేట్ అయిన గడ్డం సీతారంజిత్‌రెడ్డి శుక్రవారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు టీటీడీ పాలక మండలి సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు సీఎంకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి, ఆశీర్వాదం తీసుకున్నారు. సీఎంను కలిసిన వారిలో ఆమె భర్త, చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి.రంజిత్ రెడ్డి, కుమారుడు రాజ్ ఆర్యన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

19 నుంచి ఆదివాసీ జాతీయ మహాసభలు

తమిళనాడులో నిర్వహణ

- పోస్టర్‌ను విడుదల చేసిన టీజీఎస్ నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ (ఆర్మ్) జాతీయ మహాసభలు ఈ నెల 19నుంచి 21 వరకు తమిళనాడు రాష్ట్రంలోని నమక్కల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్టు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్మ్ కేంద్ర కమిటీ సభ్యులు శ్రీరాంనాయక్ మాట్లాడుతూ మహాసభలకు దేశవ్యాప్తంగా 450 మంది ఆదివాసీ ఉద్యమ నాయకులు ప్రతినిధులుగా హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్య అతిథులుగా బృందా కారత్, ఆర్మ్ చైర్మెన్ డాక్టర్ మిడియం బాబురావు, కన్వీనర్ జతిన్ చౌదరి పాల్గొంటారని చెప్పారు. మహాసభల ముగింపురోజు ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గిరిజనులకు కల్పించిన రాజ్యాంగ హక్కులను కాల రాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు గత పార్లమెంట్ సమావేశాల్లో అటవీ సంరక్షణ చట్టాన్ని ఆమోదించారని గుర్తుచేశారు. దీంతో 10 కోట్ల మంది గిరిజనులు అడవులనుంచి గెంటి వేయబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజన తెగలపై దాడులు, హత్యలు, మహిళలపై సామూహిక లైంగిక దాడులు తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. డబులింజన్ సర్కార్ మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతర ప్రజల మధ్య చిచ్చుపెట్టి మారణహోమం సృష్టించిందని చెప్పారు. కాశ్మీర్‌లో చట్టాలను రద్దు చేసినట్టు 5,6వ షెడ్యూల్డ్ ప్రాంతంలో అటవీ భూములపై గిరిజనులకున్న ప్రత్యేక హక్కులన్నింటినీ రద్దు చేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఆదివాసీ సంస్కృతి ,ఆచారాలు, ఆహార అలవాట్లపై బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు దాడి చేస్తూ మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బాలు నాయక్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆర్.పాండు నాయక్, నాయకులు గోపీ నాయక్, గోర్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

యువకుని ఘాతుకం

- యువతి మెడపై కత్తితో దాడి..
- ఆపై తాను ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలోని కూకట్‌పల్లి విజయనగర్ కాలనీలో దారుణం జరిగింది. తనను ప్రేమించడం లేదని ఓ యువతిపై కత్తితో దాడి చేసిన యువకుడు అనంతరం తానూ ఆత్మహత్యాయత్నం చేశాడు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన సంచలనం రేపింది. సీఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..

వరంగల్ జిల్లా ఖాజీపేట పట్టణ ప్రాంతానికి చెందిన రాజు నగరానికి వచ్చి ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఓ ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న యువతిని ప్రేమించాలని వెంటబడ్డాడు. ఆమె నిరాకరించడంతో కక్ష పెంచుకున్నాడు. శుక్రవారం కూకట్‌పల్లి విజయనగర్ కాలనీలో యువతి నడుచుకుంటూ వెళ్తుండగా ఆమె మెడపై రాజు కత్తితో దాడి చేశాడు. దాంతో తీవ్ర రక్తస్రావం కావడంతో కుప్పకూలిపోయింది. అనంతరం రాజు ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వారిద్దరినీ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో డిక్లరేషన్ విడుదల చేయాలి

- మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను దేశంలోనూ, రాష్ట్రాల్లోనూ ఆ పార్టీ పాలిత విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సవాల్ చేశారు. శుక్రవారం హైదారాబాద్ లోని బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 50 ఏండ్లకుపైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీలను మోసం చేసి ఓట్లను వేయించుకుందనీ, ఆ పార్టీ డిక్లరేషన్ ను ఆయా వర్గాలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ 1,006 రెసిడెన్షియల్ స్కూళ్లు, దళిత బంధు తదితర అనేక పథకాలు, కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు.

సీపీఐ(ఎం) నాయకులు జూలకంటి పులీందర్‌రెడ్డి
హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు

- గ్రామంలో పోలీసు బందోబస్తు



నవతెలంగాణ-మునగాల

డీవైఎఫ్ఐ మాజీ నాయకులు, సూర్యాపేట జిల్లా నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ జూలకంటి పులీందర్ హత్య కేసులో ఎట్టకేలకు హంతకులకు శిక్ష పడింది. ఐదుగురికి కోర్టు జీవిత ఖైదు విధించింది. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ నిందితులకు 14ఏండ్ల పాటు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. పులీందర్‌రెడ్డిని 2014జనవరి 30న అదే గ్రామానికి చెందిన ఆరుగురు కోదాడ సమీపంలో కత్తులు, గొడళ్లతో అతి కిరాతకంగా నరికి చంపారు. కాంగ్రెస్‌కు చెందిన ఖాశీంఖాన్‌పై 370ఓట్ల మెజారిటీతో పులీందర్‌రెడ్డి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అది జీర్ణించుకోలేని ఖాశీంఖాన్, అతని బంధువులు హత్యకు కుట్ర పన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల మద్దతు సంపాదించలేని ఖాశీంఖాన్ హత్యలకు తెరలేపాడు. సీసీ రోడ్ల నిర్మాణ పనుల బిల్లుల మంజూరు కోసం పీఆర్ఎఈని కలిసేందుకు అదే గ్రామానికి చెందిన అబ్రహంతో కలిసి పులీందర్‌రెడ్డి ద్విచక్ర వాహనంపై కోదాడ వెళ్తున్న క్రమంలో దుండగులు వెంబడించి నరికి చంపారు. 26 ఏండ్లలో గ్రామానికి చెందిన 9 మంది సీపీఐ(ఎం) నాయకులు హత్యకు గురయ్యారు. పులీందర్‌రెడ్డి హత్య కేసు ఇన్నేండ్లుగా విచారణ సాగింది. కేసు పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం (ఎ1)ముద్దాయిగా షేక్ షబ్బీర్, ఏ-2గా కొప్పుల లక్ష్మీనారాయణ, ఏ-3గా షేక్ ఇబ్రహీం, ఏ-4గా మాతంగి శ్రీను, ఏ-5గా దూళిపాల నరేందర్‌కు న్యాయమూర్తి శిక్ష విధించారు. మరో నిందితుడు జలీల్ గతంలో మృతిచెందాడు. గతంలో జరిగిన ఎనిమిది హత్య కేసుల్లో రాజీ కాగా.. పులీందర్‌రెడ్డి హత్య కేసులో మాత్రం నిందితులకు శిక్ష పడింది. కోర్టు తీర్పు పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం ప్రజల పక్షాన నిలిచిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో పోలీసుల పహారా..

కోర్టు తీర్పు నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుమారు 50మంది సివిల్ పోలీసులు, 100 మంది స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు తీర్పుతో గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని పులీందర్‌రెడ్డి భార్య జూలకంటి విజయలక్ష్మీ కోరారు.

యావజ్జీవ శిక్ష విధించటం హర్షణీయం
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చంద్రయ్య

సీపీఐ(ఎం) నాయకులు జూలకంటి పులీందర్‌రెడ్డిని హత్య చేసిన నిందితులకు కోర్టు యావజ్జీవ శిక్ష విధించడం హర్షణీయం. గతంలో గ్రామంలో పార్టీ నాయకులు ముగ్గురు హత్యకు గురైనప్పుడే హంతకులకు శిక్ష పడి వుంటే పులీందర్‌రెడ్డి హత్య జరిగి ఉండేది కాదు. సాక్షులు నికరంగా ఉండటం.. మృతుడి భార్య విజయలక్ష్మీ పోరాటం ఫలించింది. నిందితులకు శిక్షలు పడే వరకు ఆమె ధైర్యంగా నిలబడ్డారు. కోర్టు తీర్పుతో కిరాయిగూండాలకు తగిన చాస్తి జరిగింది. హత్యలో పాల్గొన్న 9 మందికి శిక్ష పడాల్సి ఉన్నప్పటికీ కోర్టు ఆరుగురికి మాత్రమే జైలుశిక్ష విధించింది. ఏదేమైనా న్యాయస్థానం సరైన తీర్పునిచ్చి ప్రజల్లో విశ్వాసం కల్పించింది.

డీకేతో రేవంత్, తుమ్మల భేటీ

- బెంగళూరుకు బయలుదేరిన పీసీసీ చీఫ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్‌లో చేరేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వెంటబెట్టుకుని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి శుక్రవారం బెంగళూరుకు బయలుదేరారు. కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో వారు భేటీ కానున్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ టికెట్ తుమ్మల ఆశిస్తున్న సంగతి విధితమే. అదే స్థానాన్ని వైఎస్‌ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల కూడా ఆశిస్తుండటంతో వారి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. వారిద్దర్ని ఏ విధంగా సర్దుబాటు చేయాలనే అంశంపై రేవంత్, డీకే చర్చించనున్నట్టు తెలుస్తోంది. దీంతో పాటు కాంగ్రెస్‌లో తుమ్మల చేరికకు మూహూర్తం ఖరారు చేయనున్నారు.

కాంగ్రెస్ భయంతోనే 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'

- బీజేపీ సర్కారుపై చామల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీకి కాంగ్రెస్ భయం పట్టుకుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. అందుకే వన్ నేషన్-వన్ ఎలక్షన్ అంటూ కొత్త రాగం ఎత్తుకుందని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ప్రస్తావన వెనుక బీజేపీ భయమే కారణమని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి, తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు ఓటమి ఖాయమన్నారు.

పెరికెలకు నాలుగు సీట్లు ఇవ్వండి
మహేష్‌కుమార్‌గౌడ్‌కు ముత్తినేని వీరయ్య వినతి

సామాజిక న్యాయం దిశగా అడుగులేస్తున్న కాంగ్రెస్ పార్టీ...రానున్న ఎన్నికల్లో పెరికెలకు నాలుగు సీట్లు (మిర్యాలగూడ, మంచిర్యాల, వరంగల్ తూర్పు, పరకాల) కేటాయించాలని పెరికకుల కార్పొరేషన్ సాధన కమిటీ చైర్మెన్ ముత్తినేని వీరయ్య కోరారు. ఈమేరకు శుక్రవారం గాంధీభవన్‌లో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యెండి రవీందర్, బరపటి రవిరాజ్, ముత్తె సత్తెయ్య, అక్కల తిరుపతి వర్మ, బుద్దె పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాల గడువు 16 వరకు పొడిగింపు

- బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరా నికి సంబంధించి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల గడువును ఈనెల 16 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం లేకుండా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీల్లో చేరేందుకు అవకాశముందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో ఆలస్య రుసుం లేకుండానే ప్రవేశాలను చేపట్టాలని వివరించారు ప్రయివేటు కాలేజీల్లో చేరాలంటే రూ.వెయ్యి ఆలస్య రుసుం చెల్లించాలని పేర్కొన్నారు. కాలేజీల ప్రిన్సిపాళ్లు విద్యార్థులను ఈనెల 16 వరకు చేర్చుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన జూనియర్ కాలేజీల్లోనే ప్రవేశాలు పొందాలని విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో ఆ కాలేజీల జాబితాను పొందుపర్చామని వివరించారు.

4.92 లక్షల మంది చేరిక

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఇప్పటి వరకు 4,92,873 మంది చేరారని నవీన్ మిట్టల్ తెలిపారు. ఇందులో ప్రభుత్వ కాలేజీల్లో 83,177 మంది, ప్రభుత్వరంగ కాలేజీల్లో 98,536 మంది, ప్రయివేటు కాలేజీల్లో 3,11,160 మంది ప్రవేశాలు పొందారని వివరించారు.

మణిపూర్ హింసాకాండకు కేంద్రం బాధ్యత వహించాలి

- మండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మణిపూర్‌లోని జరిగి అమానుష హింసాకాండకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాశ్ తెలిపారు. సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువరించిన 'మణిపూర్ మంటలు' పుస్తకాన్ని ఆయన శుక్రవారం మండలి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విభిన్న కులాలు, మతాల, జాతుల సమాహారమైన విశాల భారతదేశాన్ని కుల,మతాల పేరుతో విభజించటం ద్వారా గద్దెనెక్కేందుకు ప్రయత్నించేవారి ఆటలను తిప్పికొట్టాలని సూచించారు. మతసామరస్యం దేశానికి రక్షణగా నిలుస్తుందని తెలిపారు. మణిపూర్ మంటలు లాంటి గాయాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఈ తరం పుస్తకాలను అధ్యయనం చేయాలని సూచించారు.

మతోన్మాద బీజేపీని ప్రతిఘటించండి

మోడీతో రాజీ పడ్డ కేసీఆర్

- ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ప్రజల చూపు : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బీజేపీ పాలనలో అన్ని రాష్ట్రాల్లో మతోన్మాదం పెరిగిపోయిందని, ప్రధాని నరేంద్ర మోడీతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీ పడ్డారని, దేశ ప్రజల సామాజిక, ఆర్థిక, ప్రాణ భద్రతకు ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ప్రజలు చూస్తున్నారని, బీజేపీ ఓటమే లక్ష్యంగా ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో నాగయ్య పాల్గొని మాట్లాడారు. బీజేపీ పాలనలో కనీ వినీ ఎరగని రీతిలో మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు, లైంగికదాడులు పెరిగిపోయాయని విమర్శించారు. మణిపూర్, అసోం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో ఇతర మతస్తులపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. మతోన్మాద శక్తుల మూలంగా దేశ ఆర్థిక భద్రతకు ముప్పు వాటిల్లుతుందని, బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్‌శక్తులకు దోచిపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తొమ్మిదేండ్లలో ధరలు ఆకాశాన్ని ఉంటాయని, దేశ జీడీపీ రోజురోజుకు పడిపోతున్నా పెరుగుతుందని తప్పుడు లెక్కలు చూపుతూ ప్రధాని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ఇంతకాలం బీజేపీకి వ్యతిరేకంగా నిలిచినట్టు నటించాడని, ఇప్పుడు తన కూతురు అరెస్ట్ నిలుపుదల కోసం వారితో రాజీ పడ్డారని విమర్శించారు. మునుగోడులో కమ్యూనిస్టుల సహకారంతోనే గెలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్తులో మిత్రత్వం కొనసాగుతుందని చెప్పి ఒంటరిగా ఎమ్మెల్యే టికెట్లు ప్రకటించారని తెలిపారు. భవిష్యత్‌లో బీజేపీతో పొత్తుకు అంట కాగుతున్నట్టు బీఆర్‌ఎస్ విధానాలు కనిపిస్తున్నాయన్నారు. బీజేపీతో కలిసే ఏ శక్తులతో కమ్యూనిస్టులకు మిత్రత్వం ఉండదని స్పష్టం చేశారు. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా దేశంలో ఏర్పడిన ఇండియా కూటమిలో కమ్యూనిస్టులూ ఉన్నారని తెలిపారు. ఇండియా కూటమి పాట్నా సభలో 16 పార్టీలు పాల్గొనగా, బెంగళూరులో 26 పార్టీలు, ముంబాయి సమావేశంలో 28 పార్టీలు ఉన్నాయని తెలిపారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ.. నువ్వా నేనా అన్నట్టుగా పోటీ పడుతున్న తరుణంలో లౌకిక శక్తుల ఐక్యతను ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. కాంగ్రెస్ వామపక్షాల పొత్తుపై త్వరలో తెలుస్తామని పోటీ చేస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ధరల పెరుగుదలపై పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సువర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, కందునూరు శ్రీను, అంగోతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో సర్పంచ్‌లను సస్పెండ్ చేయాలి

- బీఆర్‌ఎస్‌కే ఓట్లు వేస్తామని తీర్మానించటం రాజ్యాంగ విరుద్ధం :మాజీ మంత్రి షబ్బీర్‌అలీ, నిరంజన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్‌ఎస్‌కే ఓట్లు వేస్తామంటూ గ్రామపంచాయతీల్లో తీర్మానించిన సర్పంచులు, ఉప సర్పంచులను వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఉపాధ్యక్షులు జి నిరంజన్ డిమాండ్ చేశారు. కామారెడ్డి పరిధిలోని కొన్ని గ్రామాల సర్పంచులు ఈ విషయంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించారని విమర్శించారు. అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాష్‌రాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇది రాజ్యాంగ విరుద్ధమనీ, ఇది ఎన్నికల నిబంధనలను ఉల్లంగించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తీర్మానాలను సమర్థించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లీగల్ నోటీసులు ఇవ్వాలని కోరారు.

సంపాదకీయం

పెంచిందెంత... దించిందెంత?

చెల్లెళ్ల కష్టాలు చూడలేక అన్నయ్య ఎంతో ప్రేమతో, అనురాగంతో, అప్యాయతతో కూడిన 'పెద్ద బహుమతి'ని ఇచ్చారు. అయితే ఆయన అధికారంలోకి వచ్చి పదేండ్లవుతోంది. ఇప్పటికీ చాలా రాఖీ, ఓనం పండగలు వచ్చి పోయాయి. కానీ ఆయనకు ఎన్నడూ లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు పుట్టుకొచ్చిందో! పైగా తగ్గించిన ధరతో ప్రజలు పండగ చేసుకోవాలని సోషల్‌మీడియాలో ఆయన పరివారం నేతలు కొన్ని సందేశాలను

బీజేపీ పాలనలో ప్రజల కొనుగోలు శక్తి క్షీణించింది. ద్రవ్యోల్బణం పెరిగింది. నింగినంటిన నిత్యావసరాల ధరలతో నిత్యం పేదలు కుస్తీ పట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంకా పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ భారం వెంబడిస్తూనే ఉంది. ప్రజల్ని ఏదో కొత్తగా ఉద్దరించినట్టుగా గ్యాస్ ధర తగ్గిస్తే బీజేపీ పాలన బాగున్నట్టా? దీనికి దేశమంతా సంబరాలు చేసుకోవాలా?

వైరల్ చేస్తున్నారు. తగ్గింపు వల్ల 33 కోట్ల ఎల్పీజీ వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. దీనివల్ల కేంద్ర ఖజానాకి యేటా పడే భారం రూ.7,680 కోట్ల గురించి కూడా వివరించారు. ఖజానాకు ఏమైనా, ఆర్థికలోటు ఎలా ఉన్నా దేశ ప్రజలే తమకు ముఖ్యమని తమ 'పెద్దమనసు' చాటుకున్నట్టున్నారు పాపం! మరి...వచ్చేది ఎలక్షన్ల పండగ కదా! ముందు జాగ్రత్త పడాలి. అందులో ఆరితేరిన వ్యక్తి మన పెద్దాయన. ఆయనకు ఇలాంటివి వెన్నతో పెట్టిన విద్యనాయే. కర్నాటకలో కంగుతిన్నాక ఉన్న గోచీ ఊడకుండా చూసుకోవాలి కదా.

అందుకే చెల్లెమ్మలపై హఠాత్తుగా ప్రేమ ఉప్పొంగింది. అయితే మణిపూర్‌లో విభజన రాజకీయాలకు ఎంతోమంది చెల్లెమ్మలు బలయ్యారు. పట్టించుకోలేదు. హర్యానాలో మతం మంటలకు హిందూ, ముస్లింలు ఘర్షణలకు దిగారు. ముందుకు రాలేదు. నాకేం! అనుకున్నాడు. అసలే ఆయన దేశ ప్రజల కోసం రాత్రనక, పగలనక విమానాల్లో ప్రయాణిస్తూ విదేశాల్లో అహర్నిశలు కష్ట పడుతున్నరాయే..! గ్యాస్ ధర తగ్గించి ఎన్నికల తాయిలాలకు వేళైందని చెప్పకనే చెపుతూ ఆయన తన 'ప్రేమ'ను మరోసారి తెరపైకి తెచ్చిండు.



యూపీఏ హయాంలో లీటర్ పెట్రోల్ ధర రూ.77, డీజిల్ ధర రూ.60, 14.2కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.410. 2014లో ఎన్‌డీయే అధికారంలోకి వచ్చాక వీటి ధరలు పైపైకే తప్ప క్రూడాయిల్ ధరలు తగ్గినా కిందికి దిగి రాలేదు. ఇప్పుడు పెట్రోల్ ధర రూ.110 ఉండగా డీజిల్ ధర రూ.98, గ్యాస్‌బండ ధర రూ.1155. హైదరాబాద్‌లోనైతే గ్యాస్ రూ.1200కు తక్కువ లేదు. అమాంతం రూ.800 పెరిగింది. పైగా గ్యాస్‌పై సబ్సిడీని పూర్తిగా ఎత్తేశారు. ఇంతటి ధరాఘాతాన్ని పేదలు, కూలీలు, కార్మికులు భరించగలరా? ధరలు తగ్గించండి మహాప్రభో అని ఇన్నేండ్లలో ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా కనికరించని వారు.. ఇప్పుడు రాఖీ కానుక పేరుతో తగ్గించిన గ్యాస్ ధరలు దేనికి సంకేతం? ఇది ఎన్నికల స్టంట్ కాదా! ఏదైతేనేం తగ్గడం మంచి విషయమే. కాదనలేం. ప్రజలకు ఎంతో కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఎన్నికలప్పుడే తీసుకునే ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రజలకు దగ్గరవుతామనుకోవడం పొరపాటు. ఎందుకంటే బీజేపీ పాలనలో ప్రజల కొనుగోలు శక్తి క్షీణించింది. ద్రవ్యోల్బణం పెరిగింది. నింగినంటిన నిత్యా వసరాల ధరలతో నిత్యం పేదలు కుస్తీ పట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంకా పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ భారం వెంబడిస్తూనే ఉంది. ప్రజల్ని ఏదో కొత్తగా ఉద్దరించినట్టుగా గ్యాస్ ధర తగ్గిస్తే బీజేపీ పాలన బాగున్నట్టా? దీనికి దేశమంతా సంబరాలు చేసుకోవాలా? ఇది నమ్మి ఓటేస్తే నట్టేట ముంచుతారని తెలియని అమాయకులు కాదు ప్రజలు. మళ్ళీ మోసపోవడానికి సిద్ధంగా లేరు.

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరం శాసన సభలకు త్వరలో ఎన్నికలు జరగనున్న నేప థ్యంలో ప్రజల్లో ఉన్న అసహనాన్ని తగ్గించేందుకు చేసిన ప్రయత్నమే గ్యాస్‌ధర తగ్గింపని కచ్చితంగా చెప్పొచ్చు. ఎందుకంటే కర్నాటక ఎన్నికల్లో మోడీ మత విద్వేషాలతో చేసిన ప్రచారాన్ని ప్రజలు గట్టిగానే తిరస్కరించారు. లౌకికతత్వమే తమ అభిమతమని చాటారు. అక్కడ బీజేపీ ఓటమికి అధిక ధరలు కూడా ఓ కారణమే. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఐదు పథకాలు ప్రజల్ని ఆకర్షించినవి. ఆలోచనలో పడేసినవి. కర్నాటక గెలుపుతో దేశంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. ఇదే ఇప్పుడు ప్రభుత్వ పెద్దలకు గుబులు పుట్టిస్తోంది. ఈ నేపథ్యంలో రానున్న ఐదు రాష్ట్రాల్లో మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ కమలం పార్టీకి కీలకం. ఎందుకంటే అందులోనూ ఈ మూడు రాష్ట్రాల్లో దాదాపు 65 లోక్‌సభ సీట్లున్నాయి.ఎన్నికల వాతావరణం వచ్చిన తరుణంలో బీజేపీ వైఫల్యాల్లో అధిక ధరలు, గ్యాస్‌మీదే కాంగ్రెస్ ప్రధానంగా కేంద్రీకరించింది. తాము అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెబుతోంది. ఇప్పటికే రాజస్తాన్‌లో గ్యాస్‌పై అదనపు సబ్సిడీని కూడా అందిస్తోంది. ఇలా చూస్తే వచ్చే ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల్లో గెలవాలంటే గ్యాస్ ధర తగ్గిస్తేగానీ గెలవలేమనే నిర్ధారణకు మోడీ సర్కార్ వచ్చింది. అందులో భాగంగానే ఈ తగ్గింపు అనివార్యమైంది. ప్రధానంగా మనం గమనంలో పెట్టుకోవాల్సింది ఒక్కటే. బీజేపీ పదేండ్ల పాలనలో గతంలో పోలిస్తే గ్యాస్‌ధర 115 శాతం పెరిగింది. 2021లోనే పదమూడుసార్లు పెంచింది. ఇప్పుడు ఎన్నికల్లో లబ్ది పొంద డానికి ధరను తగ్గిస్తున్నారు కానీ మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే మాత్రం గ్యాస్ ధర రూ.రెండు వేలు అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

అసమానతల భారతం కోసం
మితవాదుల పోరాటం

డా. బిబేక్ దేబ్రాయ్, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలికి ప్రధానమైన వ్యక్తి. మరో విధంగా చెప్పాలంటే ఆయన అధికార కేంద్రాలకు చాలా దగ్గరగా ఉండే వ్యక్తి. ఇటీవల కాలంలో ఆగస్టు 15 నాడు 'లైవ్ మింట్' పత్రికకు రాసిన వ్యాసంలో ఆయన, ప్రస్తుత రాజ్యాంగం కొనసాగింపును ప్రశ్నించాడు. స్వాతంత్ర్యం తరువాత ఆమోదించబడిన రాజ్యాంగాన్ని అనేక పర్యాయాలు సవరించారు కాబట్టి ప్రస్తుతం కొనసాగుతున్న రాజ్యాంగం, అప్పటి రాజ్యాంగం ఒకటికాదు అనేది ఆయన ఉద్దేశ్యం. కార్యనిర్వాహక వర్గం (ఎగ్జిక్యూటివ్) రాజ్యాంగం మౌలిక నిర్మాణాన్ని మార్చకూడదని సుప్రీంకోర్టు తీర్పిచ్చింది కాబట్టి, ఈ రాజ్యాంగం కాలం కూడా మించిపోయింది కాబట్టి మనం ఒక కొత్త రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డాడు. మరీ ముఖ్యంగా, ఈ రాజ్యాంగం వలసవాద వారసత్వాన్ని కలిగి ఉందనీ, ఈ రాజ్యాంగంలోని అనేక నిబంధనల్ని, ముఖ్యంగా సామ్యవాదం, లౌకికవాదం, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ విలువల్ని ఆయన ప్రశ్నిస్తాడు. ఆర్థిక సలహా మండలి, దేబ్రాయ్ వ్యక్తం


రామ్ పునియానీ

ఆరెస్సెస్ సర్సంగ్ చాలక్‌గా కే.సుదర్శన్ నియమించబడినపుడు, భారత రాజ్యాంగం పాశ్చాత్య విలువలపై ఆధారపడిందని, దాని స్థానంలో భారతీయ పవిత్ర గ్రంథాల (మనుస్మృతిని సూచిస్తూ) పై ఆధారపడిన రాజ్యాంగం రావాలని బహిరంగంగా ప్రకటన చేశాడు."మన రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి వేయడానికి ఏ మాత్రం సిగ్గుపడాల్సిన పని లేదు, ఇప్పటికే దానిని వంద సార్లు మార్చారు" అని ఆయన పునరుద్ఘాటించాడు. ఫ్రాన్స్ నాలుగు సార్లు సవరణలు చేసిందని అన్నాడు. దీనికి పవిత్రత ఏమీలేదనీ, అసలు దేశంలో అనేక రుగ్మతలకు మూలకారణం ప్రస్తుత రాజ్యాంగమేనని ఆయన వ్యాఖ్యానించాడు.

చేసిన అభిప్రాయాలతో అధికారికంగా విభేదించింది కానీ, భారత రాజ్యాంగం పట్ల సందేహాలను వ్యక్తం చేయడం, దానిపట్ల ఉండే వ్యతిరేకతలను మాత్రం చాలా విజయవంతంగా లేవనెత్తారు.

ఈ రాజ్యాంగం వలస వారసత్వం కలిగి ఉందని, దీన్ని బ్రిటీష్ వారు తెచ్చిన '1935 భారత ప్రభుత్వ చట్టం' ఆధారంగా ఏర్పాటు చేశారని, ఇది భారతీయ విలువలను ప్రతిబింబించడం లేదని, ఇప్పటికే హిందూ మితవాద నాయకులు, సిద్ధాంతకర్తలు నొక్కి వక్కాణిస్తున్నారు. ఈ రాజ్యాంగంతో మితవాద హిందూ జాతీయ వాదులు ఏ మాత్రం సౌకర్యవంతంగా లేరు. ఇది '1935 భారత ప్రభుత్వ చట్టం' కొనసాగింపు కాదు. మూడు సంవత్సరాల పాటు ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా, లోతైన అవగాహనతో, సంపూర్ణంగా చర్చించి తయారు చేసిన తరువాతనే భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు బీ.ఆర్.అంబేద్కర్ దీనిని ముందుకు తీసుకొనివచ్చాడు. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఇంకా అనేకమంది సభ్యులు, భారత ప్రజలు పాల్గొన్న వలసవాద వ్యతిరేక పోరాటంలో గుర్తింపు పొందిన వారే. 'భారతదేశం ఒక దేశం'గా రూపొందడంలో ఈ వలసవాద వ్యతి రేక పోరాటం అత్యంత కీలకమైనది. బహుళత్వం, సమ్మిళిత భారత జాతీ యవాదం కోసం నిలబడిన వారికి పూర్తి భిన్నంగా, మతపరమైన జాతీ యవాదులు ఈ మహత్తర పోరాటా నికి దూరంగా ఉండడమే కాకుండా, ఈ ప్రజా ఉద్యమం నుంచి ఉద్భవించిన విలువలనూ వ్యతిరేకించారు.

రాజ్యాంగం అమలులోకి వచ్చినపుడు, ఆర్ఎస్ఎస్ ప్రచార పత్రిక 'ఆర్గనైజర్' రాజ్యాంగాన్ని తిరస్కరించి, మను స్మృతిని రాజ్యాంగంగా అమల్లోకి తీసుకు రావాలని డిమాండ్ చేసింది. నవంబర్ 30, 1949 నాడు ఆర్గనైజర్ పత్రిక సంపాదకీయం ఇలా ఉంది: "కానీ మన రాజ్యాంగంలో ప్రాచీన భారతదేశంలోని ప్రత్యేక రాజ్యాంగాభివృద్ధి గురించి ఎలాంటి ప్రస్తావనలేదు. పర్షియాకు చెందిన సోలోన్ లేదా స్పరాటాకు చెందిన లైకర్గస్ కంటే చాలా ముందుగానే మనువు చట్టాలను రచించారు. నేటికి కూడా మను స్మృతిలో రచించబడిన చట్టాలు, ప్రపంచంలో ప్రశంసలు పొందుతూ, సహజమైన విధేయత, సమాజంలో అంగీకారమైన నిబంధనల అనుగుణ్యతలను బయటకు తీస్తున్నాయి. కానీ మన రాజ్యాంగ పండితులకు ఇవేవీ దృష్టిలో లేవు".

హిందూ మితవాదుల పెరుగుదలతో రాజ్యాంగం పట్ల వ్యతిరేకత, దానిపై కఠినత్వం పెరుగుదల కూడా ప్రారంభమైంది.1998లో అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, రాజ్యాంగాన్ని సమీక్షించడానికి వెంకటాచలయ్య కమిషన్‌ను నియమించింది. కమిషన్‌పై వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతతో, దానిని అమలు చేయడంలో బీజేపీ నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి నష్టం వాటిల్లింది.రాజ్యాంగంపై వ్యతిరేకత భిన్న మార్గాల్లో వ్యక్తమవుతునే ఉంది. ఆరెస్సెస్ సర్సంగ్ చాలక్‌గా కే.సుదర్శన్ నియమించ బడినపుడు, భారత రాజ్యాంగం పాశ్చాత్య విలువలపై ఆధారపడిందని, దాని స్థానంలో భారతీయ పవిత్ర గ్రంథాల (మనుస్మృతిని సూచిస్తూ) పై ఆధారపడిన రాజ్యాంగం రావాలని బహిరంగంగా ప్రకటన చేశాడు. "మన రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేయడానికి ఏ మాత్రం సిగ్గుపడాల్సిన పని లేదు, ఇప్పటికే దానిని వందసార్లు మార్చారు" అని ఆయన పునరుద్ఘాటించాడు. ఫ్రాన్స్ నాలుగు సార్లు సవరణలు చేసిందని అన్నాడు. దీనికి పవిత్రత ఏమీలేదనీ, అసలు దేశంలో అనేక రుగ్మతలకు మూలకారణం ప్రస్తుత రాజ్యాంగమేనని ఆయన వ్యాఖ్యానించాడు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వివిధ స్థాయిల నాయకులు ఇలాంటి ప్రకటనలు అదేపనిగా చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ప్రతిపక్ష కూటమి 'ఇండియా'గా ఏర్పడినప్పుడు, అనేకమంది మితవాదులు, 'ఇండియా' అనే పదం బ్రిటీష్ వారి సృష్టి అనే కారణంతో దానిని వ్యతిరేకించారు. బీజేపీకి చెందిన ఒక రాజ్యసభ ఎంపీ, నరేష్ బన్సాల్, ఈ 'ఇండియా' అనే పదం బానిసత్వానికి చిహ్నం కాబట్టి, రాజ్యాంగంలో ఆ పదం స్థానం ఎక్కడ అని ప్రశ్నించాడు.ఇది వారి మనసుల నిర్వలసీకరణ భావానికి సంబంధించింది కూడా. ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే ఇలా వ్యాఖ్యానించాడు. "యూరోసెంట్రిక్ భావాలు, విధానాలు, ఆచారాలు ఇంకా దశాబ్దాలుగా మనను పాలిస్తూనే ఉన్నాయి. స్వాతంత్ర్య దేశం వారిని పూర్తిగా వదిలించుకోలేదు".



రాజ్యాంగం పట్ల వ్యతిరేకత విషయంలో దేబ్రాయ్, ఆరెస్సెస్‌లు విలీనమయ్యాయి. ఆర్ఎస్ఎస్ గణాలు రాజ్యాంగం పాశ్చాత్య స్వభావంపైన ఎక్కువ దృష్టిని కేంద్రీకరిస్తుండగా, స్వేచ్ఛ, సమానత్వం, లౌకికవాదం లాంటి అంశాల విలువలపై ప్రశ్నిస్తూ, దేబ్రాయ్ అసలు విషయాన్ని బయటపెట్టాడు. వలసవాద వారసత్వవాదన, పాశ్చాత్య ఆసియా దేశాలకు చెందిన 'ముస్లిం బ్రదర్‌హుడ్' లాంటి సంస్థలకు సమానంగా ఉంటుంది. ఇవి పాశ్చాత్యమైనవి అనే కారణంతో స్వేచ్ఛ, సమానత్వం విలువలను వారు వ్యతిరేకిస్తారు. దేబ్రాయ్, ప్రస్తుత పాలకవర్గానికి చెందిన వారు భిన్న లింగ, మతాలు, కులాల మధ్య సమానత్వం ఉండాలనే భావనతో కలత చెందారు.

రాజ్యాంగం - ప్రజాగ్రహం

వలస కాలంలో సమాజంలో కులం, లింగ శ్రేణీగత వ్యవస్థలు కేంద్ర బిందువుగా ఉండడం వల్ల, ఆర్ఎస్ఎస్ గణాలు మనుస్మృతిని ఒక స్వర్ణయుగంగా వర్ణిస్తున్నారు. కానీ వలస కాలంలోనే లింగ, కుల శ్రేణీగత వ్యవస్థలు వాటి పట్టును కోల్పోవడం మొదలైంది. ఈ కాలంలోనే కార్మికులు తమ సంఘాలను (నారాయణ్ మేఘాజీ లోఖాండే, కామ్రేడ్ సింగార్వేలు) ఏర్పరచుకోగలిగారు. ఈ కాలంలోనే పాలక వర్గాలు చేస్తున్న దోపిడీ గురించి, వాటిని వదిలించుకోవాల్సిన

1990ల వరకు, భారత రాజ్యాంగం ఆధారంగా, నెహ్రూ ఆధునీకరణ విధానాలతో దేశం సమానత్వ మార్గాన్ని అనుసరించే ప్రయత్నం చేసింది. ఇప్పుడు మనం తిరోగమన మార్గంలో ఉన్నట్లు కనపడు తుంది. దేవాలయాలు, గోవు అంశాలు ఆధిపత్యం చెలాయిస్తుంటే, ప్రాచీన విలువలు అంటే గతాన్ని గూర్చి బ్రాహ్మణుల వివరణలను (నాగరిక విలువలుగా) ఉపయోగించడం ద్వారా, ప్రపంచంలోనే మహత్తరమైన ప్రజా ఉద్యమం (భారత స్వాతంత్ర్య పోరాటం) ద్వారా సాధించిన విజయాలను బలహీన పరచడం ద్వారా అసమానతల వైపు మార్గం ఏర్పాటు చేస్తున్నారు.

అవసరం గురించి భగత్‌సింగ్ స్పష్టంగా వివరించాడు. వీటిలో చాలా పోరాటాలకు (వలసపాలన కింద ఉంటూ, వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ) భారతీయులే నాయకత్వం వహించారు. వలస కాలాన్ని మంచి లేదా చెడు జరిగినకాలంగా చూడలేం, కానీ ఈ కాలంలో విచారకరమైన పరిస్థితులు ఉన్నాయి. వలస అధికారం మన సంపదను దోచుకొని పోవడంతో, వారు కూడా "మనుషులంతా (మహిళలు కూడా) సమానం" అని వ్యక్తీకరించే సంస్థలను తెరవాల్సి వచ్చింది. ఆర్ఎస్ఎస్ గణాలు, ప్రధానమంత్రి సలహా దారు, రాజ్యాంగాన్ని వదిలించుకోడానికి భిన్నమైన వాదనలను వినిపించ వచ్చు, కానీ సారంలో మాత్రం వారు, భగత్‌సింగ్ ప్రతిపాదించిన విలువలకు, సమానత్వానికి, అంబేద్కర్ ప్రారంభించిన పోరాటాలకు, ముఖ్యంగా జాతీయోద్యమానికి చాలా వ్యతిరేకంగా ఉంటారు.

1990ల వరకు, భారత రాజ్యాంగం ఆధారంగా, నెహ్రూ ఆధునీకరణ విధానాలతో దేశం సమానత్వ మార్గాన్ని అనుసరించే ప్రయత్నం చేసింది. ఇప్పుడు మనం తిరోగమన మార్గంలో ఉన్నట్లు కనపడుతుంది. దేవాలయాలు, గోవు అంశాలు ఆధిపత్యం చెలాయిస్తుంటే, ప్రాచీన విలువలు అంటే గతాన్ని గూర్చి బ్రాహ్మణుల వివరణలను (నాగరిక విలువలుగా) ఉపయోగించడం ద్వారా, ప్రపంచంలోనే మహత్తరమైన ప్రజా ఉద్యమం (భారత స్వాతంత్ర్య పోరాటం) ద్వారా సాధించిన విజయాలను బలహీనపరచడం ద్వారా అసమానతల వైపు మార్గం ఏర్పాటు చేస్తున్నారు. భారత రాజ్యాంగానికి వ్యతిరేకత అంటే, మతం (బ్రాహ్మణ వాదం) ద్వారా పవిత్రమైనదిగా పరిగణించబడిన అసమానతల (కులం, వర్గం, లింగ) యుగానికి దేశాన్ని నెట్టివేయడానికే ఈ వ్యతిరేకతను ఉపయోగించడం అవుతుంది.

("ద వైర్ సౌజన్యంతో")

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

పరకాల ఊచకోతకు 76 ఏండ్లు



స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం నిజాంతో జరిగిన ఉద్యమంలో తెలంగాణా సాయుధ పోరాటానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లా పరకాలలో జరిగిన పోరాటం చరిత్ర పుటల్లో ఆ స్థానం సంపాదించు కుంది. మరో జలియన్ వాలా బాగ్ పోరాటంగా పేరు తెచ్చుకుంది. అజ్ఞాతంలోకి వెళ్లిన నాయకుల పిలుపుమేరకు నిజాం నిరంకుశ పాలనను నిరసిస్తూ గ్రామాల్లో ప్రజలు త్రివర్ణ పతాకాలు ఎగర వేయా లని అనుకున్నారు. సరిగ్గా 76 ఏళ్ల క్రితం. 1947 సెప్టెంబర్ 2న చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేష సంఖ్యలో హాజరయ్యారు. పరకాలకి సుమారు ఐదు కిలో మీటర్ల పొడవు ఊరేగింపు సాగింది. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో కలపాలంటూ నినాదాలు చేశారు. వందేమాతరం అంటూ ర్యాలీ కొనసాగింది. అదే సమయంలో రజాకార్లకు పట్టరాని కోపం రగిలింది. మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన వారిని చెట్టుకు కట్టేసి దారుణంగా చంపారు. ఆ సమయంలో తెలంగాణ సాయుధ పోరాటవీరులు పరకాల పక్కన ఉన్న చెన్నకేశవస్వామి ఆలయం పరిసరాలు చంద్రగిరిగుట్ట దగ్గర సాయుధపోరాటం చేశారు. మందుగుండు సామాగ్రి, తపంచాలతో తమ స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయినా రజాకార్లు వీరిని వదిలి పెట్టలేదు. వీరి శిబిరాలపై తరచూ దాడులు చేస్తూ వచ్చారు. వారిపై రజాకార్లు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. నాటి ఘటనలో 15మంది ప్రాణాలు కోల్పో యారు. ఎంతోమంది క్షతగాత్రులయ్యారు! చివరగా 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్ల భాయ్ పటేల్ ముందు నిజాం ప్రభుత్వం లొంగిపోవడంతో ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారు. ఆ మట్టి.. రజాకార్లు పారించిన రక్తపుటేర్లకు సాక్ష్యం! నిరంకుశ నిజాం నుంచి సాతంత్ర్యాన్ని కాంక్షించి అమరులైన యోధుల పోరాటానికి ఉత్తేజం. అదే.. మరో జలియన్ వాలాబాగ్ ఘటనగా చరిత్రలో నిలిచిపోయిన పరకాల ఊచకోత ఘటన! 19 ఏండ్ల క్రితం అమరుల స్మారకార్థం ఊచకోత జరిగిన ప్రాంతంలో నాటి ప్రజాప్రతినిధులు అమర ధామాన్ని నిర్మించారు. వారి స్మరణార్థం ప్రతి యేటా సెప్టెంబర్ 2న ఇక్కడ నివాళులర్పిస్తారు.

- కామిడి సతీష్ రెడ్డి, 9848445134

'మహిళలకు భద్రత' ఇంకెప్పుడు?

'మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా ఎక్కడ నిర్భయంగా నడుస్తారో, అప్పుడే సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించినట్టు' అని మహాత్మాగాంధీ అన్న మాట ఇంకో వంద సంవత్సరాలు నిండినా వాస్తవ రూపం ధరించే పరిస్థితి మనదేశంలో కనపడటం లేదు. కనీసం పట్టపగలు కూడా మహిళలు ఒంటరిగా నడిచే పరిస్థితి లేదంటే ఆలోచించాల్సిన అంశమే. దీనికి ముఖ్యకారణం అబల అంటే చులకన భావం కలిగి ఉండటం. స్వతహాగా మనది పితృస్వామిక కుటుంబ నేపథ్యం. మన ఇతిహాసాలు, మత గ్రంథాలలో కూడా మగవారికే ఆధిపత్యం కల్పించుటచే వారిదే పైచేయిగా నేటికీ కొనసాగుతోంది. ఉన్నత చదువులు చదివిన మహిళలు, ఉద్యోగాలు చేస్తున్న మహిళలు సైతం మగవారి చెప్పుచేతల్లో నడిచే పరిస్థితి నెలకొంది. కుటుంబంలో గానీ, సమాజంలో గానీ ఎక్కడ ఏరకమైన సంఘర్షణ జరిగినా, మొట్ట మొదటిగా మహిళలపై దాడులు చేయడం జరుగుతుంది. తాజాగా మణిపూర్ ఘటనల్లో కూడా మహిళలపైనే అఘాయిత్యాలకు పాల్పడ్డారు. నేడు ఏరోజు పత్రికలు, ఛానెల్స్ చూసిన పదుల సంఖ్యలో మహిళలు బాలికలపై దాడులు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయనే విషయాలే ప్రసారమ వుతున్నాయి. ఇక కంటికి కనిపించని ఘాతు కాలు ఎన్నో కనిపెట్టలేము. షీ టీం, మహిళా పోలీసులు, దిశా పోలీసు స్టేషన్, దిశా ఏప్స్, నిర్భయ, పోక్సో, అనేక మహిళా సంక్షేమం, భద్రత చట్టాలున్నా మహిళలకు భరోసా లేకపోవడం అత్యంత బాధాకరం. నేటికీ 'మహిళా బిల్లు' పార్లమెంట్‌లో ఆమోదం కాక పోవడం శోచనీయం. ఇప్పటికీ అనేకమంది మహిళలకు రక్తహీనత, అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. తిండికి గతిలేని స్థితిలో అనేకమంది స్త్రీలు భిక్షాటన, వ్యభిచార కూపంలోకి పోవడం ఎంతో బాధాకరం. ఇటువంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే దేశంలో అత్యధిక మహిళలకు భద్రత ఏది, సాధికారత ఇదేనా? అనే ప్రశ్నలు ఉద్భవిస్తాయి. అయితే మన పాలకులు మాత్రం మహిళలు దేశంలో అన్నింటా అగ్రభాగాన ఉన్నారని ప్రగల్భాలు పలుకుతారు. ఇటీవల కాలంలో దేశ రాజధాని ఢిల్లీలో" మహిళా క్రీడాకారిణులైన రెజ్లర్లు" మాపై లైంగిక వేదింపులు జరుగుతున్నాయి అని నినదించినా సరైన న్యాయం జరగలేదు అని గ్రహించాలి. దేశంలో అనేక ప్రాంతాల్లో కుల మత వర్గ వివక్షతలతో మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లి పోతున్నాయి. మణిపూర్ ఘటనలు నేపథ్యంలో కనీసం వాస్తవాలు తెలుసుకోవడానికి సాక్షాత్తు దేశ ప్రధాని ఒకసారైనా నేటికీ ఆ రాష్ట్రం దర్శించకపోవడం గర్హనీయం. ఇకనైనా పాలకులు మహిళా, బాలికల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.



- రావుశ్రీ

దేశంలో కామన్ సివిల్ కోడ్- ఒక పరిశీలన

దేశంలో రెండు కోడ్‌లను రాజ్యాంగం అమలు చేస్తున్నది. ఒకటి క్రిమినల్ ప్రోసీజర్ కోడ్, రెండు సివిల్ కోడ్. దేశానికి క్రిమినల్ ప్రోసీజర్ కోడ్ ఒకటే ఉంది కానీ సివిల్‌కోడ్ వివిధ మతాచారాల ప్రకారం పని చేస్తున్నది. సివిల్‌కోడ్ భిన్నంగా ఉన్నప్పటికీ అది ఏకత్వం కొనసాగిస్తున్నది. అనేక మతాలు, వాటి ఆచారవ్యవహారాలు విడిగా ఉన్నప్పటికీ దేశంగా అన్ని మతాలు దేశాభివృద్ధి విషయంలో ఒకే అభిప్రాయంతో కొనసాగుతున్నాయి. భారత రాజ్యాంగం ఆర్టికల్-44 ప్రకారం వివిధ అభిప్రాయాలు, ఆచార వ్యవహారాలు ఉన్నప్పటికీ సర్వ జాతులు, మతాలు, కులాలు లింగ బేధం లేకుండా సమాన హక్కులు కలిగి ఉండాలని చెప్తున్నది. కానీ, ఆర్టికల్-44కు సవరణ తెచ్చి దేశంలోని ప్రజలందరికీ "ఒకే సివిల్ కోడ్" (ఒకే సామాజిక చట్టం) తేవాలని బీజేపీ ప్రభుత్వం ప్రతి పాదనలు చేసింది. కానీ, ఈ ప్రతి పాదనలను ఒక డాక్యుమెంట్ రూపంలో ప్రజల ముందు పెట్టకుండా చర్చనీయంశంగా విడివిడిగా అంశాలను ప్రకటించింది. 11జులై 2023 నాటికి అభ్యంతరాలు ఉన్నవారు లా కమిషన్‌కు చెప్పుకోవాలని సూచించింది. అభ్యంతరాలు వచ్చిన తరువాత లా కమిషన్ ప్రజలకు నోటీసు జారీ చేస్తుంది. 2018 ఆగస్టులో 21వ లా కమిషన్ వేయగా ఆ కమిషన్ కామన్ సివిల్‌కోడ్‌కు ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేవని ప్రకటించడంతో దానిని రద్దుచేసి 22వ లా కమిషన్‌ను వేసింది. కేంద్ర బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం దేశంలో కామన్ సివిల్ కోడ్ తెచ్చి మైనార్టీ మతాల ఆచార వ్యవహారాలలో సవరణలు చేసి వాటిని హిందూ ఆచార వ్యవహారాలకు అనుకూలంగా మార్చాలని ఈ ప్రయత్నం సాగిస్తున్నది.


సారంపల్లి మల్లారెడ్డి
9490098666

ఒక్కో మతంలో, ఒక్కో కులంలో ఒక్కో ఆచార ధర్మాలు కొనసాగుతున్నాయి. అలాగే దైవభక్తిలో మతాల మధ్య అనేక అంతరాలున్నాయి. వీటన్నింటిని ఏకీ కృతం చేసి "దేశంలో కామన్ సివిల్ కోడ్" (యూనిఫాం సివిల్ కోడ్) ఏర్పాటు చేయాలనప్పుడు పైమతాలలో ఉన్న వివిధ ఆచార వ్యవహారాలను ఆ మతంలోనే ఏకీకృతం చేయాలి. మొదట హిందూమతంలో గల ఆచార వ్యవహారాలను ఒకే రూపం తీసుకునే విధంగా మార్చాలి. ఆ విధంగా ఒక్కో మతంలో గల విభిన్న వ్యవహారాలను ఒకే విధంగా మార్పు చేసిన తరువాత, అన్ని మతాలలో ఒకే సివిల్ కోడ్ పెట్టడానికి వీలుంటుంది.

దేశంలో నేటికి స్త్రీ/పురుషుల మధ్య అనేక ఆచార వ్యవహారాలు వేర్వేరుగా ఉన్నాయి. అంతే గాక జాతులు, మతాలు, కులాలతో పాటు చివరికి ఏజెన్సీ, మైదాన ప్రాంతంలోనూ మార్పులు కొనసాగుతున్నాయి. వివాహాలు, విడాకులు, దత్తత తీసుకోవడం, మతం మారడం, వారసత్వం తదితర అంశాలలో ఒక్కో మతంలో భిన్నమైన ఆచార వ్యవహారాలున్నాయి. స్త్రీ/పురుషులలోనే పురుషుడు సంతానం లేకపోతే రెండో వివాహం చేసుకోవడానికి కొన్ని వర్గాలు అనుమతిస్తాయి. పిల్లలు పుట్టని మహిళలను విడాకులు చేసుకోవడానికి అంగీకరిస్తాయి. ఏజెన్సీ ఏరియాలో గిరిజనులు ఒకటికి మించిన వివాహాలు చేసుకోవడానికి నేటికి వారి ఆచార వ్యవహారాలు అనుమతిస్తున్నాయి. ఒకజాతి వారు మరోజాతి వారితో వివాహ సంబంధాలు పెట్టుకోవడాన్ని నేరంగా పరిగణిస్తున్నాయి. దేశంలో కులాంతర వివాహాల సందర్భంగా "కుల దురహంకార హత్యలు" పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. గతంలో సతీసహగమనం ఆచరించి భర్త చనిపోతే అతని చితిలో భార్యను కూడా కాల్చివేసేవారు. అనేక సంస్కరణల పోరాటాల ఫలితంగా ఈ దురాచారం తగ్గింది. బాల్య వివాహాలు కూడా పోరాటాల ద్వారా తగ్గడంతో పై రెండింటిని "సివిల్ కోడ్"లో చేర్చారు. ముస్లిం మైనార్టీలలో 'త్రిపుల్ తలాక్' అని భార్యకు చెప్పడంతో భార్యకు విడాకులు ఇచ్చిన దానికింద చట్టం చెల్లుబాటు అవుతుందని "ముస్లిం పర్సనల్‌లా" చెప్తున్నది. 75 సంవత్సరాల షాబాన్ కేసులో సుప్రీంకోర్టు విడాకులు ఇచ్చినప్పటికీ భర్త నుండి పరిహారం ఇప్పించింది. ఆ విధంగా పర్సనల్‌లాకు వ్యతిరేకంగా సుప్రీం తీర్పు ఇచ్చింది. ముస్లింలలో ఎందరినైనా వివాహం చేసుకునే ఆచారం నేటికి కొనసాగు తున్నది. బురఖా ధరించడం తప్పని సరిచేసింది. ముస్లింలు ఖురాన్‌ను చట్టంగా అనుమతిస్తారు. షరియత్ చట్టం ప్రకారం తమ మతంలో ఆచారాలు కొనసాగిస్తున్నారు. క్రైస్తవులలో స్త్రీకన్న పురుషుడు ఆధిపత్యం కలిగినవాడని బైబిల్ చెప్తున్నది. స్త్రీ పురుషునికి లోబడి ఉండాలని నిర్దేశించింది. బైబిల్‌లోని స్త్రీ/ పురుష సంబంధాలను క్రైస్తవులు ఆచారంగా ఆమోదిస్తారు. బౌద్ధమతంలో కులాలు, వర్గాలు తేడాలు ఏమిలేవు. అందరూ సమానంగానే ఉంటారు. అందరికీ సమాన హక్కులు ఉంటాయి.

ఆ విధంగా దేశంలో ఒక్కో మతంలో, ఒక్కో కులంలో ఒక్కో ఆచార ధర్మాలు కొనసాగుతున్నాయి. అలాగే దైవభక్తిలో మతాల మధ్య అనేక అంతరాలున్నాయి. వీటన్నింటిని ఏకీ కృతం చేసి "దేశంలో కామన్ సివిల్ కోడ్" (యూనిఫాం సివిల్ కోడ్)



ఏర్పాటు చేయాలనప్పుడు పైమతాలలో ఉన్న వివిధ ఆచార వ్యవహారాలను ఆ మతంలోనే ఏకీకృతం చేయాలి. మొదట హిందూమతంలో గల ఆచార వ్యవహారాలను ఒకే రూపం తీసుకునే విధంగా మార్చాలి. ఆ విధంగా ఒక్కో మతంలో గల విభిన్న వ్యవహారాలను ఒకే విధంగా మార్పు చేసిన తరువాత, అన్ని మతాలలో ఒకే సివిల్ కోడ్ పెట్టడానికి వీలుంటుంది. కానీ పై వివిధ ఆచారాలను సంస్కరించకుండానే "కామన్ సివిల్ కోడ్" ప్రవేశ పెట్టాలని 22వ లా కమిషన్ చేప్పడం దేశ ప్రజలలో తీవ్ర వైరుధ్యాలను మొలకెత్తిస్తుంది. శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతుంది. ప్రస్తుతం ఉన్న ప్రశాంత జీవనం కనుమరుగు అవుతుంది. మెజార్టీ మతస్తులు మైనార్టీ మతంపై హింస ప్రారంభించడం జరుగుతుంది. ప్రస్తుతం అరుణాచల ప్రదేశ్‌లో అదే జరుగుతున్నది. అంత చిన్న రాష్ట్రంలో జరుగుతున్న అల్లరులను పెద్ద భారతదేశం శాంతింపజేయలేక పోతున్నది. అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి పరిస్థితులు ఏర్పడప్పుడు ప్రస్తుతం ఉన్న సైన్యంగానీ, ప్రభుత్వంగానీ, శాంతి-భద్రతలను కాపాడడంలో నిస్సహాయం కాక తప్పదు. దేశం యుద్ధరంగంగా తయారవుతుంది.బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కోరుకునేది ఇలాంటి పరిస్థితి సృష్టించాలనే తప్ప వేరు కాదు.

గడిచిన కాలంలో సతీసహగమనం, వితంతువు పునర్వివాహం, మహిళలకు చదువు, 18 సంవత్సరాలకు ఓటింగ్ హక్కు, వివిధ దేవతల పూజలలో హింస తొలగింపులాంటి సంస్కరణలు అమలు కావడానికి దశాబ్దాల కాలం పట్టింది. అలాగే ముస్లిం లలో తలాక్ (విడాకులు) చట్టానికి పార్లమెంట్ ఆమోదం పొందడం కూడా అంతే కాలం పట్టింది.నాడు మూఢ విశ్వాసాలు అన్న అంశాలను మార్పు చేయడానికి ఓపికతో దశాబ్దాల తరబడి పోరాటాలు చేసిన ఫలితంగానే అమలులోకి వచ్చాయి. మతాల మధ్య ఘర్షణలు కూడా క్రమానుగతంగా సమసిపోయి సామరస్యం కొనసాగుతున్నది. ప్రపంచ దేశాలలో కూడా ఈ సామాజిక మార్పులు రావడానికి శతాబ్దాల కాలం పట్టింది. అలాంటిది లా కమిషన్ రికమండేషన్ చేయడం, పార్లమెంట్‌లో బిల్లు పెట్టడం ద్వారా "కామన్ సివిల్ కోడ్" అమలవుతుందనుకోవడం భ్రమ తప్ప మరోటి కాదు. ప్రాథమికంగా చేయాల్సిన పనులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలి.

దేశ అభివృద్ధి కాముకులు కోరుకునేది మొదట ఆయా మతాలలో, జాతులలో, ప్రాంతాలలో స్త్రీ/పురుషుల మధ్య గల విభిన్న ఆచార వ్యవహారాలను ఎక్కడికక్కడ ఒకే తాటిమీదికి తేవాలి. ఆ తరువాత దేశంలోని అన్ని మతాలను, జాతులకు, స్త్రీ/ పురుషులకు "కామన్ సివిల్ కోడ్" తెచ్చే ప్రయత్నం చేయాలి. ప్రాథమికమైన ఈ పనులు చేయకుండానే రాజ్యాంగం కల్పిస్తున్న ప్రాథమిక హక్కులకు భంగం కలిగే విధంగా యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలులోకి తేవడానికి లా కమిషన్‌ను వేసి ప్రజలలో ఆలజడి సృష్టించడం సరికాదు. రానున్న ఎన్నికల దృష్ట్యా మెజార్టీ వర్గాలను ఆకర్షించి వారికి వ్యతిరేకంగా మైనార్టీ వర్గాలను నిలిపి ఓట్లు సంపాదించ డానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేస్తున్న ఈ దుష్ట ప్రయత్నాన్ని లౌకిక వాదులు, వామపక్షవాదులు, దేశాభిమానులు స్త్రీ/ పురుషులతో సహా తీవ్రంగా ఖండించాలి. దేశ పరిస్థితులను అధ్యయనం చేయకుండా, ప్రాథమికంగా ఆయా మతాలలో గల ఆచార వ్యవహారాలను మార్పు చేయకుండా మూకుమ్మడిగా అన్ని మతాలలో ఒకేసారి చర్చనీయాంశం చేయడం ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో యూనిఫాం సివిల్ కోడ్‌పై అన్ని వర్గాల ప్రజానీకంలో చర్చనీయాంశం చేయాలి. వారందరినీ చర్చలలో భాగస్వాములను చేయాలి. ప్రస్తుతం లా కమిషన్ ప్రవేశపెట్టిన యూనిఫాం సివిల్ కోడ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి. శాంతి-భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ ఒకే వేదిక మీదికి రావాలి. ■

రానున్న ఎన్నికల దృష్ట్యా మెజార్టీ వర్గాలను ఆకర్షించి వారికి వ్యతిరేకంగా మైనార్టీ వర్గాలను నిలిపి ఓట్లు సంపాదించ డానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేస్తున్న ఈ దుష్ట ప్రయత్నాన్ని లౌకిక వాదులు, వామపక్ష వాదులు, దేశాభిమానులు స్త్రీ/ పురుషులతో సహా తీవ్రంగా ఖండించాలి. దేశ పరిస్థితులను అధ్యయనం చేయకుండా, ప్రాథమికంగా ఆయా మతాలలో గల ఆచార వ్యవహారాలను మార్పు చేయకుండా మూకుమ్మడిగా అన్ని మతాలలో ఒకేసారి చర్చనీయాంశం చేయడం ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవాలి.

వేగంగా సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణ పనులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కార్యాలయం భవన నిర్మాణం దాదాపు పూర్తికావచ్చింది. అలాగే 9.5 లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యంతో మూడు భూగర్భ ట్యాంకులను నిర్మిస్తున్నారు. అదనపు ట్రాక్షన్ సబ్ స్టేషన్ పనులూ వేగంగా కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ప్రపంచస్థాయి సౌకర్యాలతో పునరాభివద్ధి నిర్మాణ పనులను రూ.720 కోట్ల వ్యయంతో చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పనుల పురోగతిపై దక్షిణ మధ్యరైల్వే శుక్రవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేసింది. పార్శిల్ కార్యాలయం సమీపంలో కొత్తగా తాత్కాలిక బుకింగ్ కార్యాలయం నిర్మించారు. ప్రయాణీకులు ఇక్కడే టిక్కెట్లు తీసుకుంటున్న విషయం తెలిసిందే. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. రైలు ప్రయాణీకులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. నిర్ధిత ప్రణాళిక ప్రకారం నిర్దేశించిన లక్ష్యాల మేరకు నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు.

అరెస్టులపై బీజేపీ నేతల ఫైర్

నవతెలంగాణ-హైదరబాద్‌బ్యూరో

గజ్వేల్‌లో జరిగిన అభివృద్ధిని చూసేందుకు కామారెడ్డి నుంచి బయల్దేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణారెడ్డిని అరెస్టు చేయడం అన్యాయమని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి డీకే అరుణ అన్నారు. వెంకటరమణారెడ్డిని పరామర్శించేందుకు వెళుతున్న దుబ్బాక శాసనసభ్యుడు రఘునందన్‌రావును అడ్డుకోవడంపైనా వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి శుక్రవారంనాడొక పత్రికా ప్రకటన విడుదలచేయగా, డీకే అరుణ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అయితే పిట్లం పోలీస్ స్టేషన్లో ఉన్న వెంకటరమణారెడ్డిని పరామర్శించేందుకు హైదరాబాద్ నుంచి కిషన్ రెడ్డి బయల్దేరి వెళ్లారని పార్టీ వర్గాలు తెలిపాయి. గజ్వేల్ బ్రహ్మాండంగా అభివృద్ధి అయ్యిందని ఎమ్మెల్సీ కవితతో సహా పలువురు బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారనీ, ఈసారి సీఎం కేసీఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి కూడా పోటీచేస్తున్నారని తెలిపారు. అభివృద్ధిని చూసొస్తామంటే అడ్డుకోవడం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో కచ్చితంగా బీజేపీ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలుగుదేశం పార్టీ పాలకుర్తి ఇన్‌చార్జితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ జాటోత్ ఇందిర, పాలకుర్తి తెలుగు యువత నేత ఎడవెల్లి సన్నీ, ఆకుల శ్రీనివాస్, గుగులోతు నరేశ్, కుర్వ శివ, ఎడవెల్లి నవీన్, పల్లేర్ల వెంకటేశ్, కుర్ర దేవి తదితరులు హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పాలకుర్తికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపాటి ఎల్లస్వామి, సిరిపాటి మహేశ్, ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, వార్డు సభ్యుడు వీరమనేని హన్మంతరావు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన రీతిలో సముచిత గౌరవ మర్యాదలు ఉంటాయని చెప్పారు. వాళ్లంతా గ్రామాభివృద్ధికి పాటుపడాలనీ, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని చెప్పారు.

థ్యాంక్యూ సీఎం : ఎమ్మెల్సీ ఎల్ రమణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

చేనేత కళాకారులకు నేరుగా వారి అకౌంట్లో రూ.2వేలు, అనుబంధ కార్మికులకు రూ. వెయ్యి చొప్పున ఆర్థిక సహకారాన్ని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు, మంత్రి కే తారకరామారావుకు ఎమ్మెల్సీ ఎల్ రమణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఈ తరహా ప్రత్యక్ష సహాయాన్ని అందించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. దేశంలో ఎక్కడా చేనేత కార్మికుల కోసం రూ. ఐదు లక్షల బీమా సౌకర్యం, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి కార్యక్రమాలు లేవని చెప్పారు. ఒక్క తెలంగాణలో మాత్రమే ఈ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆశాఖకు సంబంధించిన అధికారులకు కూడా ధన్యవాదాలు తెలిపారు

ఏకగ్రీవ తీర్మానాలు ప్రజల స్వచ్ఛంద నిర్ణయం



- వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ నాయకత్వం కావాలంటూ కామారెడ్డి నియోజకవర్గంలో చేసిన ఏకగ్రీవ తీర్మానాలనేవి ప్రజల స్వచ్ఛంద నిర్ణయాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన ఆరు సార్లు ఓడిపోయిన షబ్బీర్ అలీ వ్యాఖ్యలు హాస్యాస్పదమని కొట్టిపారేశారు. రాష్ట్రంలో ఎక్కడ పోటీ చేసినా కేసీఆర్‌ను ప్రజలు అక్కున చేర్చుకుంటారని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందే షబ్బీర్ అలీ ఓటమిని అంగీకరించారని ఎద్దేవా చేశారు.





అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు

(మొదటిపేజీ తరువాయి)

నియామకాల ప్రక్రియను చేపడతామని వివరించారు. ఏటా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. సర్కారు బడుల్లో స్వీపర్లు లేరు, స్కావెంజర్లు లేరు, ఉపాధ్యాయుల కొరత, విద్యావాలంటీర్ల నియామకం లేదని విమర్శించారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రం చేసుకోలేని దుస్థితిని చూస్తే తెలంగాణను ఎందుకు కోరుకున్నామో అనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎస్ రద్దు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం 'ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ)' ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించారు. దీనికి అన్నిజిల్లాల నుంచి వేలాదిగా ఉపాధ్యాయులు తరలొచ్చారు. యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, వై అశోక్ కుమార్, ఎం సోమయ్య యు పోచయ్య, సయ్యద్ షౌకత్ అలీ, కొమ్ము రమేష్, జాదవ్ వెంకట్రావు, ఎస్ హరికిషన్, జాడి రాజన్న, బి కొండయ్య,అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చేర్చుతామని చెప్పారు. విద్యారంగం పట్ల, ఉపాధ్యాయుల నియామకం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

33 జిల్లాల్లో ముగ్గురు డీఈవోలే రెగ్యులర్‌గా పనిచేస్తున్నారని అన్నారు. మిగిలిన చోట్ల ఇన్‌చార్జీలున్నారనీ, డిప్యూటీఈవో, ఎంఈవో పోస్టుల్లోనూ అదే పద్ధతి కొనసాగుతున్నదని వివరించారు. రాష్ట్రంలో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయంటూ బిశ్వాల్ కమిటీ తేల్చిందనీ, అందులో పాఠశాలల్లోని ఖాళీలే 22 వేలున్నాయని చెప్పారు. 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామంటూ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ 5,089 పోస్టులను భర్తీ చేస్తామంటూ విద్యాశాఖ మంత్రి ప్రకటించారని వివరించారు. ఖాళీ పోస్టుల్లో విద్యావాలంటీర్లను నియమించకుండా విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించడం లేదన్నారు. ఒకటో తేదీన జీతాలివ్వకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాప్రతినిధుల ఆరోగ్య బాధ్యత ఎలా ఉందో ఉద్యోగులు, ఉపాధ్యాయులకూ అదే కొనసాగించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మెడలు వంచి ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని చెప్పారు.



ప్రజల అవసరాల కోసమే పాలన సాగాలి : కోదండరామ్

రాజ్యాంగ బద్ధంగా, ప్రజల అవసరాల కోసమే పాలన సాగాలని టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. కానీ పాలకుల ప్రయోజనాలు, కుటుంబ ప్రయోజనాల కోసమైతే అలాంటి పాలనను అంతం పలకాలని చెప్పారు. 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధిస్తే అందరూ ఉద్యమించారని గుర్తు చేశారు. ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నదనీ, దాన్ని ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. రూ.40 వేల కోట్లతో పూర్తి కావాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ.1.25 లక్షల కోట్లు ఖర్చు చేశారని వివరించారు. తాగునీటి సౌకర్యం లేని గ్రామాలకే భగీరథ నీళ్లు ఇస్తే సరిపోయేదనీ, దానికి రూ.1,200 కోట్లు ఖర్చయ్యేదని గుర్తు చేశారు. అన్ని గ్రామాలకూ భగీరథ నీళ్లు ఇచ్చారనీ, అందుకు రూ.50 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అందుకే రూ.నాలుగు లక్షల కోట్లు అప్పు చేశారని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. కాళేశ్వరం నిర్వహణకు రూ.20 వేల కోట్లు, అప్పుల వడ్డీలకు రూ.20 వేల కోట్లు కలిపి రూ.40 వేల కోట్లు ప్రతినెలా వ్యయ మవుతుందని వివరించారు. రాబడితో వాటికి మొదటి ప్రాధాన్యత, తర్వాత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాకే ఉద్యోగులకు జీతాలిస్తున్నారని చెప్పారు. అందుకే మొదటి తేదీన రావాల్సిన జీతం ఆలస్యంగా వస్తున్నదని అన్నారు. ప్రభుత్వ బడులను పరిరక్షించాలనీ ఉపాధ్యాయులు, ఖాళీలను నింపాలని నిరుద్యోగులు పోరాడుతున్నారని చెప్పారు. అయితే ఉద్యమాలు తీవ్రతరమైతే ప్రభుత్వానికి ఇబ్బంది వస్తుందంటూ వాటిని అణచివేస్తున్నదని వివరిం చారు. డబ్బులు పంచి ఎన్నికల్లో మళ్లీ గెలవాలని బీఆర్ఎస్ చూస్తున్నదని అన్నారు. స్థానికతకు తూట్లు పొడుస్తూ 317 జీవోను ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు. రాజ్యాంగ బద్ధంగా పాలన చేయాలనీ, నిధులు ఖర్చు పెట్టాలని కోరారు. అలా చేయకుంటే ఈ పాలనను సహించేది లేదన్నారు.

ప్రజాబలంతో ఏ ప్రభుత్వమైనా దిగొస్తుంది : హరగోపాల్

బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విధ్వంసం చేసిందని ప్రొఫెసర్ హరగోపాల్ విమర్శించారు. విద్య పట్ల సీఎం కేసీఆర్‌కు ఎందుకంత నిర్లక్ష్యమని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీలు, ప్రయివేటు కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల యాజమాన్యాలు మాఫియాగా మారిపోయాయని విమర్శించారు. ప్రభుత్వంతో సంప్రదించి నిర్ణయాలు చేసే స్థాయికి ఎదిగాయని చెప్పారు. విద్యారంగంపై ఈ ప్రభుత్వానికి ఓ విధానమే లేదన్నారు. పేద పిల్లలకు చదువెందుకు అన్న ధోరణి కనిపిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నిర్వీర్యమైందనీ, పోలీసుల చేతిలో అధికారముందని చెప్పారు. పెన్షన్‌తో ఉద్యోగులకు ఆత్మగౌరవం వస్తుందన్నారు. అందుకే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రపంచబ్యాంకు షరతుల్లో భాగంగానే సీపీఎస్‌ను తెచ్చారనీ, అయితే మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు మాత్రం ప్రపంచబ్యాంకు పెన్షన్ వస్తున్నదని గుర్తు చేశారు. వృద్ధాప్యంలో గౌరవంగా జీవించాలంటే పెన్షన్ ఉండాలన్నారు. సంఘటిత పోరాటంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. ప్రజాబలంతో ఏ ప్రభుత్వమైన దిగొస్తుందన్నారు. పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి సంధ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ వరకే పరిమితం కాకుండా ప్రజాఉద్యమంగా మారాలని చెప్పారు. సామాజిక కార్యకర్త సజయ మాట్లాడుతూ ఉపాధ్యాయుల



సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఐఆర్ ప్రకటించాలి

టీపీపీఆర్‌పీఏ అధ్యక్షులు పి కృష్ణమూర్తి, టీఎస్ సీపీఎస్‌టీఈఏ అధ్యక్షులు దాముక కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటి భూపతిరావు, యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, పి నాగిరెడ్డి, టి లింగారెడ్డి, డి సైదులు, పి రాజయ్య, ఎన్ యాదగిరి, డి రాజనర్సుబాబు, మేడి చరణ్‌దాస్, మసూద్ అహ్మద్, ఎ గంగాధర్, బి మహేశ్, వి శ్రీనునాయక్, కె బిక్షపతి, వై విజయకుమార్, శాగ కైలాసం, చింతా రమేష్, కె రామారావు, ఎం రామారావు, ఎ గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2004, సెప్టెంబర్ ఒకటి కంటే ముందు ఎంపికై ఆలస్యంగా నియామకమైన డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు, ఇతర శాఖల్లోని ఉద్యోగులకు పాతపెన్షన్ వర్తింపచేయాలని కోరారు. రెండో పీఆర్సీని వెంటనే నియమించాలనీ, జులై ఒకటి నుంచి మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కోడ్‌ను రూపొందించాలని సూచించారు. పండితులు, పీఈటీల అప్‌గ్రెడేషన్‌పై ఉన్న న్యాయవివాదాల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. 5,571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఈహెచ్ఎస్ పథకానిఉన ఉద్యోగులపై భారం పడకుండా సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. 317 జీవో అమలు కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను వారి స్వంత జిల్లాలు, జోన్లకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో అమలు అనంతరం బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్ బదిలీలను నిర్వహించాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు మొదటి తేదీన వేతనాలు, పెన్షన్ చెల్లించాలని చెప్పారు. ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల సప్లిమెంటరీ బిల్లులకు నగదును వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో పాఠశాలల్లో ఖాళీగా ఉనఉన 22 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను, 2015లో హేతుబద్ధీకరణ సందర్భంగా సర్‌ప్లస్ పేరుతో డీఈవో పూల్‌లో ఉంచిన మరో ఆరు వేల ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఓట్ ఫర్ ఓపీఎస్ అని అన్నారు.

ఒకే కుటుంబంలో రెండు టికెట్లు సాధ్యమేనా?

(మొదటిపేజీ తరువాయి)

పొందాలని చూస్తున్నారు.

ఒకే కుటుంబం నుంచి రెండు టికెట్లు

కాంగ్రెస్‌లో ఒకే కుటుంబం నుంచి రెండు టికెట్లు ఆశిస్తున్న వాళ్ల సంఖ్య అధికంగానే ఉంది. ఆ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు, కోమటిరెడ్డి బ్రదర్స్ ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసి గెలిచారు. తాజాగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు, జానారెడ్డి ఇద్దరు కొడుకులు, సీతక్క, సూర్య తల్లీకొడుకులు, అంజన్‌కుమార్‌యాదవ్ తన కొడుకు, బలరాం నాయక్, శంకర్‌నాయక్ తండ్రీకొడుకులు, కొండాసురేఖ, మురళీ భార్యాభర్తలు, ఏఐసీసీ సభ్యులు దామోదర రాజనర్సింహ, తన కూతురు త్రిష.. ఇలా చాలా కుటుంబాలు రెండేసి టికెట్లు కోరుతున్నారు. అలాగే, బీఆర్ఎస్‌కు దూరమైన మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్‌లో చేరేందుకు కర్నాటకకు వెళ్లి డీకే శివకుమార్‌ను కలిశారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో కూడా మాట్లాడి రెండు టికెట్లు ఇవ్వాలని ప్రతిపాదన పెట్టినట్టు చెబుతున్నారు. హన్మంతరావు మల్కాజిగిరి, కొడుకు మైనంపల్లి రోహిత్ మెదక్ సీటు కావాలని కోరుతున్నారు. మైనంపల్లి కుటుంబాన్ని చేర్చుకోవడం ద్వారా సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రి హరీశ్‌రావును ఎదుర్కోవాలని, అలాగే మేడ్చల్ నుంచి హనుమంతరావును పోటీకి దించి మంత్రి మల్లారెడ్డిని ఓడించాలని ఎత్తులు వేస్తున్నట్టు తెలుస్తోంది. కానీ వారు కాంగ్రెస్‌లో చేరినా ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అడ్డువచ్చే పరిస్థితి ఉంది.

మైనంపల్లికి మూసకుపోయిన దారులు..!

తన కొడుక్కి టికెట్ దక్కకపోవడంతో అసంతృప్తిలో ఉన్న మైనంపల్లికి దారులన్నీ దాదాపు మూసుకుపోయినట్టే. ఏకంగా మంత్రి హరీశ్‌రావునే టార్గెట్ చేయడంతో బీఆర్ఎస్ అధిష్టానం ఖచ్చితంగా మైనంపల్లిపై సెస్పెన్షన్ వేటు వేస్తుందనే చర్చ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో.. ఆయన చేరికపై కాంగ్రెస్, బీజేపీల్లోనూ పెదవి విరుపు ప్రకటనలు వస్తున్నాయి. కాంగ్రెస్‌లో చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న తరుణంలో తండ్రీ కొడుకుల్లో ఎవరికో ఒక్కరికి మాత్రమే టికెట్ ఇస్తామని ఝలక్ ఇచ్చినట్టు తెలుస్తోంది. అది కూడా మల్కాజిగిరి నుంచి కాకుండా మేడ్చల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని సూచించినట్టు సమాచారం. మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డికి గట్టి పోటీ ఇచ్చేందుకు కాంగ్రెస్ మైనంపల్లిని అక్కడి నుంచి బరిలోకి దించి మంత్రి మల్లారెడ్డికి చెక్ పెట్టాలని చూస్తోంది. ఈ విషయంపై మైనంపల్లి ఇంకా ఎటూ తేల్చలేదు. కాగా, ఆయన కుటుంబం కాంగ్రెస్‌లో చేరినా.. కనీసం ఐదేండ్లు పార్టీలో సేవ చేయని నాయకుడి కుటుంబంలో రెండు టికెట్లు ఇవ్వకూడదన్న ఉదయ్‌పూర్ డిక్లరేషన్ నిబంధనలు ఉల్లంఘించి టికెట్లు ఎలా ఇస్తారనే చర్చ నడుస్తోంది. ఇక బీజేపీలో చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. మైనంపల్లిని తమ పార్టీలో చేర్చుకునేది లేదని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాక, బీజేపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించిన మైనంపల్లి లాంటి వారికి తమ పార్టీలో చోటు లేదని చెప్పేశారు. దాంతో బీఆర్ఎస్‌లో ఉండలేక.. అటు కాంగ్రెస్‌లో చేరలేక.. ఇటు బీజేపీలోకి వెళ్లలేక మైనంపల్లి అయోమయంలో పడ్డారు.

డిక్లరేషన్‌పై ఆశతో ఏడుగురు బీసీలు దరఖాస్తు

ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం ప్రతి లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలో రెండు అసెంబ్లీ టికెట్లు బీసీలకు ఇవ్వాల్సి ఉన్నందున ఆ ఆశతో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఏడుగురు బీసీలు దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మెదక్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, జహీరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. మెదక్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలో పటాన్‌చెరు నుంచి కాట శ్రీనివాస్ (గౌడ్), గాలి అనిల్‌కుమార్ (మున్నురుకాపు), నర్సాపూర్ నుంచి అంజనేయులు (గౌడ్), గాలి అనిల్‌కుమార్ (మున్నురకాపు), దుబ్బాక నుంచి కత్తి కార్తిక (గౌడ్), సిద్దిపేట నుంచి దరిపల్లి చంద్రం (కుమ్మరి), సూర్యచంద్రవర్మ (పెరిక) టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. జహీరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి సంజీవరెడ్డి (బీసీ కర్ణాటక రెడ్డి) కూడా బీసీ కోటాలో టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు.

జట్టుగా పోటీ..

(మొదటిపేజీ తరువాయి)

త్వరలోనే ఇండియా కూటమిని పాలకులుగా చూస్తారని జేడీయూ నేత నితీష్ కుమార్ చెప్పారు. 'మా పాలనలో మీరు స్వేచ్ఛగా వ్యవహరిస్తారు. ఇప్పటి వరకూ మీరు వారి అధీనంలో ఉన్నారు. మేము అధికారంలోకి రాగానే వారి కబంధ హస్తాల నుండి బయటపడతారు' అని ప్రజలనుద్దేశించి అన్నారు. ప్రతిపక్ష కూటమి మధ్య విభేదాలు ఉన్నాయంటూ మీడియాలో కథనాలు వస్తాయని, కానీ రాబోయే రోజులలో తమ సమావేశాలకు హాజరై వాస్తవాలు గ్రహిస్తాయని అమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల కోసమే తామంతా ఏకమయ్యామని, ఇక్కడ ఎవరూ సీట్ల కోసం పోటీ పడడం లేదని చెప్పారు. భారత చరిత్రలోనే మోడీ ప్రభుత్వం అత్యంత అవినీతిమయమైందని కేజ్రీవాల్ అన్నారు. 'మన యువతకు ఉద్యోగాలు లేవు. కానీ ప్రభుత్వం మాత్రం ఓ కంపెనీ కోసం పనిచేస్తోంది. ప్రజలకు ఆదాయం లేదు. కానీ ప్రభుత్వం మాత్రం నిధులన్నింటినీ ఒక వ్యక్తి కోసం మళ్లిస్తోంది' అని మండిపడ్డారు.

ఇండియా బ్యానర్ ప్రతిపక్షాలను ఏకం చేసిందని డీఎంకే అధినేత, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. ఆయన తమిళంలో ప్రసంగించారు. ప్రతిపక్షాలు వేర్వేరుగా ఉన్నందునే ఇప్పటివరకూ మోడీ ఆటలు సాగాయని ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ చెప్పారు. ఈ దేశంలో మైనారిటీలకు రక్షణ లేదని, బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించుకోవాలని మొదటి నుండీ తాము చెబుతూనే ఉన్నామని ఆయన అన్నారు.

మోడీ ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలేనని, అధికారంలోకి రావడానికి చౌకబారు ఎత్తుగడలు వేస్తోందని దుయ్యబట్టారు. సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ ముందుగా దేశాన్ని రక్షించుకోవాలని, ఆ తర్వాత దేశాన్ని చక్కదిద్దుకోవాలని, ఇదే తమ లక్ష్యమని చెప్పారు.

దాడులకు వెరవం

సమావేశం విజయవంతమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ట్వీట్ చేశారు. ప్రతిపక్ష సమావేశాలు విజయవంతం కావడం చూసిన ప్రధాని మోడీ ఇండియా కూటమిపై దాడి చేయడంతో పాటు మన దేశం పేరును ఉగ్రవాద సంస్థతో పోల్చారని, బానిసత్వానికి చిహ్నమంటూ అవహేస్యం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ దాడిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాల కారణంగా రాబోయే రోజులలో మరిన్ని దాడులు, అరెస్టులు జరగవచ్చునని అంటూ వాటికి సిద్ధమేనని ప్రకటించారు. సమావేశ తీర్మానాన్ని చదివిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు పలు అంశాలపై చర్చించాయని చెప్పారు. దేశంలో పెరుగుతున్న ధరలపై అందరూ ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. 'మోడీ ముందుగా ధరను 100 రూపాయలు పెంచుతారు. ఆ తర్వాత రెండు రూపాయలు తగ్గిస్తారు. పెట్రోల్ ధరల విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు గ్యాస్ ధరల విషయంలోనూ అలాగే జరుగుతోంది. ధరల పెరుగుదలతో ప్రజలు అల్లాడుతుంటే మోడీకి పట్టడం లేదు. తన రాజకీయ ప్రయోజనాలు, స్నేహితుల వ్యాపార ప్రయోజనాల కోసమే ఆయన పని చేస్తారు' అని ఎద్దేవా చేశారు.

అదానీపై వచ్చిన తాజా ఆరోపణలపై ప్రధాని ఎందుకు విచారణ జరిపించడం లేదని ఖర్గే నిలదీశారు. గత దశాబ్ద కాలంలో స్వతంత్ర సంస్థలన్నింటినీ నాశనం చేశారని, ఈడీ నుండి సీబీఐ వరకూ ప్రతి స్వయం ప్రతిపత్తి సంస్థ మోడీ ఎదుట సాగిలపడుతోందని నిప్పులు చెరిగారు. మణిపూర్ తగలబడుతుంటే పార్లమెంటును సమావేశపరచలేదని, కోవిడ్ సమయంలోనూ, నోట్ల రద్దు సమయంలోనూ సభను నిర్వహించలేదని, కానీ ఇప్పుడు మాత్రం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

ఇస్రోకు అభినందన

గతంలోనూ, ఇప్పుడు ఇస్రో సాధించిన విజయాలను ప్రతిపక్ష సమావేశం కొనియాడింది. ఇది ఆరు దశాబ్దాల కృషి అంటూ ప్రశంసించింది. కాగా ఉదయం నుండి మొదలైన చర్చలు మధ్యాహ్నం రెండు గంటల వరకూ కొనసాగాయి. 28 పార్టీలకు చెందిన 48 మంది నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

19 మందితో ప్రచార కమిటీ

ఇండియా కూటమి 19 మందితో ప్రచార కమిటీ నియమించింది. గుర్దీప్ సింగ్ సప్పల్ (కాంగ్రెస్), సంజయ్ ఝా (జేడీయూ), అనిల్ దేశాయ్ (శివసేన-ఠాక్రే), సంజయ్ యాదవ్ (ఆర్జేడీ), పీసీ చాకో (ఎన్సీపీ), చంపై సోరెన్ (జేఎంఎం), కిరణ్మోయ్ నందా (ఎస్పీ), సంజయ్ సింగ్ (ఆప్), అరుణ్ కుమార్ (సీపీఎం), బినోయ్ విశ్వం (సీపీఐ), జస్టిస్ (రిటైర్డ్) హస్నైన్ మసూది (నేషనల్ కాన్ఫరెన్స్), షాహిద్ సిద్ధిఖీ (ఆర్ఎల్డీ), ఎన్ కె ప్రేమచంద్రన్ (ఆర్ఎస్పీ),



దేవరాజన్ (ఫార్వర్డ్ బ్లాక్) రవి రాయ్ (సీపీఐ(ఎంఎల్)), తిరుమావలన్ (వీసీకే), కెఎం కాదర్ మొయిదిన్ (ఐయూఎంఎల్), జోస్ కె. మణి (కేసీ(ఎం)) ఈ కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు. టీఎంసీ తరువాత పేరు ఇస్తుంది.

12 మందితో సోషల్ మీడియా వర్కింగ్ గ్రూప్

ఇండియా కూటమి 12 మందితో సోషల్ మీడియా వర్కింగ్ గ్రూప్‌ను నియమించింది. సుప్రియా శ్రీనాటే (కాంగ్రెస్), సుమిత్ శర్మ (ఆర్జేడి), ఆశిష్ యాదవ్ (ఎస్పీ), రాజీవ్ నిగమ్, (ఎస్పీ), రాఘవ్ చద్దా (ఆప్), అవిందాని (జేఎంఎం), ఇల్తిజా మెహబూబా (పీడీపీ), ప్రాంజల్ (సీపీఐ(ఎం)), డాక్టర్ భాలచంద్రన్ కాంగో (సీపీఐ), ఇఫ్రా జా (నేషనల్ కాన్ఫరెన్స్), వి అరుణ్ కుమార్ (సీపీఐ(ఎంఎల్)) ఈ కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు. టీఎంసీ తరువాత పేరు ఇస్తుంది.

19 మందితో మీడియా వర్కింగ్ గ్రూప్

ఇండియా కూటమి 19 మందితో మీడియా వర్కింగ్ గ్రూప్ నియమించింది. జైరాం రమేష్ (కాంగ్రెస్), మనోజ్ ఝా (ఆర్జేడీ), అరవింద్ సావంత్ (శివసేన-ఠాక్రే), జితేంద్ర అహ్వాద్ (ఎన్సీపీ), రాఘవ్ చద్దా (ఆప్), రాజీవ్ రంజన్ (జేడీయూ), ప్రాంజల్ (సీపీఐ(ఎం)), ఆశిష్ యాదవ్, (ఎస్పీ), సుప్రియో భట్టాచార్య (జేఎంఎం), అలోక్ కుమార్ (జేఎంఎం), మనీష్ కుమార్, (జేడీయూ), రాజీవ్ నిగమ్ (ఎస్పీ), భాలచంద్రన్ కాంగో (సీపీఐ), తన్వీర్ సాదిక్ (నేషనల్ కాన్ఫరెన్స్), ప్రశాంత్ కన్నోజియా, నరేన్ ఛటర్జీ (ఫార్వర్డ్ బ్లాక్), సుచేతా దే (సీపీఐఎంఎల్), మోహిత్ భాన్ (పీడీపీ)లను నియమించారు. టీఎంసీ తరువాత పేరు ఇస్తుంది.

ఐదుగురితో రీసెర్చ్ వర్కింగ్ గ్రూప్

ఇండియా కూటమి ఐదుగురితో రీసెర్చ్ వర్కింగ్ గ్రూప్ నియమించింది. అమితాబ్ దూబే (కాంగ్రెస్), ప్రొఫెసర్ సుబోధ్ మెహతా (ఆర్జేడీ), ప్రియాంక చతుర్వేది (శివసేన-ఠాక్రే), వందనా చవాన్ (ఎన్సీపీ), కెసి త్యాగి (జేడీయూ)లను నియమించింది.

సమన్వయ, ఎన్నికల వ్యూహ కమిటీ కన్వీనర్, చైర్‌పర్సన్ స్థానాలను త్వరలో ప్రకటించను న్నారు. ఈ స్థానాల్లో వెలువడుతున్న పేర్లు ఇండియా కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి అవుతారనే చర్చను నివారించడానికి ఇది జరిగింది. వామపక్షాలు కూడా ఎన్నికలకు ముందు ఉమ్మడి కనీస కార్యక్రమాన్ని రూపొందించడాన్ని విభేదించాయి. భేటీలో ప్రకటించా ల్సిన లోగో విడుదలను కూడా వాయిదా పడింది. కొన్ని పార్టీలు నేరుగా ప్రజల నుంచి మరింత అర్థవంతమైన లోగో రావాలనే వైఖరిని ప్రకటించాయి.

సమన్వయ కమిటీలోకి తర్వాత...

ఇండియా కూటమి కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు 14 మంది సభ్యులతో కూడిన సమన్వయ, ఎన్నికల వ్యూహ కమిటీలో సీపీఐ(ఎం)కు ఒక స్థానం కేటాయించారు. అయితే సీపీఐ(ఎం)కమిటీ సభ్యుడిని త్వరలో ప్రకటించనుంది. ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ తమ పార్టీలో చర్చించిన తరువాత సూచిస్తామన్నారు. తదుపరి భేటీ ఢిల్లీలో జరపాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎన్సీపీ నేత సుప్రియా సోలే ప్రకటన చేశారు.

నాటి ప్రబుద్ధులే నేడూ ఉన్నారు

(మొదటిపేజీ తరువాయి)

గుర్తు చేశారు. సకల జనుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. స్వాంతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని అన్నారు. స్వామి వివేకానంద భారతీయుల్లో జాతీయ స్పృహను రగిలించారని సీఎం తెలిపారు. ప్రపంచ మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన గొప్ప నాయకుల్లో మహాత్మాగాంధీ అగ్రగణ్యులని కొనియాడారు. యుద్ధాలతో సతమతమవుతున్న మానవ జాతికి సత్యాగ్రహం, అహింస అనే పదునైన కొత్త ఆయుధాలను గాంధీ పరిచయం చేశారని చెప్పారు. మత సామరస్యం కోసం జీవితాంతం పోరాడిన మహాత్ముడు చివరికి మతోన్మాదుల శక్తుల చేతుల్లోనే హత్యకు గురి కావడం చారిత్రక విషాదమన్నారు. గాంధీ భారతదేశంపైనే కాకుండా యావత్ ప్రపంచంపై కూడా తన ముద్ర వేశారని తెలిపారు. ఆయన చూపిన అహింసా మార్గంలో స్వాతంత్రోద్యమం విజయ తీరాలకు చేరిందని తెలిపారు.

చిరునవ్వుతో ఉరికంబమెక్కిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వంటి అనేకమంది వీరుల త్యాగం భారత జాతి తలపుల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉంటుందని చెప్పారు. సాయుధ సమరాన్ని నడిపిన సుభాష్ చంద్రబోస్ వీరత్వం నేటికీ మనందరికీ గొప్ప ప్రేరణను ఇస్తుందని అన్నారు.

గాంధీ మార్గంలో, రాజ్యాంగ పరిధిలో ఉద్యమించడం వల్లనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందని కేసీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం అంటే హింసాత్మక ఆందోళన అనే అభిప్రాయం ఉండేదని, టీఆర్ఎస్‌ను స్థాపించినపుడు అహింసాయుత ఉద్యమం ద్వారా, రాజ్యాంగ పరిధిలోనే ఉద్యమించి విజయం సాధిస్తామని స్పష్టంగా ప్రకటించానని గుర్తుచేశారు. మొదట ఈ అభిప్రాయంతో కొందరు ఏకీభవించలేదు, కానీ రానురాను అందరూ తాను ఎంచుకున్న మార్గమే సరైనదని అంగీకరించి వెంట నడిచారని తెలిపారు.

స్వరాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించాం, దాంతో గ్రామాలు సుసంపన్నంగా మారాయని ఆయన వివరించారు. ప్రజలందరికీ మంచినీళ్లను అందించి దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. నిబద్ధత, నిజాయితీ జనావళికి అభయమనీ, ముమ్మాటికీ తమనే విజయం వరిస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని చేయని విధంగా ఏడాదికి పైగా అనేక కార్యక్రమాలను, ఉత్సవాలను నిర్వహించామని తెలిపారు. దేశస్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని, చైతన్యదీప్తిని భావి తరాలకు తెలియచేసే గొప్ప ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాశ్, వజ్రోత్సవ కమిటీ చైర్మెన్ కేశవరావు, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీజీపీ అంజనీ కుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్థానిక ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

రేపటి నుంచి ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు

5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

- సెప్టెంబర్ 1 నాటికి రెండేండ్ల సర్వీసు ఉన్నోళ్లే అర్హులు
- టీచర్లు 8 ఏండ్లు, హెచ్‌ఎంలు 5 ఏండ్లు పనిచేస్తే బదిలీ తప్పనిసరి
- మార్గదర్శకాలు, షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఆదివారం నుంచి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కానుంది. అదేరోజు నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుంది. దరఖాస్తుల సమర్పణకు గడువు ఈనెల ఐదో తేదీ వరకు ఉన్నది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు షెడ్యూల్, మార్గదర్శకాలతో కూడిన ఆదేశాలను శుక్రవారం విడుదల చేశారు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు, మాన్యువల్‌గా పదోన్నతుల ప్రక్రియను చేపడతామని తెలిపారు. కేటగిరీ వారీగా ఖాళీలు, ప్రధానోపాధ్యా యుల పదోన్నతులకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్ల సీనియార్టీ జాబితాలు ఆన్‌లైన్‌లో ప్రకటిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తుల హార్డ్ కాపీలను ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత టీచర్లు సంబంధిత ఎంఈవోలకు, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత



ఉపాధ్యాయులు సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు.. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డీఈవోలకు ఈనెల మూడు నుంచి ఐదో తేదీలోపు సమర్పించాలని తెలిపారు.

ఉపాధ్యాయ బదిలీల మార్గదర్శకాలు :

- ఒకే పాఠశాలలో సెప్టెంబర్ ఒకటి నాటికి కనీసం రెండేండ్ల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు దరఖాస్తు చేసేందుకు అర్హులు.
- ఒకే పాఠశాలలో గెజిటెడ్ హెచ్‌ఎంలు ఐదేండ్లపాటు మిగతా ఉపాధ్యాయులు ఎనిమిదేండ్లు పనిచేస్తే బదిలీ తప్పనిసరిగా అవుతారు.
- ఉద్యోగ విరమణకు మూడేండ్లలోపు సర్వీసు ఉన్న వారికి బదిలీ నుంచి మినహాయింపు ఉంటుంది. ఒకవేళ వారి ఇష్ట ప్రకారం బదిలీ ఉంటుంది.
- ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఈనెల 3 నుంచి 5 వరకు స్వీకరిస్తారు.
- స్పౌజ్, వికలాంగులు, పెండ్లికానివారు, వితంతువులకు 10 పాయింట్లు అదనంగా ఉంటాయి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థల ఉద్యోగులకు స్పౌజ్ వర్తిస్తుంది.
- ఒకే జిల్లాలో పని చేస్తున్న వారికి మాత్రమే స్పౌజ్ పాయింట్లు వర్తిస్తాయి.
- ప్రధానోపాధ్యాయులకు మల్టీజోన్ స్థాయిలో, ఇతర ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలో బదిలీలు, పదోన్నతులు జరుగుతాయి.
- 8,9 తేదీల్లో సీనియార్టీ జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు.
- 15న గ్రేడ్-2 హెచ్‌ఎంల బదిలీలు చేపడతారు.
- 17 నుంచి 19 వరకు ఎస్‌ఏలకు హెచ్‌ఎం పదోన్నతులు నిర్వహిస్తారు.
- 20,21 తేదీల్లో ఎస్‌ఏల బదిలీలకు వెబ్‌ఆప్షన్లు ఉంటాయి.
- 23,24 తేదీల్లో ఎస్‌ఏల బదిలీలుంటాయి.
- 26 నుంచి 28 వరకు ఎస్జీటీలకు ఎస్‌ఏలుగా పదోన్నతులు వస్తాయి.
- 29 నుంచి అక్టోబర్ 1 వరకు ఎస్జీటీల బదిలీలకు వెబ్‌ఆప్షన్లు చేపడతారు.
- వచ్చేనెల 3న ఎస్జీటీల బదిలీలు నిర్వహిస్తారు.
- వచ్చేనెల 5 నుంచి 19 వరకు అప్పీళ్లకు అవకాశం ఉంటుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శనివారం | సెప్టెంబర్ 02, 2023 | www.navatelangana.com

వార్డు కార్యాలయంలో హోమియో మెడికల్ క్యాంపు



నవతెలంగాణ-హయత్ నగర్

హయత్‌నగర్ వార్డు కార్యాలయంలో గవర్నమెంట్ ఆఫ్ హోమియో డిస్పెన్సరీ ఆయుష్ హెల్త్, వెల్నెస్ సెంటర్‌ను శుక్రవారం కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవన్ మిత్ర బృందం సభ్యులు పాండల శ్రీధర్, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, బీజేవైఎం ప్రెసిడెంట్ ఎర్ర ప్రేమ్, భరత్, శ్రీకాంత్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురిలో లావణ్య త్రిపాఠి సందడి



నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురిలోని కస్తూరి సిల్వర్ జువెల్లరీ షోరూంను శుక్రవారం ప్రముఖ సినీ హీరోయిన్ లావణ్య త్రిపాటి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, కార్పొరేటర్లు రంగ నరసింహ గుప్తాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ సిల్వర్ జువెలరీలలో కూడా ఎన్నో మోడల్స్ ఉన్నాయని, పెండ్లిలకు ఇతర ఫంక్షన్లకు వీటిని వినియోగించుకోవచ్చు అని అన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ వ్యాపార రంగంలో 30 ఏళ్ల సుదీర్ఘ అనుభవం, వినియోగదారుల మనసు చురగొన్న కస్తూరి పాట్నర్స్ మరొక ముందడుగు వేసిందన్నారు. మొదటి షోరూం చందా నగర్, రెండోది ఏఎస్ రావు నగర్, మూడోవది దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరి పాట్నర్స్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌కు దాదాపుగా 4742 ఇండ్లు మంజూరు



• ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ- వనస్థలిపురం / హయత్‌నగర్

ఎల్బీనగర్ నియోజక వర్గానికి దాదాపుగా 4742 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం, హయత్ నగర్ డివిజన్‌లలో 3 కోట్లా 40 లక్షలా 40వేల రూపాయలతో అభివృద్ధి పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్ ఎఫ్.సీ.ఐ.కాలనీలో రూ.60 లక్షలా 20వేలతో సీసీ రోడ్డు పనులు, జహంగీర్ నగర్ కాలనీ రూ.60లక్షలతో, హయత్ నగర్ డివిజన్ హుడా సాయి నగర్‌లో రూ.33 లక్షలతో సీసీ రోడ్ల పనులు, రూ.68 లక్షలతో సమ్ వాటర్ డ్రైన్, హెచ్ఎండీఏ పార్కు, కమలానగర్ రోడ్ నెంబర్ 7,5 ఎస్ డబ్ల్యూ డ్రైన్‌ను, కమలానగర్ రోడ్ నెంబర్ సెవెన్‌లో సీసీ రోడ్డు, రూ.95 లక్షలతో శారదా నగర్ కమిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులు, రూ.10.40లక్షలతో మైత్రి అనుబంధ కాలనీలో సీసీ రోడ్డు, రూ.34 లక్షలతో ఇంజాపూర్ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.10.15 లక్షలతో పద్మాలయ కాలనీ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీటి సదుపాయం, రూ.54 లక్షల అంచనా వయ్యంతో సీతారాంపురం కాలనీలో నూతన సీసీ రోడ్డు, సిటీ మోడల్ స్కూల్ అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ వరకు భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

ఎల్బీనగర్ నియోజకవర్గానికి దాదాపుగా 4752 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. రెండు రోజుల కిందట కలెక్టర్ కార్యాలయం నందు దాదాపు 500 మందికి లక్కీ డ్రా తీశారని చెప్పారు. వారికి ప్రతాప్ సింగారం దగ్గర డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు.

విడతల వారీగా డ్రా లు తీయడం జరుగుతుం దన్నారు. ఈ లక్కీ డ్రా విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దు హెచ్చరించారు. ఇండ్లు వచ్చిన వారు తమ పత్రాలతో శనివారం ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయం వద్దకు ఉదయం 7.00 గంటలకు వస్తే.. వారిని అధికారులు అక్కడ నుంచి బస్ సౌకర్యం కల్పించి ఇండ్ల దగ్గరకు తీసుకెళ్తారని వివరించారు. నందనవనం ఇండ్లలో అక్రమంగా ఉంటున్న వారికి కూడా పలుచోట్ల ఇండ్లు ఇవ్వడం జరిగిందని..కొందరు అవే ఇండ్లలో ఉంటున్న నేపథ్యంలో వారికి కూడా మరొక చోట డబుల్ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శంకుస్థాపనలో కార్పొరేటర్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, ఉద్యమకారులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, వేములయ్య గౌడ్, ఖైసర్, మధు గౌడ, చిన్నగౌని శ్రీధర్ గౌడ్, గడ్డం మల్లేష్ గౌడ్, ఎఫ్సీఐ కాలనీ అధ్యక్షుడు రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు గౌడ్, కమల నగర్ కాలనీ అధ్యక్షుడు రాజ్ కిరణ్ రెడ్డి, గణేష్, టీవి రావు, సత్యనారాయణ యాదవ్, శ్రీధర్, శారదా నగర్ కాలనీ నివాసులు, సంక్షేమ సంఘం అధ్యక్షుడు సామ వెంకటరెడ్డి, జనరల్ సెక్రెటరీ కే ఎల్ నరసింహారావు, ఎల్.వి సుబ్బారెడ్డి,హెచ్ శ్రీనివాసరావు, మైత్రి అనుబంధ కాలనీ అధ్యక్షుడు మోహన్ రావు, గౌరీ శంకర్, మల్లారెడ్డి, వెంకటేష్, సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవి ప్రజా వ్యతిరేక విధానాలు

• సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ- నాగోల్

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు పిలుపునిచ్చారు. బండ్లగూడలోని నవ చేతన భవనంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గం సర్వసభ్య సమావేశానికి జాతీయ సమితి సభ్యులు పల్ల వెంకటరెడ్డితో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారాన్ని చేపట్టాక.. ప్రభుత్వ ఆస్తులన్నింటినీ కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తూ మతం పేరుతో దేశ ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేస్తుందని ఆరోపించారు. యూనిఫామ్ సివిల్ కోడును బలవంతంగా ప్రజల నెత్తిన రుద్దాలని చూస్తే.. సీపీఐ మిలిటెంట్ పోరాటం చేస్తూ బీజేపీని మళ్ళీ అధికారంలోకి రాకుండా ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు.

లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్ మునుగోడు ఉప ఎన్నికలలో వామపక్షాల బలంతో నెగ్గి.. వాపుని బలుపు అనుకొని కమ్యూనిస్టులను మోసం చేసిన కేసీఆర్‌కు కమ్యూనిస్టుల దెబ్బ ఏందో రుచి చూపిస్తామని హెచ్చరించారు.

అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కమిటీని ప్రకటించారు. ఎల్బీ నగర్ నియోజకవర్గం కన్వీనర్‌గా సామిడి శేఖర్ రెడ్డి, కో కన్వీనర్ గా బాతరాజు నరసింహ, రామ్ నారాయణతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి సాయిల్ గౌడు, రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్ గౌడ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ధర్మేంద్ర, పార్టీ శ్రేణులు బొడ్డుపల్లి కృష్ణ, లక్ష్మణాచారి, సక్రు నాయక్, సుబద్ర తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- బడంగ్ పేట్

సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరం అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరామ కాలనీ 18వ వార్డుకు చెందిన జే. సంతోష్ కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1లక్ష విలువ గల చెక్కు మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం మంత్రి నివాసంలో ఆ చెక్కును లబ్ధిదారుడికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి సీఎం సహాయ నిధి పథకం ఆపన్న హస్తం అని అన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలి



నవతెలంగాణ -చైతన్యపురి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దపూర సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 22వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదికను సమర్పించింది...కానీ అందులో 5 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ప్రకటించడం దారుణమన్నారు. ప్రాథమిక పాఠశాలలో 22 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సీఎం కేసీఆర్ నిండు శాసన సభలో ప్రకటించారని గుర్తుచేశారు. గెజిటెడ్ హెచ్ఎం పోస్టులు 1974, ప్రైమరీ- హెచ్ఎం పోస్టులు 2,043, స్కూలు అసిస్టెంట్లు 7,200, పీడీలు 25, ఎస్‌టీలు 6,775, లాంగ్వేజ్ పండిట్లు 688, పీఈటీలు 172, డ్రాయింగ్, మ్యూజిక్ టీచర్ పోస్టులు 1,733 ఖాళీలు ఉన్నాయని వివరించారు. ఎంఈవోలు 467, బాలికల పాఠశాలలు హెచ్ఎంలు 15, డైట్ లెక్చరర్లు 271, డిప్యూటీ విద్యాశాఖ అధికారులు 58, డీఈఓ 12 ఖాళీలు ఉన్నాయన్నారు. అందులో భాగంగా 13వేల పైచిలుకు పోస్టులు భర్తీ చేస్తామని ప్రభుత్వం గతేడు ఏప్రిల్‌లో ప్రకటించిందన్నారు. కానీ ఇప్పుడు 5,089 పోస్టులు భర్తీ చేయ డం సరికాదన్నారు.

టీచర్ పోస్టులు భారీగా కుదించుకుపోవడానికి డీఈవోల హేతుబద్ధీకరణ నివేదికే కారణమని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న వేలాది టీచర్ పోస్టులు భర్తీ చేయలేని పక్షంలో సచివాలయం, ప్రగతి భవన్‌ను నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.

మహేందర్ రెడ్డిని కలిసిన డీసీసీబీ వైస్ చైర్మెన్



నవతెలంగాణ - తుర్కయంజాల్

రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని శుక్రవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మంత్రి నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్ నాయక్, కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చెవుల దశరథ, సీనియర్ నేతలు మర్రి మహేందర్ రెడ్డి, గుండా ధన్‌రాజ్, చెక్క బాలనర్సింహ, కాకుమాను చిన్నయ్య, ఆర్ల కృష్ణ, మేతరి అశోక్, కొంతం యాదిరెడ్డి, జొన్నాడ సుందర్శన్‌రెడ్డి, యూత్ నాయకులు కొత్తకుర్మ కార్తీక్, చెక్క సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్‌సదన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి

నవతెలంగాణ- సంతోష్ నగర్

ఐఎస్‌సదన్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, భాగ్యనగర్ ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డిలతో కలిసి కార్పొరేటర్ వాణి నగర్ కాలనీ పరిధిలోని వాటర్ సప్లై లైన్‌కు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రోడ్డు రవాణా, తదితర సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ



అధికారులదే అన్నారు. అనంతరం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ కదీర్, ఏఈ మినాజ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు కోట్ల శ్రీనివాస్, యాదగిరి యాదవ్, కిషన్ రెడ్డి, విశాల్ కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

మండలంలోని ఇనాంగూడ గ్రామ పంచాయతీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ (మినీ ఫంక్షన్ హాల్) పురుద్ధరణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. లష్కర్ గూడ ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కిందట చేపట్టిన మినీ ఫంక్షన్ హాల్‌కు సరిపడా నిధులు లేక అర్ధంతరంగా నిలిచి నిలిచిపోయిందన్నారు. శుభకార్యాలు చేసుకోవడానికి సాధారణ ప్రజలకు ఈ పంక్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికైనా స్పందించి దాని నిర్మాణం కోసం మరో రూ.70 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరారు.

నిధుల మంజూరుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలోనే ఎమ్మెల్యే సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు చక్రవర్తి గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ గౌడ్, కృష్ణ గౌడ్, సిద్ధగోని చక్రపాణి గౌడ్, బాలరాజ్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు నలుగురు ఎంపిక



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ స్థాయిలో టార్గెట్ బాల్ ఆడడానికి దిల్‌సుఖ్‌నగర్‌లోని పుల్లారెడ్డి స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ జయశ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ వరంగల్‌లోని శివాని స్కూల్లో జరిగిన టార్గెట్ బాల్ రాష్ట్రస్థాయిలో రంగారెడ్డి జిల్లా తరపున పాల్గొని అమ్మాయిలు మూడో స్థానంలో ఉత్తీర్ణత సాధించి.. జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అక్టోబర్‌లో మహారాష్ట్ర శిరిడిలో జరిగే టార్గెట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు అమ్మాయిలు లాస్య, సాధన..అబ్బాయిల విభాగంలో సుఖేష్, శరత్ కళ్యాణ్‌లు సెలెక్ట్ అవడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు మానసిక, శారీరకంగా ఎదగడానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీటీలు నందు, రవి శంకర్, పల్లవి, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నసత్ర

సంఘానికి రూ.25వేలు విరాళం



నవతెలంగాణ -చైతన్యపురి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అహెూబిల నరసింహస్వామి క్షేతంలో మద్యం నరసింహులు ఆధ్వర్యంలో నడిపిస్తున్న శ్రీమత్ పెద్ద అహెూబిల లక్ష్మీ నరసింహ నిత్యా అన్నసత్ర సంఘానికి రూ.25వేల చెక్కును విరాళంగా మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని తన నివాసంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నసత్ర సంఘానికి విరాళం చేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో కూడా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేసి, పేదలను ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ రెడ్డి, మురళీ, నగేష్, విజయ్, భార్గవ్ పాల్గొన్నారు.

'స్థానికులకు ఇండ్లు వచ్చేదాకా ఉద్యమం ఆగదు'



నవతెలంగాణ-హయత్ నగర్

ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో లాటరీ రూపంలో విడుదల చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎరుకల నాంచారమ్మ బస్తీ వాసులకు కేటాయించకపోవడం చాలా బాధాకరం అని ఎరుకల సంఘం నాయకులు జగన్నాథం గంగయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ పరిధిలోని ఎరుకల నాంచారమ్మ బస్తీలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగోల్ డివిజన్ పరిధిలో ఉన్న ఎరుకల నాంచారమ్మ బస్తీలో నిర్మించిన 288 డబుల్ ఇండ్లలో ప్రస్తుతం 200 ఇండ్ల వరకు అందజేశారని, మిగిలిన ఇండ్లను అక్కడే నివాసం ఉంటున్న ఇండ్లు లేని వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యేను పలుమార్లు కలిసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ప్రయోజనం లేకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమం, ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, స్వామి, సిద్దు, మల్లేష్, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



• మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్ పేట్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరు మండలం గుమ్మడవెల్లిలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమానికి మేయర్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు కొత్త మనోహర్ రెడ్డి, ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, పీసీసీ కార్యదర్శి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఫోన్లు పోతే ఇట్టే దొరుకుతాయి'



నవతెలంగాణ-హయత్ నగర్

ఫోన్లు పోగొట్టుకున్న వారికి తెలంగాణ పోలీసులు తెచ్చిన నూతన టెక్నాలజీ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా వెంటనే ఫోన్లు దొరుకుతున్నాయని వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు పోగొట్టుకున్న 10సెల్ ఫోన్లను రికవరీ చేసి వారికి అందజేశారు. ఆయన వెంట హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ తదితరులు ఉన్నారు.



హైదరాబాద్‌లోని చంపాపేట్, కర్మన్‌ఘాట్, ఎల్ఎన్ఎస్ జ్యువెలరీస్, ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు శుక్రవారం ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, పలువురు ప్రముఖులు, ఆత్మీయ అతిథులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోలు

నవ తెలంగాణ
8
మేడ్చల్-ఉప్పల్
శనివారం సెప్టెంబర్ 02, 2023 www.navatelangana.com

18 ఏండ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- మెప్మా పీడీ అనిల్



నవతెలంగాణ-జవహర్ నగర్

ఓటుతోనే ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉంటుందని, 18ఏండ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని మెప్మా పీడీ అనిల్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని బాబన్న ఫంక్షన్ హాల్లో మెప్మా ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మెప్మా పీడీ అనిల్ హాజరై మాట్లాడుతూ యువతీయువకులందరూ ఓటును పొందాలని, ఓటు నమోదులో తప్పులు ఉంటే వారు సవరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధికారులు ప్రభాకర్, సంతోష్, బీఎల్వో సూపర్వైజర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఖాళీ పోస్టుల భర్తీ

- డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ పరిధిలోని పీహెచ్‌సీలలో ఖాళీగా ఉన్న డీఈఓ పోస్టులను, ఖాళీగా ఉన్న డీఈఓ-కేసీఆర్ కిట్ పోస్టులను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఇంటర్వ్యూల ద్వారా భర్తీ చేయనున్నట్టు డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు చెప్పారు. డీఈఓ పోస్టులు 4, ఈడీఓ-కేసీఆర్ కిట్ పోస్టు ఒక్క పోస్టు ఉన్నట్టు తెలిపారు. అర్హత గల 18-34 ఏండ్ల వయస్సు గల వారు దరఖాస్తు చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని, పూర్తి చేసిన దరఖాస్తు ఫారంలను ఒక ఫొటోతో జతపర్చి డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో అందజేయాలన్నారు. నేడు డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో 12 గంటలకు ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.

మైనారిటీల సంక్షేమానికి పాటుపడింది కేసీఆర్ సర్కారే

- బోడుప్పల్ మైనారిటీ సమావేశంలో మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసేది కేసీఆర్ సర్కారు మాత్రమేనని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం బోడుప్పల్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహమూద్ అహమ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు వచ్చిన అనంతరం ముస్లింలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. వారికి విద్యా, ఉద్యోగ,ఉపాధి కల్పనలో సము చితమైన స్థానం కల్పించిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కిందన్నారు.మైనారిటీల అభివృద్ధి కోసం మైనారిటీ గురుకులాలు,ముస్లింలకు లక్ష సహాయం, రంజాన్ తోఫా లాంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కుతుందని చెప్పారు. బోడుప్పల్‌లోని ముస్లిం మహిళల ఆర్థిక ప్రగతి కోసం కుట్టు మిషన్లు అందించి వారు స్వయం ఉపాధి పొందేందుకు కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా బోడుప్పల్ నగరంలో ఎక్కడా ముస్లిం లు ప్రార్థన చేసుకోవడానికి ఈద్గా సదుపాయం లేదని, ఈద్గా ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచి స్థలం కేటాయించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, ముస్లిం కమిటీ నాయకులు తాజుద్దీన్, అలీం, గులాంహుస్సేన్, అక్బర్, మీర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: తెలంగాణ అభివృద్ధి పై సీఎం కేసీఆర్‌కు ఉన్న దూరదృష్టితో ప్రగతి పథంలో దూసుకుపోతున్నామని మంత్రి చామకుర మల్లారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, మంత్రి మల్లారెడ్డి సొంత నిధులతో నియోజకవర్గ స్థాయిలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై శుక్రవారం శామీర్ పేట, మూడుచింతలపల్లి మండలాల వ్యాప్తంగా బీజేపీ, కాంగ్రెస్ నేతలు, కొందరు ప్రజాప్రతినిధులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న తెలంగాణ అభివృద్ధి ని చూసి మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్‌ఎస్ వైపు



చూస్తున్నారని.. ఆ పార్టీలు ఖాళీ అవుతాయని అన్నారు. దీనికి నిదర్శనమే శామీర్‌పేట మండలం లాల్గాడి మలక్ పేట గ్రామంలో పద్మశాలి సంఘం, భవన కార్మికుల సంఘం సభ్యులు, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చేరారని పేర్కొన్నారు. చేరిన వారిలో బీజేపీ నాయకులు ఆకుల వెంకటేష్ , కాంగ్రెస్ నాయకులు బండి అర్జున్ , నేతాజీ కాలనీ వాసులు ఉప్పల్ నవీన్, వేముల హరిబాబు, నర్సింగరావు, గుజ్జ సురేష్, ప్రకాష్ , వేముల రామమూర్తి, శంకర్ తో పాటు 200మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ రూరల్ యూత్ అధ్యక్షుడు నీరజ్ గౌడ్, రెండు మండలాల ఎంపీపీలు ఎల్లుబాయి బాబు, హారిక మురళి గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ రెండు మండలాల అధ్యక్షులు సుదర్శన్, మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ రెడ్డి, శామీర్ పేట రైతుబంధు సమితి అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి, సర్పంచులు వనజా శ్రీనివాస్ రెడ్డి, జాంరవి, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో 'శ్రీనిధి' యాజమాన్యం చెలగాటం



- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్
- శ్రీనిధి యాజమాన్యం దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థి జీవితాలతో శ్రీనిధి యూనివర్సిటీ యాజ మాన్యం చెలగాటమాడుతున్నదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. అలాగే శ్రీనిధి యూని వర్సిటీలో జరుగుతున్న విషయాలను ఉన్నత విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘట్కేసర్ అంబేద్కర్ విగ్రహం ముందు శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఘట్కేసర్ మండలం యంనంపేటలోని శ్రీనిధి యూని వర్సిటీ యాజమాన్యం వారి కళాశాలలో చదువుతున్న విద్యార్థులను అకారణంగా డిటైన్ చేశారని తెలిపారు. ఇదేంటని అడగడానికి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదం డ్రులపై యాజమాన్యం భౌతిక దాడులు చేసిందన్నారు. ఈ దాడులను అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితిగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇటీవలి కాలంలో యూనివర్సిటీ పేరుతో విద్యార్థులను మోసం చేసి, వారిని అనేక ఇబ్బందులకు గురి చేసిందని.. ఆ ఘట న మరువకముందే డిటైన్ పేరుతో విద్యార్థులను మరో సారి ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. వరుస ఘటనలతో విద్యార్థులను వేధిస్తున్న కళాశాలపై ఉన్నత విద్యామండలి, జేఎన్‌టీయూహెచ్ అధికారులు విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, నాయకులు వినయ్, శివానంద, వినోద్ , వెంకట్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడా మున్సిపాల్టీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్టు దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో 1 నుంచి 18 వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు మున్సిపల్ సాధారణ నిధులు రూ. మూడు కోట్ల అరవై లక్షలు , దమ్మాయిగూడ పురపాలక సంఘ అవసరాల నిమిత్తం ఆరు వేల లీటర్ల కెపాసిటీ గల జెట్టింగ్ మిషిన్ కొనుగోలు చేసేందుకు రూ.65 లక్షలు, వాటర్ సప్లై మెయింటేనెన్స్ కోసం రూ. 5 లక్షలు, పారిశుధ్య సిబ్బందికి దుస్తులు ,చెప్పులు కొనుగోలు చేసేందుకు రూ. తొమ్మిది లక్షల ముప్పై వేలు మున్సిపల్ సాధారణ నిధులతో పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, డీఈఈ చిరంజీవులు, టీపీఓశ్రీధర్ ప్రసాద్, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్ , కొత్త సురేఖ, వరగంటి వెంకటేష్,మాదిరెడ్డి పావని రెడ్డి ,సంపన్ బోల్ స్వప్న , గోగుల సరిత సానిటరి ఇన్‌స్పెక్టర్ ప్రభు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల నిలయంగా 'పూడూరు'

- కందుకూరి సాయికుమార్



నవతెలంగాణ-మేడ్చల్

విద్యుత్ సమస్యల నిలయంగా పూడూరు గ్రామం మారిందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పరిధిలోని 7వ వార్డులో గత సంవత్సరం కాలం నుంచి విద్యుత్ సరఫరా చేసే మిని ట్రాన్స్‌ఫార్మర్ గంటగంటకు ట్రిప్ అయిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కాలనీవాసుడు కందుకూరి సాయికుమార్ శుక్రవారం విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంగా వార్డులో పెరిగిన వినియోగదారులకు అనుగుణంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ పెంచాలని వార్డు ప్రజలు కోరుతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. వార్డు పరిధిలో శుభకార్యాలకు సైతం విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటి సమస్యతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. వార్డు ప్రజలు సమస్యను పరిష్కరించాలని ఏఈ శశిధర్ రెడ్డిని ఫోన్‌లో కోరినప్పటికీ రాతపూర్వక ఫిర్యాదు ఇస్తేనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం పట్ల కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి



- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడంలో ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రతిపక్ష పార్టీల పాత్ర కీలకమని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓబీసీ డిక్లరేషన్ కో కన్వీనర్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పీర్జాదిగూడ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ లిస్ట్ పై ప్రజల్లో అవగాహన కల్పించి ఏవైనా సవరణలు ఉంటే మార్పులు జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీలోని నాయకులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కరదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగా చారీ, పవన్ గౌడ్, ఎర్ర ఐలేష్ యాదవ్, ముదిగొండ రమేష్, కొడే కుమార్ యాసారం నాగేష్ ఎండీ.మజార్,రంగన్న గౌడ్,పంగ రాజు,ఉప్పరి ఉదయ్ కుమార్, మురళి గౌడ్ బర్ల నాగరాజు శ్రీకాంత్ పటేల్ సుభాష్ జోగు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ జేమ్స్ ఆశయాలను కొనసాగిద్దాం

- ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-జవహర్ నగర్

కామ్రేడ్ జేమ్స్ ఆశయాలను కొనసాగిద్దామని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. కామ్రేడ్ జేమ్స్ వర్ధంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ లోని గృహలక్ష్మి సేవా సమితి కార్యాలయంలో శుక్రవారం పీఓడబ్ల్యూ(విముక్తి) పుణ్యవతి ఆధ్వర్యంలో జేమ్స్ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి మాట్లాడుతూ దళితబహుజన, విప్లవ ప్రతిఘటనోద్యమానికి జేమ్స్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సన్న, మబ్బు బాలు, మమత, ప్రియాంక, నాగమణి, యమునా, శ్రీనివాస్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



అక్రమంగా గోవుల తరలింపు.. అడ్డుకున్న ఎంపీపీ, నాయకులు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం శివరెడ్డిగుడా చౌరస్తాలో గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షులు, బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు పవన్ రెడ్డి గో రక్షక్ దళ్ నాయకులతో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సపోర్ట్‌తో ఎంఐఎం నాయకుల గోమాత లను తరలిస్తున్నారని ఆరోపించారు. వాహనంలో దాదాపు 150 గోమాతాలు ఉన్నాయని ప్రభుత్వానికి ఎన్నోసార్లు చెప్పినా పదే పదే ఇదే కొనసాగుతున్నదన్నారు. గో రక్షక్ దళ్ పైననే అక్రమ కేసులు పెడుతున్నారని ఎవరైతే గోవులను తస్కరించి కోసీ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే వాళ్లపైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గోవులను రక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాయ నరేష్, మండల అధ్యక్షులు ప్రవీణ్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం,జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి శివ నాయక్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి శ్రీకాంత్, పోచారం మున్సిపల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరారెడ్డి, టిటిడి గో సంరక్ష నెంబర్ కోటి శ్రీధర్, గో రక్షక్ దళ్ ప్రెసిడెంట్ కాలు సింగ్,దీపక్ సింగ్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, నరేందర్ రెడ్డి, అనిల్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మార్గంలో హైదరాబాద్‌కు..

- భార్య, కొడుకును చూసేందుకు పాక్ నుంచి వచ్చిన వ్యక్తి
- అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ - ధూల్ పేట్

నిబంధనలో ఉల్లంఘించి అక్రమంగా ఇండియాకు వచ్చి తను ప్రేమించి పెండ్లి చేసుకున్న భార్యతో ఇక్కడే కాపురం చేస్తున్న ఓ పాకిస్తాన్ యువకుడిని బహదూర్‌పుర పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా పాతబస్తీ దక్షిణ మండలం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. పాకిస్తాన్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఫయాజ్ ఇండియా నగరంలోని కిషన్ బాగ్ అసద్ బాబా నగర్ కు చెందిన నేహా ఫాతిమా(29) యుఏఈలో ప్రేమించుకుని 2019లో పెండ్లి చేసుకున్నారు. అక్కడే ఓ బాబు పుట్టాడు. అనంతరం ఫాయాజ్ పాకిస్తాన్‌కు వెళ్లిపోగా నేహా ఫాతిమా ఇండియాకు వచ్చింది. తన భార్యను చూడటానికి నవంబరు 2022లో చొరబడుదారునిగా పాకిస్తాన్ నుంచి నేపాల్ గుండా ఇండియాకు చేరాడు. నేపాల్ నుండి రోడ్డు మార్గాన నగరానికి చేరుకొని కిషన్ బాగ్ లోని భార్య ఉంటున్న అసద్ బాబా నగర్‌కు చేరుకున్నాడు. దాదాపు పది నెలలుగా గుట్టు చప్పుడు కాకుండా ఇక్కడే భార్యతో నివసిస్తున్నాడు. పోలీసులకొచ్చిన విశ్వాసమే సమాచారంతో అతని పట్టుకొని విచారించగా ట్రావెలింగ్ డాక్యుమెంట్స్, వీసా పర్మిషన్ లేదు అని, పాకిస్తాన్ కోడ్ సమయం అయిపోయి 3 నెలలు అయిందని, ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండానే అక్రమంగా ఫయాజ్ ఉంటున్నాడని తేలింది. దాంతో అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

ఫయాజ్ 2018లో యూఏఈ లో షార్జాకు వెళ్లి డిసర్ట్ స్టూడియోలో ప్రభుత్వ డిపార్ట్మెంట్‌లో స్టిచ్చింగ్, ఫినిషింగ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తుండగా, జీవనోపాధి కొరకై ఇండియా నుంచి షార్జా కి వెళ్లిన ఫాతిమాకు పరిచయమై మిలీనియం



ఇండస్ట్రీలో టైలర్ ఉద్యోగం ఇప్పించడంతో ఇద్దరి మధ్య ప్రేమ మొదలైంది. పెండ్లి చేసుకున్నారు. అనంతరం ఫాతిమా ఇండియాకు రావడంతో ఫయాజ్ అక్రమంగా ఇండియాకు వచ్చి స్థిరపడ్డాడు. ఇక్కడే ఆధార్ కార్డు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఎల్లలు దాటి ప్రేమ కోసం అక్రమంగా నగరానికి చేరుకున్న ఆ పాకిస్తాన్ యువకుడిని పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. అతనికి సహకరించిన వారి అత్తమామలను పట్టుకోవడానికి పోలీసులు గాలిస్తున్నారు.

బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య కార్డులు

నవతెలంగాణ-ఉప్పల్

బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం ఉప్పల్ డివిజన్ ఓల్డ్ భరత్ నగర్‌లో ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.



ఈ సందర్భంగా బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు అర్హులైన ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల రూపాయల ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పిస్తానని తెలిపారు. దీంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. బీఎల్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఉప్పల్ డివిజన్ నాయకులు ఆకుల మహేందర్, అడ్వకేట్ అన్య బాలకృష్ణ, ఈగ సంతోష్, సుక్క కిరణ్ కుమార్, బాషాపల్లి నిరంజన్ చారి, చింతల నరసింహారెడ్డి , పంగ మహేందర్ రెడ్డి ,బోరంపేట రవి ముదిరాజ్, మేకల సర్వారెడ్డి ,కాయల చందు ,జెన్ని సాయి తదితరులు పాల్గొన్నారు

ఓటు హక్కును వినియోగించుకోవాలి



- ఉప్పల్ ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి
- ఓటు హక్కుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఉప్పల్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం అప్లై చేసుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి అన్నారు శుక్రవారం ఓమెగా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని ఓటును వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఓటు నమోదు కోసం అనేక హెల్ప్ లైన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు.

ఈ నెల 5న శ్రీ కృష్ణ తులాభారం దృశ్య రూపకం ప్రదర్శన

నవతెలంగాణ-కల్చరల్

విఖ్యాత నటుడు నందమూరి తారరామారావు ప్రఖ్యాత నటి జమున కలసి నటించిన శ్రీ కృష్ణ తులాభారం సినిమా ను దృశ్య రూపకం గా ఈ నెల 5న సాయంత్రం శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పైన ప్రదర్శిస్తున్నట్టు వీణాపాణి కళా నిలయం అధ్యక్షురాలు ప్రొఫెసర్ జీ ఎం.శ్రీదేవి, కార్యక్రమ నిర్వహనాధి కారి వర లక్ష్మీ పత్రికా విలేకరులకు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో కృష్ణునిగా శ్రీదేవి, రుక్మిణీగా గాయత్రి,సత్యభామ గా ఉష, కాళిందిగా కమల,జాంబవతి గా సిరి, రంభ గా అక్షయ వసంతయ్య గా అవినాష్,నారదుని గా జంగయ్య గౌడ్ ఇంద్రునిగా యస్.జీ. ఫణీంద్రనాథ్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తారు. ముఖ్య అతిథిగా డాక్టర్ వరలక్ష్మి,పోలీస్ ఉన్నతాధికారి తేజావత్ రామ దాసు,గాయని కనక రత్నం, సంఘ సేవకురాలు సీతా లక్ష్మీ తదితరులు పాల్గొంటారు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానం ద్‌ని తన నివాసం వద్ద కార్యాలయం లో కలిసి పలు సమస్య లపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆడియోను రిలీజ్ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లిలోని శేషాద్రీనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఓల్డ్ బోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, అల్లాపూర్ డివిజన్ సబిహా గౌసుద్దీన్లతో కలసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం ఆడియో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇజాజ్ భాయ్, గౌసుద్దీన్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, జనరల్ సెక్రెటరీ హరినాథ్, మైనార్టీ ప్రెసిడెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, జె కే బాయ్, సలీం, షర్ఫు బాబా, మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూసాపేట్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూసాపేట్‌లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.2 కోట్ల 70 లక్షల శంఖుస్థాపన చేశారు. ఇందులో ప్రధాన ంగా పీఆర్‌నగర్, బబ్బుగూడ, అవంతి నగర్‌తో, స్నేహపురి కాలనీలో పలు సీసీ బీటీ రోడ్డు నిర్మాణనికై శంకుస్థాపన చేశారు. అలాగే ఈ ప్రాంతంలో పార్కుల అభివృద్ధి కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూకట్‌పల్లిలోని ప్రతి డివిజన్‌లోని పార్కులు, రోడ్డు మంచినీరు వంటి మౌలిక సదుపాయాలకు ఎక్కడా లోటు లేకుండా 100 శాతం పనులు పూర్తి చేశామన్నారు. ఇప్పుడు శంకుస్థాపన నిర్వహించిన పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ అడిగిన వెంటనే నిధులు అందిస్తూ ఎంతో సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్.. డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట



నేడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన మన తెలుగు రాష్ట్రాలకు, కాంగ్రెస్ పార్టీకి చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనను మనసారా స్మరిస్తూ... టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో షాపూర్ నగర్ చౌరస్తా ఉషోదయ టవర్స్ " డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి " విగ్రహం దగ్గర ఉచిత మెడికల్ క్యాంప్, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా సొంటి రెడ్డి పున్నారెడ్డి కోరుచున్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు కార్యక్రమం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఈ నెల 3వ తేదీన ఎలక్షన్ స్పెషల్ క్యాంపెన్ డే సందర్భంగా జిల్లాలో గల 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ కేంద్రాల పరిధిలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. బూత్ లెవెల్ ఆఫీసర్స్ అందరూ తమ తమ పోలింగ్ స్టేషన్ కేంద్రం పరిధిలో అందుబాటు ఉంటారని, 01.10.2023 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు తమ ఓటు హక్కు కోసం ఫారం-6లో నమోదు చేసుకోవాలని విస్తృతంగా ప్రచారం చేసి, ప్రజలకు అవగాహనా కల్పించి, ఓటర్ లిస్ట్‌లో మార్పులు, చేర్పుల కోసం ఫారం.7, 8 ఓటర్ నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పాదయాత్ర



మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ, శ్రీ సాయి నగర్ లో శుక్రవారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి స్థానికులతో కలిసి మిగిలిన రోడ్లు స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ... ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ.. అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ... పాదయాత్ర చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పాదయాత్ర చేస్తున్నట్లు సురేష్ రెడ్డి తెలిపారు. పాదయాత్రలో ప్రజలు అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో

నలుగురు జలమండలి ఉద్యోగుల పదవీ విరమణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి పలు డివిజన్‌లో వివిధ స్థాయిల్లో పనిచేసిన నలుగురు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. శుక్రవారం ఖైరతాబాద్‌లోని బోర్డు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారిని అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలను చెక్కు రూపంలో వారికి అందజేశారు. మీ సేవలను బోర్డు ఎప్పటికీ మర్చిపోదని, మీకు అండగా ఉంటుందని పీ అండ్ ఏసీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తెలిపారు. పదవీవిరమణ పొందామని బాధపడాల్సిన అవసరం లేదని, కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సరస్వతి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రాజిరెడ్డితో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు విడతలుగా 'డబుల్' ఇండ్ల పంపిణీ

ఎమ్మెల్యే కృష్ణారావు

నవతెలంగాణ-.కేపీహెచ్‌బీ

డబుల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికి విడుతలవారీగా ఇండ్లు అందిస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో శుక్రవారం మొదటి రోజు పాదయా త్రలో భాగంగా ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ సబిహా గౌసుద్దిన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్‌లు పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్, సబ్దర్ నగర్, యూసుఫ్‌లో పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలను అడిగి, తెలుసుకుని అధికారులతో కలిసి సమస్యలను పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లపూర్ డివిజన్‌ను 60 సంవత్సరాలు పాలించిన బీజేపీ కాంగ్రెస్ పార్టీలు డివిజన్ వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో 9సం॥ ప్రతి బస్తీకి రోడ్లు, డ్రయినేజీలు, ఇంటింటికి మంచినీటి సమస్య పరిష్కారం చూపించామన్నారు. సెప్టెంబర్ 2వ తారీఖున కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేస్తున్నామని మొత్తం 8 విడుతలలో 4400 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూంలు అందజేస్తామని తెలిపా రు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఏండ్లనాటి సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందని, మరోసారి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శిలు ముత్యాల దుర్గ, సయ్యద్ నజమ, సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ నాయకులు, ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట : తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజ లకు సొంతింటి కల నిజం చేస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్‌కు లబ్ధిదారులు జీవితాంతం రుణపడి ఉంటారని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జగద్గిరిగుట్ట మగ్దూమ్ నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి వారి కలలు సాకారం చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను మూడు విడతలుగా పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారని ఇందులో భాగంగా మొదటి విడతగా శుక్రవారం తీసిన లాటరీ (డ్రా పద్ధతి)లో జగద్గిరిగుట్టకు చెందిన 80 మంది లబ్ధిదారులు ఎంపిక చేసినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. డబుల్ బెడ్ రూమ్‌ల కొరకు దరఖాస్తు చేసుకొని ఇండ్లు రానివారు ఏమాత్రం నిరాశ చెందాల్సిన అవసరం లేదని రెండో, మూడో విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లు ఇప్పిస్తామంటూ ఆశ చూపుతూ కొందరు నాయకులు, దళారులు డబ్బులు వసూలుకు పాల్పడుతున్నట్టు దృష్టికి వచ్చిందని అలాంటి బ్రోకర్లను ఎవరు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ లకు ఎంపికైన 80 మంది లబ్ధిదారులు శనివారం ఉదయం 8 గంటల వరకు జగద్గిరిగుట్టలోని వార్డు కార్యాలయానికి రావాలని తెలిపారు





ఘనంగా హయ గ్రీవ జయంతి వేడుకలు



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

హయ గ్రీవ జయంతిని సంస్కృత భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గండిమైసమ్మలోని తిరుమల తిరుపతి దేవస్థానములచే నిర్వహించబడుచున్న శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధినీ సంస్కృత కళాశాలలో శుక్రవారం హయ గ్రీవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీమాన్ పరవస్తు గోవిందాచార్య, రంగనాయకమ్మ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీమాన్ పరవస్తు శేషావతారం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఉభయ వేదాంత ప్రవీణ శ్రీమాన్ సాతులూరి గోపాల కృష్ణమాచార్యులు, ప్రొఫెసర్ పెన్నా మధుసూదన్, వేదాంత ప్రవీణ శ్రీమాన్ దరూరి రామానుజాచార్యులు, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ భానోత్ సురేంద్రలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీరంగం శ్రీనివాసచార్యులు, మెట్ల మణికంఠ శర్మ, శాస్త్ర పండితులైన కృష్ణమా చార్యులు, గౌరీ భట్ల రఘురామ శర్మ, డాక్టర్ లంక వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శర్మ , కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బానోత్ సురేంద్ర లను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

జీవో 59 చెల్లింపులపై రెవెన్యూ అధికారుల ఇష్టారాజ్యం



నవతెలంగాణ-దుండిగల్

కట్టకపోతే జేసీబీలతో రేకుల ఇండ్లు సైతం కూల్చివేత కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండల పరిధిలోన గత సంవత్సరంలో జీఓ నెంబర్ 58,59 క్రింద దరఖాస్తు చేసుకున్న వారికి జీఓ నెంబర్ 59 లో ఆ జీవోలో చెప్పిన విధంగా కాకుండా120 గజాలకు అధిక ధర చెల్లించమని నోటీస్‌లు వచ్చాయి. రేకుల ఇంటికి రూ.15 లక్షలు ఏ విధంగా వేశారో తెలుపమని అడిగిన మా పరిధి లో లేదు ఇది తెలుసుకునే లోపు ఆ డబ్బు కట్టని వారి ఇల్లు కూల్చివేస్తాము అని తహశీల్దారు బృందం మండలం మొత్తం తిరిగి హెచ్చరికలు చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ఇంద్రన్న కాలనీలోని సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్‌కు ఆయనకు వున్న 120 గజాల స్థలం జీవో నెంబర్ 59 ప్రకారం అప్లై చేసుకోన్నారు. అతనికి అధిక మొత్తం గరిష్ఠంగా రూ.15,75000 రావడం వల్ల అతను ఇంత రేటు ఏ విధంగా వచ్చింద ంటూ డబ్బు కట్టలేదు. అందుకని శుక్రవారం రెవెన్యూ అధికారులు వారి బృందం దాదాపు పది మంది వచ్చి అతను ఇంటి గేటు, గోడను కులగోటి వెళ్ళారు. శ్రీనివాస్ గత 15 సం,,రలుగా ఆ ఇంట్లో వుంటున్నారు. అతను ఇంటి పన్ను కడుతున్నాడు. వాటర్ బిల్లు కడుతున్నాడు. కరెంటు బిల్లులు గత 15 సం॥ రాలుగా కడుతున్నాడు. అతనికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్ట వున్నది అన్నాడు. దాని పై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. కానీ అవి ఏవి చెల్లవు, ఎట్టి పరిస్థితుల్లో చెల్లించాల్సిందేనని మండలం మొత్తం తిరిగి హెచ్చరికలు జారి చేస్తున్నారు.

రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేకే మా మద్దతు



బడి మజీద్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోనిలో షాపూర్ నగర్‌లో గల బడి మజీద్ (జమ మజీద్ మొహమ్మదీయ) కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కె.పి వివేకానంద్‌ని ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యేకి అభినందనలు తెలియచేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కుల మతాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ఇప్పటికే ఎన్నో పథకాలను అమలు చేస్తూ మైనారిటీల్లోని పేదరికాన్ని, వెనుకబాటును తొలగించేందుకు కృషి కొనసాగిస్తుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో మన కె.పి వివేకానంద్‌ని బారి మెజారిటీతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని కేసీఆర్‌కి బహుమతిగా ఇస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మైనారిటీ డివిజన్ అధ్యక్షులు ఎం.డి మొయిజ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మఖ్సూద్ అలీ, ఫిరోజ్, ప్రభుదాస్, మునీర్, అఖిల్, సాజిద్, మజీద్ కమిటీ చీఫ్ అడ్వైసర్ మహమ్మద్ నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో ఘనంగా శ్రావణ మాసం పూజలు



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని త్రిమూర్తుల అమ్మవారి ఆలయాలలో శుక్రవారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలానగర్, ఫతేనగర్‌లోగల జవహర్ కాలనీలో గల కనకదుర్గ, సీతలాదేవి, కాళికా దేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ ఆలయ కమిటి వారి ఆద్వర్యంలో పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు ప్రత్యేక అలంకరణ, పసుపు బొట్టు, అమ్మవారి గాజుల పంపిణీ, కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యల్లో పాల్గొన్నారు.

అధికారుల, పాలకులకు పారిశుధ్య సమస్య పట్టదా..?



త్వరితగతిన పనులు పూర్తిచేసి స్థానిక నివాసితులకు మెరుగైన వాతావరణాన్ని కల్పించాలి : స్థానికులు

నవతెలంగాణ-సంతోష్ నగర్

మాలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ సైదాబాద్ కాలనీ పరిధిలోని మసీద్- ఈ- క్యూబా వద్ద పారిశుధ్యం అధ్వానంగా మారింది. నిత్యం అంతర్గత అక్కడక్కడ రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తూ పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని డివిజన్ పురపాలక రాష్ట్ర ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తుంటే మరో పక్క డివిజన్‌ల పరిధిలో అందుకు భిన్నంగా మురుగు, చెత్త రహదారులపై దర్శనమిస్తున్నాయి. మురుగు ప్రవాహం వల్ల దోమలకు ఆవాసాలుగా మారి ప్రజలు వ్యాధుల బారినపడే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ లేక డ్రయినేజీలోని పూడికను పారిశుధ్య సిబ్బంది సరైన సమయంలో తొలగించంకపోవడంతో మురుగు నీరు రోడ్డు పైకి చేరి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు, పారిశుధ్య సమస్యకు పరిష్కరం కోరుతున్నారు. దుర్గంధంతో స్థానిక ప్రజల ఇబ్బందులు... మ్యాన్ హోల్‌లలో చెత్తా , చెదారం సకాలంలో తొలగించకపోవడం వల్ల తరచూ మురుగు లీకై రోడ్డుపై అధికంగా ప్రవహిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. వ్యర్థాలను తీసి రోడ్డుపై కుప్పలుగా వేసి తొలగించక పోవడంతో దుర్వాసన వెదజల్లడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీసిన సిల్ట్‌ను వెంటనే తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డివిజన్లలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు.. స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. తూతూమంత్రంగా ఫాగింగ్.. దోమల నివారణకు బస్తీలు, కాలనీలలో ఫాగింగ్ నిర్వహించడంలో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తూతూమంత్రంగా ఫాగింగ్ చేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమల నివారణకు ప్రభుత్వం రసాయ నాలకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తుంటే సిబ్బంది. నిర్లక్ష్యం కారణంగా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి కాలనీలో ఎక్కడైతే చెట్లు ఉన్నాయి ఎక్కడైతే గడ్డి పెరిగింది అక్కడ ఓ 10 నిమిషాలు ఆగి ఫాగింగ్ చేస్తే బాగుంటుందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఫాగింగ్ నిర్వహణ సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

ఇంజినీరింగ్, డిగ్రీ కాలేజీల్లో ఓటు హక్కుపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వీప్ అవగాహనలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అన్ని అస్సెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో ఓటు హక్కుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 ఏండ్లు నిండిన విద్యార్థిని, విద్యార్థులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలని ఎలక్షన్స్ సూపర్వైజర్లు, రీసోర్స్ పర్సన్లు, బూత్ లెవల్ ఆఫీసర్లు విద్యార్థులకు సూచించారు. ఓటు హక్కు పొందిన వారందరూ వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఫారం-6 కొత్త ఓటు నమోదు కోసం, ఫామ్ -7 ఓటర్ల జాబితా నుంచి తీసివేయట కోసం, ఫామ్ 8 ఓటర్ జాబితాలో మార్పుల కోసం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్స్ సూపర్వైజర్లు, రీసోర్స్ పర్సన్లు, బూత్ లెవల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

మారేడుపల్లిలోని 'బ్రహ్మకుమారీస్ వరల్డ్ స్పిరిచ్యువల్ ఆర్గనైజేషన్' ఆధ్యంలో గీతాంజలి స్కూల్ గ్రేడ్-2 పిల్లలకు, ఏసీపీ జీ.శంకర్‌రాజుతోపాటు ట్రాఫిక్ సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 110మంది పాల్గొన్నారని ఏసీపీ తెలిపారు.

నవతెలంగాణ-కల్చరల్





సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి శ్రావణమాసం మూడవ శుక్రవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్థానిక మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అమ్మవారికి సాక సమర్పణ చేశారు. పూజ కార్యక్రమంలో మహిళలు కూడా పాల్గొని అమ్మవారికి సాక సమర్పించారు. -నవతెలంగాణ-బేగంపేట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శనివారం | సెప్టెంబర్ 02, 2023 | www.navatelangana.com

మహిళలకు పసుపు కుంకుమ చీరలు పంపిణీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్ని డివిజన్ల మహిళలకు, శ్రావణ శుక్రవారం సందర్భంగా బీజేపీ నాయకురాలు జూటూరి కీర్తి రెడ్డి, యూసఫ్‌గూడా లోని మహా బూబ్‌ఫంక్షన్ హాల్‌లో సుమారు 2000 మందికి పసుపు కుంకుమ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవి పూజ నిర్వహించి, ప్రతి మహిళ సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని, ఈ సంవత్సరం కూడా మహిళలతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు డివిజన్ల మహిళలు డివిజన్ ఇన్‌చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధి చేయడమే లక్ష్యం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రజా అవసరాలకు అనుగుణంగా సనత్‌నగర్ డివిజన్ అభివృద్ధి చేయడంలో ముందుకు వెళ్తామని, అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని, రాష్ట్ర సినిమా ఆటోగ్రఫీ, పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సనత్‌నగర్ డివిజన్‌లో వలు అభివృద్ధి కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని డివిజన్ అభివృద్ధి, ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సనత్‌నగర్‌లో ఉన్న నెహ్రూ పార్కును మంత్రి సందర్శించి మాట్లాడుతూ, సనత్‌నగర్ డివిజన్ ఆదర్శ డివిజన్‌గా దిద్దుతున్నట్లు, ముఖ్యంగా పార్కుల అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. నెహ్రూపార్కులో దివంగత ప్రధానమంత్రి నెహ్రూ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా డివిజన్ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

త్వరలోనే పార్క్‌లో నెహ్రూ విగ్రహం ఏర్పాటు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ • సనత్‌నగర్ డివిజన్‌లో రూ.81 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ-బేగంపేట్

ప్రజల అవసరాలు, ఇబ్బందులను గుర్తించి ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం సనత్‌నగర్ డివిజన్ లో 81 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా బస్టాండ్ సమీపంలోని ఎస్‌ఆర్‌టీలో 49.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న డ్రయినేజీ లైన్, స్వామీ టాకీస్ వద్ద 32 లక్షల వ్యయంతో చేపట్టనున్న వాటర్ లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన నెహ్రూ పార్క్‌లో పర్యటించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వార్డు ఆఫీస్‌ను సందర్శించి వస్తున్న ఫిర్యాదులు, పరిష్కరానికి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి పనులను కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే నెహ్రూ పార్క్‌లో నెహ్రూ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్క్‌లో సీసీ కెమెరాలు, లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి, జోనల్ కమిషనర్ వెంకటేష్, ఈఈ ఇందిర, వాటర్ వర్క్స్ జీఎం హరి శంకర్, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ కమిటీ మెంబర్‌గా విజయవర్ధన్ నాయుడు



నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కమిటీ మెంబర్ రాంగోపాల్‌పేట్ డివిజన్ సికింద్రాబాద్ సింధికాలనీకి చెందిన సీనియర్ నాయ కులు కల్లూరి విజయవర్ధన్ నాయుడు నియమితులయ్యారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీసీ డిక్లరేషన్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ ప్రకటించిన పేర్లలో విజయవర్ధన్ నాయుడికి సనత్ నగర్ నియోజకవర్గం నుంచి స్థానం లభించింది. తనకు కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కమిటీ మెంబర్‌గా అవకాశం కల్పించినందుకు ఆయన రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం గాంధీభవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ కలిశారు.

డా.జహీదా బేగాన్ని వరించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్



నవతెలంగాణ-ఓయూ

హయత్‌నగర్‌కు చెందిన డా.జహీదా బేగం అందించిన విశిష్ట సేవలకు గాను ఆమెకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్‌రికార్డ్ లో అరుదైన గౌరవం లభించింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగాధికారిణిగా తన వృత్తిని కొనసాగిస్తూనే ఎన్.ఎస్.ఎస్ అధికారినిగా రాచకొండ కమిషనరేట్ మార్గదర్శక్‌గా కొనసాగుతూనే మరోపక్క సామాజిక సేవా కార్యక్రమాలు అందించినందుకుగాను ఆమెను గిన్నిస్ బుక్‌ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో అరుదైన చోటు లభించింది. ప్రపంచ అతిపెద్ద గ్రంథంలో ఎడిటర్ గా 200 ఆర్టికల్స్ షీఫర్‌హర్ సెల్ఫ్ పుస్తక రచయితగా ప్రపంచ అతిపెద్ద గ్రంథంలో డా. జహీదాబేగం భాగస్వాములయ్యారు. అందుకుగాను ఆగస్టు 28న చెన్నైలోని హెూటల్ తురియాలో నిర్వహించిన కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నిర్వాహకుల చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసా పత్రం, గిన్నిస్ రికార్డు అధికారిక సర్టిఫికెట్ అందుకున్నారు. డా.జహీదా బేగం అందరి మహిళలందరికి ఆదర్శప్రాయంగా నిలవాలని కోరుతున్నారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించడం దేశానికి తమ యూనివర్సిటీకి గర్వకారణమని ఉస్మానియా వీసీ ప్రొ.రవీందర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సవిన్ సోడాలు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

వర్సిటీ సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఏ ఆవిర్భావం

- అధ్యక్షుడిగా ప్రొ.గడ్డం మల్లేశం




నవతెలంగాణ-ఓయూ

వర్సిటీ సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఏ ఆవిర్భావించిందని ప్రొ.గడ్డం మల్లేశం అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ నూతన ఎన్నిక జరిగింది. అధ్యక్షుడుగా ప్రొ.జి. మల్లేశంను, ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శులుగా ప్రొ.సి.హెచ్.శ్రీనివాస్, ముఖ్య సలహాదారుగా ప్రొ.మల్లి కార్జున్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లోని సమస్యలకు సంబంధించి సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో సందర్భంగా ఈ మేరకు నిర్ణయం తీసుకుని, ఇందుకోసం తెలంగాణ స్టేట్ యూని వర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ టీఎస్‌యూటీఏ పేరిట కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, దాదాపు రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాల నుంచి అధ్యాపక ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో విశ్వవిద్యాలయాలకు రావాల్సిన బ్లాక్ గ్రాంట్లు, ఖాళీల నియామకాలు, పదవీ విరమణ కాలం పెంపు ప్రయోజనాలు తదితర అంశాలపై ఈ సమావేశాలు లోతుగా చర్చించారు. ఈ విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని కొత్తగా ఎన్నికైన టీఎస్‌యూటీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుతెలిపారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఏ ఉపాధ్యక్షులుగా డా. బి.విద్యాసాగర్(అగ్రి కల్చర్ యూనివర్సిటీ), ప్రొ గుంటి రవీందర్ (డా.అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీ), డా.వన జాఉదయ్ (తెలుగుయూనివర్సిటీ),డా.పున్నయ్య (టీయూ), డా.చలమళ్ల వెంక టేశ్వర్లు (ఓయూ) డా.హరి కాంత్ (యస్‌యు), డా.శ్రీపతి రావు(పీయూ)లు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో అధ్యాపకులు, యూనివర్సిటీ ఎదుర్కొం టున్నా సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడిగా ముందుకెళ్దామన్నారు.

జీవో నెంబర్ 46 రద్దు చేయాలని

కానిస్టేబుల్ అభ్యర్థుల ఆందోళన





నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రాష్ట్ర డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రికత్త నెలకొంది. కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన గ్రామీణ జిల్లాల నిరుద్యోగ జేఏసీకి చెందిన యువకులను పోలీసులు. అడ్డుకుని అరెస్ట్ చేశారు. జీవో నెంబర్ 46 రద్దు చేయాలని కానిస్టేబుల్ అభ్యర్థులు అసెంబ్లీ ముందు నుంచి రాష్ట్ర డీజీపీ కార్యాలయానికి పరుగులు తీసిన కానిస్టేబుల్ అభ్యర్థులను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, అభ్యర్థులకు మధ్య వాగ్వివాదం జరిగింది. జీవో 46 కారణంగా గ్రామీణ ప్రాంతానికి చెందిన కానిస్టేబుల్ అభ్యర్థులు ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో46 కారణంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిష నరేట్ పరిధిలో 56 శాతం పోస్టులు భర్తీ చేస్తున్నారు. మిగిలిన జిల్లాలకు 44 శాతం మాత్రమే కేటాయిస్తున్నారని అభ్యర్థులు ఫ్ల కార్డులు పట్టుకొని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 46 నుండి టీఎస్ ఎస్‌పీ కానిస్టేబుల్ అభ్యర్థులకు మినహాయింపు ఇవ్వా లని డిమాండ్ చేశారు. 2016, 2018 నియామకాల మాదిరిగానే 2022 ఉద్యోగ ప్రకటనను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నోటిఫికేషన్లలో టీఎస్‌ఎస్పీ పోస్టులను రాష్ట్రవ్యాప్తంగా ఓపెన్ కేటగిరి కింద నియామకం జరిగేవని, ప్రస్తుతం దీనికి విరుద్ధంగా జీవో నెంబర్ 46 మారిందని, దీనివలన పెద్ద ఎత్తున మెరిట్ అభ్యర్థులు నష్టపోతున్నారని వాపోయారు.

బస్తీలో కార్పొరేటర్ సామల హేమ పర్యటన



నవతెలంగాణ-ఓయూ

బీదలబస్తీ, సీతాఫల్ మండిలో కార్పొరేటర్ సామల హేమ శుక్రవారం పర్యటించి బస్తి వాసులతో ముచ్చటించారు. వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, గృహ లక్ష్మి పథకానికి అర్హులైన వారి దరఖాస్తు చేసుకోవా లని కోరారు. ప్రభుత్వ పేదల కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, గడ్డం ప్రసాద్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతకు రాఖీలు కట్టిన ఆడపడుచులు



నవతెలంగాణ-ఓయూ

రాఖీ పండుగ సంద ర్భంగా గురువారం సికిం ద్రాబాద్ నియోజక వర్గంలో ఉండే ఆడపడు చులం దరూ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణికు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో నేతలు, మహిళా మోర్చా సికింద్రాబాద్ నియో జకవర్గ ప్రజలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ప్రకాశ్‌రావు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి శుక్రవారం శ్రీకారం చుట్టు ంది. కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయ కులు ప్రకా ష్ గౌడ్ మెట్టుగూడ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసు కున్నారు. నోముల ప్రకాష్ మాట్లాడుతూ ఈసారి సికింద్రాబాద్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీ ముందు అడుగులు వేస్తుందని, అమరుల ఆకాంక్షను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. పలువురు స్థానికులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.రవిచంద్ర కుమార్, అమర్, లింగం,పృథ్విరాజ్, సాయన్న, అరుణ్, భారతి, రాజ్యలక్ష్మి ఆనంద్, రవి ,నందు, బీర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు సైకిళ్ల పంపిణీ



నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచిత పథకాలను పేద ప్రజలకు అమలు చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం బన్సిలాల్‌పేట్ డివిజన్‌లోని సైకిలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈసారి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, పేదవారి బతుకు వెలుగు నింపడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన అన్నారు. బీఆర్.స్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేరిట ప్రజలను మభ్యపెడుతున్నారని, డివిజన్‌లో అనేక సమస్యలు కొట్టు మిట్టాడుతున్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారికి ఈసారి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్, ఈశ్వర్, జాన్ (వినయ్) బైసైకిల్, సి.బాబు, మధు, మనిమల, కేకే, కమల్ రాజ్, సి.వి.మధు, కవిత, సునీత సునీత, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో

ప్రజాస్వామ్య విధ్వంసం



- ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ ఉద్యమ కాలంలో విభిన్న ప్రజా జాయింట్ యాక్షన్ కమిటీలు ఏర్పడి తెలంగాణ ఉద్యమానికి మంచి ఊపునిచ్చాయని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ పీపుల్స్ జాయంట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) ఆవిర్భవించింది. ప్రొఫెసర్ హరగోపాల్ కన్వీనర్‌గా 50 మంది ప్రజాపక్ష కార్యకర్తలతో ఈ కమిటీ ఏర్పాటైంది. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో ఉన్న ప్రజా జాయింట్ యాక్షన్ కమిటీలు నిద్రావస్థలోకి జారుకున్న వేళ ప్రభుత్వంలోని పాలకులు తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని, వాక్ స్వాతంత్ర్యాన్ని, ప్రజా విలువలను కాలరాసి విధ్వంసం చేశారని అన్నారు. ఒక విధంగా తెలంగాణలో ఫాసిస్టు పాలన సాగుతుందా అనే అనుమానం ప్రజలలో మొదలైందన్నారు. కాబట్టి దాదాపు 40 సంస్థల భాగస్వామ్యంతో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సంస్థలు ఈ జేఏసీలో పాలు పంచుకోనున్నాయని చెప్పారు. వచ్చిన తెలంగాణను, వనరులను, ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం పౌర సమాజానికి ఉందన్నారు. రానున్న రోజులలో అన్యాయాన్ని ప్రశ్నించే దిశగా పౌరులు గొంతెత్తే అవసరం ఎదురవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు తెలంగాణ సోషల్ మీడియా ఫోరం అధ్యక్షులు కరుణాకర్ దేశాయి, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంబాటి నాగయ్య, రైతు ఉద్యమ ప్రొఫెసర్ వినయ్ బాబు, ప్రొఫెసర్ సమున్నత, మైనా శ్రీనివాస్, కె.సజయ, సలీం పాషా, అంబటి నాగయ్య, కన్నెగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో సేవ చేయాలి : షేక్ ఆరిఫ్




నవతెలంగాణ-బంజారాహిల్స్

మానవతా దృక్పథంతో ఆలోచించి ఆపదలో ఉన్న కార్యకర్తలకు సేవలు అందించాలని తెలంగాణ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ పేర్కొన్నారు. శుక్రవారం ఖైరతాబాద్ నియోజవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ బసవతారక నగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆటో సలీం తెలుగుదేశం పార్టీలో 20 సంవత్సరాల నుంచి పార్టీ కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీకి సేవ చేశారని, ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నదని తెలుసుకొని తక్షణసాయంగా రూ.25 వేల నగదును షేక్‌ఆరిఫ్ అందజేశారు.

ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను ఆదేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కంటెస్టర్ కార్పొరేటర్ ఎం.నర్సింలు, బి.మల్లేష్, ఏ.గోవిందు, ఆటో సలీం, జావేద్ షేక్ సలీం, శ్రీనివాసులు, నాగరాజు, రవి, వెంకటేష్ తదితరాలు పాల్గొన్నారు.

రూ. 566 మిలియన్ల ఆర్డర్ పొందిన గోధాక్యాబ్‌కాన్ సంస్థ



నవతెలంగాణ-బేగంపేట్

బేగంపేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,ఎలక్ట్రికల్ సెక్టార్‌లో వేగంగా ఎదుగుతూ ఓవర్సీస్ మెటల్ అండ్ అల్లాయ్స్ ప్రయివేట్ లిమిటెడ్ నుండి రూ. 566 మిలియన్లు ఆర్డర్ పొందామని గోధాక్యాబ్‌కాన్ అండ్ ఇన్సులేషన్ లిమిటెడ్ కంపెనీ పేర్కొంది. గోధాక్యాబ్‌కాన్ అండ్ ఇన్సులేషన్ లిమిటెడ్‌లో అద్భుతమైన అభివృద్ధిని పంచుకోవడం పట్ల మేము సంతోషిస్తున్నామని, ఓవర్సీస్ మెటల్ అండ్ అల్లాయ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. తమ ప్రాజెక్ట్ కోసం విశ్వసనీయ భాగస్వామిగా గోధాక్యాబ్ కాన్ అండ్ ఇన్సులేషన్ లిమిటెడ్ ని ఎంచుకున్నందుకు లిమిటెడ్ తరపున మేము విజయవం తమైన సహకారం కోసం ఎదురుచూస్తున్నామని,అత్యధిక నాణ్యతతో కూడిన మెటీరియల్‌లను అందజేయడం, వారి అంచనాలను అందుకోవడం, అధిగమించడం కోసం మేము ఎదురుచూస్తున్నామని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.

నాన్‌లోకల్ వారికి సీటు కేటాయిస్తే సహించం : నీరుడు కృష్ణ



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లో డివిజన్ పరిధిలో బయట వాళ్ల పెత్తనం చేస్తే సహి ంచేది లేదని, సికింద్రా బాద్ అసెంబ్లీ నియోజక వర్గం అన్ని రాజకీయ పార్టీలు కూడా లోకల్ అభ్యర్థులకే టికెట్ కేటా యించాలని దళిత సంఘర్షణ సమితి డిమాండ్ చేసింది. కృష్ణ మాట్లాడుతూ లోకల్ వాళ్లకు టికెట్ ఇస్తే తప్పకుండా గెలిపించుకుం టామని, బయటవాళ్ళని నిలబెడితే మేము ఊరుకునేది లేదన్నారు. నాన్‌లోకల్ వారిని తీసుకు వచ్చి ఇక్కడ ప్రజలను స్థానికులను ఇబ్బందులకు గురిచేయద్దని వారు అన్నారు.

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం భగత్ సింగ్ నగర్ యాప్రల్‌లో 41 ఏండ్ల సబ్బానీ ప్రభు ఉంటున్నాడు. 12 ఏండ్ల క్రితం ప్రభుకు ఉమాతో వివాహమైంది. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. 4 సంవత్సరాల క్రితం ప్రభు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో అతని భార్య పిల్లలను ఒంటరిగా వదిలి తల్లి ఇంటికి వెళ్లింది. రెండేండ్ల నుంచి యాప్రాల్‌లో తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటున్నాడు. గత నెల 24న తెల్లవారుజామున ఎవరితో చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రభు ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదు. గతంలో కూడా ఇంటి నుంచి వెళ్లి 2-3 రోజుల తర్వాత తిరిగి వచ్చాడు కానీ ఈసారి ఇంటికి తిరిగి రాలేదు. సబ్బని కోసం సమీప ప్రదేశాలలో బంధువుల ఇండ్ల లో వెతికినా ఆచూకీ లభించలేదు. సబ్బని బావ ఆకునూరు ప్రకాష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మేడిపల్లి ఎస్‌హెచ్‌ఓ సీపీ కార్యాలయానికి అటాచ్

- అమల్లోకి వచ్చిన ఉత్తర్వులు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ వో జీ గోవర్ధన గిరిని సీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ శుక్రవారం నాడు సీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం మేడిపల్లి డీఐగా పని చేస్తున్న ఎస్.రాముకు తాత్కాలిక ఎస్ హెచ్ వో గా బాధ్యతలు అప్పగించారు. గోవర్ధన గిరి బదిలీ వెనుక ల్యాండ్ సెటిల్మెంట్లే ప్రధాన కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అంగన్వాడీ టీచర్స్‌ను, హెల్పర్స్‌ను పర్మినెంట్ చేయాలి

- అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ నగర నాయకులు టి.మహేందర్ డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్వాడీ టీచర్స్‌ను, హెల్పర్స్‌ను పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ నగర నాయకులు టి.మహేందర్ డిమాండ్ చేశారు. వారికి రూ.26వేల వేతనాలు చెల్లించాలన్నారు. డిమాండ్ల సాధనకు సెప్టెంబర్ 11 నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ అదనపు కలెక్టర్ మధుసూధన్‌కు సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పనిచేస్తున్నారని తెలిపారు. గత 40 సంవత్సరాలకు పైగా అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న టీచర్స్,హెల్పర్స్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. సంబంధం లేని పనులు చేయిస్తూ, పని భారాన్ని మరింత పెంచారని తెలిపారు. కూడా అప్పగిస్తున్నదని అన్నారు. కనీస వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఫ్‌తోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని పలు సార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, కర్ణాటక రాష్ట్రాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో సుప్రీం కోర్టు చెప్పినట్టు గ్రాట్యుటీ చట్టం అమలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పది రోజుల క్రితం అంగన్వాడీ యునియన్లతో జరిగిన సమావేశంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా ప్రకటనలను చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ పేరుని టీచర్‌గా మార్పు చేసినా అంగన్‌వాడీల జీవితాల్లో ఏలాంటి మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సెప్టెంబర్ 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని ఆయన హెచ్చరించారు.

అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



నవతెలంగాణ-తుర్కయంజాల్

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కోరారు. శుక్రవారం రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేడు, రేపు పురపాలక సంఘం పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ప్రచార దినాలుగా ప్రకటించారని, ప్రతీ పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవల్ అధికారులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్ల జాబితాలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారని పేర్కొన్నారు. అక్టోబర్ 01.2023 లోపు 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగిరింత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 31వ డివిజన్ శ్రీ సాయి బాలాజీ హెూమ్స్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీమా వారోత్సవాలు



నవతెలంగాణ - ఎల్బీనగర్

బ్రాంచ్ మేనేజర్ స్టాఫ్ అండ్ ఏజెంట్లు ఆధ్వర్యంలో దిల్ సుఖ్ నగర్ ఎల్ఐసీ సిటీ బ్రాంచ్ 22వ కార్యాలయంలో శుక్రవారం 67వ ఇన్సూరెన్స్ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐడీబీఐ డీజీమ్ మురళీధర్ హాజరై మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 9000000 పాలసీలతో వెయ్యి కోట్లు నాన్ సింగిల్ ప్రీమియంతో సౌత్ సెంట్రల్ జోన్ ఆల్ ఇండియాలో ముందు ఉన్నందుకు చాలా గర్వపడుతున్నట్లు తెలిపారు. మన ఎల్ఐసీ దగ్గర పాలసీలు ఒక చిన్న దేశం జనాభాకు సరిపోతుందని బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ యూనియన్ గజానంద్, శోభ, విద్యావతి శాఖ సిబ్బంది, ఏజెంట్స్ యూనియన్ లియాఫీ వినాయకులు, కృష్ణారావు, రామస్వామి, సుబ్బారావు, రామ్మోహన్రావు, మల్లేష్, శ్యామయ్య, సుదర్శన్, రాంబాబు, లియాఫీ ప్రెస్ పబ్లిసిటీ చైర్మన్ జన్నేపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పదవీ విరమణ వేడుకలు

నవతెలంగాణ- సంతోష్ నగర్

హైదరాబాద్‌లో జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ సంస్థల్లో 32 సంవత్సరాలు డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా విశిష్ట సేవలందించిన సిటీ బ్రాంచ్ 18 ముషీరాబాద్ నుండి టి.ఎం.ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌బిఎమ్ హరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు హైదరాబాద్ డివిజన్ ఎస్‌డిఎమ్ రాజీవ్ విశ్వాస్, హైదరాబాద్ డివిజన్ ఎమ్.ఎమ్, ఎం.వి రమణ, పిఠాపురం బి.ఎమ్ రాము చౌహన్, ఏ.డీ.ఎమ్ బి. మేటిల్డ, టీం 85 26 4 ఏజెంట్లు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కు మెమొంటో అందజేస్తూ..పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలు విభాగాల స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

మేరా మిట్టి - మేరా దేశ్ కార్యక్రమం



నవతెలంగాణ - హస్తినాపురం

ఆజాదికా అమృత్ మహెూత్సవ్ ముగింపు ఉత్సవాలలో భాగంగా బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం హస్తినాపురం సెంట్రల్ రామాలయం వద్ద మేరా మిట్టి - మేరా దేశ్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి గ్రామం, ఇంటి నుండి కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా మట్టిని సేకరించి..ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మాణంలో ఉపయోగిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, జీవన్ రెడ్డి, శిరీష, భాస్కర్ రెడ్డి, రాఘవేంద్ర యాదవ్ శేఖర్ గౌడ్, సుశీల రెడ్డి, శ్రీనివాస్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

అమృత కలశంతో
మట్టి, బియ్యం సేకరణ



నవతెలంగాణ-వనస్థలిపురం

ఆజాదికా అమృత్ మహెూత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా మేరా మిట్టి - మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వనస్థలిపురం డివిజన్ శ్రీనివాసపురం కాలనీ సాయిబాబా దేవాలయంలో కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అమృత కలశంతో మట్టి, బియ్యపు గింజలను సేకరించారు. ఈ కార్యక్రమంలో నూతి శ్రీనివాస్, కొత్త రవీందర్ గౌడ్, అంజాన్ కుమార్ గౌడ్, లక్ష్మణ్, ఆలయ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంప్రదాయాలు, పండగలు ఔన్నత్యానికి ప్రతీక

- మల్ రెడ్డి రాంరెడ్డి
- ఎల్బీనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు



నవతెలంగాణ -ఎల్‌బీనగర్

సోదర, సోదరీ మణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ మహిళా నాయకురాళ్లు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి కి రాఖీ కట్టారు. రాఖీ పండుగను పురస్కరించుకొని చైతన్య పురిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాగోల్ డివిజన్ అధ్యక్షురాలు ఎర్రవెల్లి మంజుల రెడ్డి, వనస్థలిపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఎర్ర భాను, చంపాపేట డివిజన్ నుండి యాదమ్మ అనిత, మాధవి, సరిత, సుజాత, అలివేలు, భాగ్యలక్ష్మి, ప్యారి తదితరులు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ పండగ సందర్భంగా రాఖీ కట్టిన ప్రతి సోదరీమణికి రాంరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. తనను ఆదరించి ఇంత ప్రేమను పంచుతున్న సోదరీమణులకు ఎలాంటి కష్టం వచ్చినా సొంత అన్నయ్యలా తోడుంటానని రాంరెడ్డి వారికి భరోసా ఇచ్చారు.

మహారాజశ్రీ గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు: భువనగిరి
O.S No. 388 OF 2021

Between:-
తూపల్లి సుబ్బిరామిరెడ్డి .....వాది
మరియు
నేదునూరి లక్ష్మారెడ్డి మరియు 5గురు .....ప్రతివాదులు

నోటీసు

పొరిక ప్రదీప్ నాయక్ తండ్రి: ప్రహ్లాద్, వయస్సు: 41 సంవత్సరములు, VII అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి: సిటీ సివిల్ కోర్టు: హైద్రాబాద్
.....రెస్పాండెంట్ -ప్రతివాది నెం6

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన వాది గారు ప్రతివాదలపై "ఇంజక్షన్ దావ" వేసినారు. అట్టి దావాలో పైన తెలిపిన ప్రతివాది నెం6 గారికి గౌరవ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు జారి చేసిన తామీలు కాలేదు. అట్టికేసు ప్రతివాది నెం6 యొక్క హాజరు గురించి తేది: **13-09-2023 రోజున వాయిదా కలదు.** కావున పైన తెలిపిన ప్రతివాది నెం6 గారు తేది: 13-09-2023 రోజున ఉదయము 10:30 నిమిషములకు స్వయంగా గాని లేదా వారి యొక్క అడ్వకేట్ ద్వారా కాని హాజరు కాగలరు. ఒకవేళ హాజరు కాని పక్షమున కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో//
ఇట్లు
సిహెచ్. నరేంద్రప్రసాద్,
పాశం. శ్రీధర్,
ఐరేని. కిష్టయ్య,
యస్. మహేందర్,
అడ్వకేట్స్, భువనగిరి
సెల్: 9247121003

మహారాజశ్రీ గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు: భువనగిరి
O.S No. 325 OF 2021

Between:-
నల్లాల కవిత .....వాది
మరియు
మోర సత్తిరెడ్డి మరియు ఒకరు .....ప్రతివాదులు

నోటీసు

మోర రాజిరెడ్డి తండ్రి: సత్తిరెడ్డి వయస్సు: 41 సం॥ వృత్తి: వ్యాపారం, నివాసం: ప్లాట్ నెం.36, వివేకనందనగర్, మేడిపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా.
.....రెస్పాండెంట్ -ప్రతివాది నెం2

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన వాది గారు ప్రతివాదలపై ఉమ్మడి కుటుంబ స్థిరాస్తులపై బాగ పంపిణీ గురించి దావా వేసినారు. అట్టి దావాలో పైన తెలిపిన ప్రతివాది నెం2 గారికి గౌరవ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు జారి చేసిన తామీలు కాలేదు. అట్టి కేసు ప్రతివాది నెం2 యొక్క హాజరు గురించి తేది: **13-09-2023 రోజున వాయిదా కలదు.** కావున పైన తెలిపిన ప్రతివాది నెం2 గారు తేది: 13-09-2023 రోజున ఉదయము 10:30 నిమిషములకు స్వయంగా గాని లేదా వారి యొక్క అడ్వకేట్ ద్వారా కాని హాజరు కాగలరు. ఒకవేళ హాజరు కాని పక్షమున కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో//
ఇట్లు
సిహెచ్. నరేంద్రప్రసాద్,
పాశం. శ్రీధర్,
ఐరేని. కిష్టయ్య,
యస్. మహేందర్,
అడ్వకేట్స్, భువనగిరి
సెల్: 9247121003

CHANGE OF NAME

I, **REBBA SAI MANVIK**, S/o. **REBBA SAI KIRAN KUMAR** & Devarashetty Sri Vaishnavi, residing at Miyapur, Hyderabad, have officially changed my name as **DEVARASHETTY SAI MANVIK** for all legal and practical purposes.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-V ADDL. METROPOTAN MAGISTRATE, MADCHAL MALKAJGIRI DISTRICT, AT L.B.NAGAR
O.S. NO. 330/2023

BETWEEN:-
P.Susheela and others ...Petitioner
AND
1. The Tahsildhar
2. To whom so ever it may Concerned ...Defendants

NOTICE

That the above named Petitioners have filed the above said suit, declare them as legal heirs of Late P.Ashirvadham and owners for his immovable properties the said suit stands posted to **11-09-2023**. If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on the said date at 10.30 a.m. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
K.Syamsunder
Advocate
Cell: 9440350523

IN THE COURT OF THE HON'BLE XXVI MACT CUM ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
M.V.O.P.No. 1669 OF 2018

BETWEEN:
K.Nagaraju ....Petitioner
And
Janki Ram B.V and others ....Respondents

To,
1. The Jnaki Ram B.V S/o B.Venkat Rao, Aged about: major, Occ: Business (owner of the vehicle bearing No. Ap 11 H2079), R/o.H.No. A-113, west & Apartment Mallapur, Medchal, Malkagiri, District, T.S.
(Respondent No.1)
2. CH.Raju S/o Sitha Ramulu Aged Major, Occ: Driver, R/O.H.No.2-47/A, Mazeedpur, Peerlagudum, Hyathnagar R.R.District
(Respondent No.3)

Take notice that the above O.P petitioner had filed for compensation against respondents, the Hon'ble ordered service the notice to respondent No.1 & 3 by way of Paper Publication and the above O.P stand posted to **14.09.2023 at 10:30 am** for your appearance on the said date, the court will be heard and decided against you in your absence.

(By order of the court)
Sd/-
S.JAGADESH KUMAR
(M.Com. L.L.B)
Advocate
#1-8-724/34/2, Nallakunta, Hyderabad-44. Cell:9885694540

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No 556 of 2023

BETWEEN:
Raparthi Laxmi and Others .....Plaintiffs
AND
1. The Tahasildar, Saroor nagar Mandal
2. All Concerned .....Defendants

To,
All Concerned

Please take notice that, the above case is filed by the plaintiffs to declare the Plaintiffs as the legal heir of Late. Sri. Raparthi Anil Kumar, and the same is posted to 20-09-2023 for appearance of who are concerned to above deceased person, and those are directed to appear by personal or through their advocates on 20-09-2023 at 10:30a.m. Before the Hon'ble I Additional Junior Civil Judge, Ranga Reddy District At: L.B.Nagar, otherwise the matter will be decided in your absence.

SUIT SCHEDULE PROPERTY

All that the House No.11-6-271(Old H.No. 11-6-102/1) (PTI No. 1031103516) consisting of Ground and first floors, each floor having plinth area of 489Sq.feet in Ground floor and 489Sq.feet in first floor - total plinth area of 978 Sq. Feet, land admeasuring 103 Sq.yards or 86-11Sq.Mtrs., on Plot No.54 in Survey No.1 part, situated at Saroornagar Village and Revenue Mandal, Ranga Reddy District, Under GHMC L.B.Nagar Circle and Bounded by:
NORTH: Trench
SOUTH: Plot No.53
EAST: Neighbours plot
WEST: 24 feet wide road

"By the order of the court"
J.SWATHI REDDY
Advocate
H.No.10-43/C, New Gaddiannaram Colony Dilsukh nagar, Hyd-060

IN THE COURT OF HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM XII METEROPOLTON MAGISTRARTE, RANGA REDDY COURT AT RAJENDER NAGAR
OS NO 529 OF 2022

BETWEEN:-
BIJARAPU BAHIAH & others ...Plaintiff
And
MRO & All Concerned .... Defendant

PUBLIC NOTICE

The Public in General are hereby from that Bijarapu Bahiah and others filed suit for Declaration of legal heirs On the file of 1st Additional junior civil judge Cum XII Metropolitan magistrate Civil Judge Rajendra Nagar court, vide OS No 529 of 2022, this Hon'ble court order or the paper publication for Respondent NO. 21. e, all concerned on **06-09-2023 at 10:30** Amand that any person or persons interested may appear either in person or through counsel on the above said date in the failure of attending the matter the court may pass further order or orders by setting ex-party

ORDER OF THE COURT
N. RANJTIH KUMAR
ADVOCATE
2-48 Narkuda shamshabad R.R Dist 8247529716

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT:HYDERABAD.
O.S.No. 4760 OF 2022

Between:-
BANK OF BARODA. .....Plaintiff
And
Smt. Pinjra Meena Rani & 2 others. .....Defendants

To
1. Smt. Pinjra Meena Rani W/o Sri. Pinjra Naresh Kumar, Aged about 38 years, Occ: Business, R/o H.No. 14-9-289, Chudi Bazar, Near Darga, Begum Bazar, Hyderabad - 500 012.
2. Sri. Pinjra Naresh Kumar S/o Sri. Pinjra Kishanlal, Aged about 44 years, Occ: Business, R/o H.No. 14-9-289, Chudi Bazar, Near Darga, Begum Bazar, Hyderabad - 500 012.
3. Sri. Konduri Mahesh S/o Sri. Konduri Eshwariah, Aged about 46 Years, Occ: Business, R/o H.No. 16-105/446/1, Venkatreddy Nagar, Near Kanyaka Parameshwari, Ramanthapur, Hyderabad - 500 013.
.....Defendants

Whereas the plaintiff/bank has instituted the Suit against you for Recovery of amount Rs. 4,22,312-04 Ps You hereby summoned to appear in the above case and the same is posted to **20.09.2023** for your appearance. If you fail to appear before this Hon'ble Court at 10.30 AM. Either in person or through Advocate else the matter will be decided in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sri. D. PRAVEEN,
Advocate
#5-3-138, Gosha Mahal, Baradari, Hyderabad - 500 012
Cell: 9848996063.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, NALGONDA DISTRICT AT NALGONDA
O.S.NO. 450 OF 2023

Between:
Smt. Kanala Madhavi & others .....Plaintiffs
AND
The Tahsildar, Nalgonda Mandal, Nalgonda District & another .....Defendants

To
All Concerned .....Defendant No.2

NOTICE

That the above named Plaintiffs filed the above suit for declaration of legal heirs and successors of deceased Kanala Damoder Reddy who died intestate on 16-05-2023 by leaving behind the Plaintiffs as his legal heirs and successors to succeed his estate against you and another before the Hon'ble I Addl. Junior Civil Judge, Nalgonda District at Nalgonda. The above suit was is posted on 01-11-2023 for objections, if any person/s is/are having any objection or claim he/she/they may appear before the Hon'ble I Addl. Junior Civil Judge, Nalgonda District at Nalgonda on **01-11-2023 at 10:30 A.M.** either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of Open House Plot No.215, in Survey No.785, 786 & 787 inside residential Zone, comprising total area as per Plan 200 sq. yards situated at Ward No.1, Block No.5, MIG Houses, Nalgonda Town and District, Telangana State and bounded by: **NORTH**: 30' wide Road, **SOUTH**: Plot No.222, **EAST**: 30' wide Road and **WEST**: Plot No.216

(BY ORDER OF THE COURT)
(M. RAMESH)
(MD. NAZIMUDDIN)
Advocates,
Chamber of Lawyers Collective, R.T.C. Colony Road, L.B.Nagar, Hyderabad
COUNSEL FOR THE PLAINTIFFS
Ph.No.9848272998

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE AT: SANGAREDDY
O.S.NO. 108 OF 2017

Between:
P. Chandra Shekar Reddy .... Plaintiff
AND
Mohammed Giyas Anwar & Others ...... Defendants

NOTICE

To
Mohd. Zakir Hussain S/o. Mohd. Hussain, R/o. H.No. 8-1-398/A/16, IAS colony, Toli Chowki, Golconda, Hyd.

Take notice that the above named Plaintiff filed the suit OS.No.108/2017 on the file of 2 nd Addl.District Judge at Sangareddy, against you and others, and the said case is posted to 12-09-2023 at 10:30 A.M., for your appearance by person or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
D. JAGADISHWAR RAO,
A. BAL REDDY,
Advocates, Sangareddy.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT: RAJENDRANAGAR
O.S.NO. 353 OF 2023

Between:
1. Ainala Shoba, W/o. Late Ainala Rajavardhan Reddy, Aged about 42 years Occ: Housewife,
2. Ainala Vijay Deep Sai Reddy, S/o. Late Ainala Rajavardhan Reddy, Aged about 9 years, Occ: Student,
3. Ainala Jayadeep Sai Reddy, S/o. Late Ainala Rajavardhan Reddy, Aged about 9 years, Occ: Student, All are R/o. H.No. 1-89, Malkaram Village, Shamshabad Mandal, Ranga Reddy District, T.S-501218.
... PLAINTIFFS
AND
The Tahsildar, Rajendranagar ... DEFENDANTS

All concerned

NOTICE

The plaintiff herein had filed the above suit for declaration to declare them as legal heirs of late Ainala Rajavardhan Reddy S/o late A.Narayana Reddy against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to 08-09-2023.

Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.

Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(A.RAVIKANTH REDDY)
ADVOCATE
Opp Rajendranagar Court building, Attapur, Rajendranagar, Ranga Reddy District.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.NO. 654 OF 2023

Between:-
Smt. M. Bharatha Lakshmi & another ....Plaintiffs
AND
The Tahsildar, Hayathnagar Mandal, Ranga Reddy District & another ....Defendants

To
All Concerned ....Defendant No.2

NOTICE

That the above named Plaintiffs filed the above suit for declaration of legal heirs and successors of deceased M.G. Krishna Murthy s/o Narayanaiah who died intestate on 01-05-2005 by leaving behind the Plaintiffs as his legal heirs and successors to succeed his estate against you and another before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar. The above suit was is posted on 22-09-2023 for objections, if any person/s is/are having any objection or claim he/she/they may appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar on **22-09-2023 at 10:30 A.M.** either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of House bearing No.S2-C-94, Municipal House No.6-3-1601/94, Category MIG along with the Land admeasuring 251.19 sq. yards or 210 sq. meters, situated at Sy.No.201, Sahebnagar Kalan, Sachivalaya Nagar, Phase-III, Vanasthalipuram, L.B.Nagar Municipality, Hayathnagar Mandal, Ranga Reddy District, Telangana State and bounded by: **NORTH**: H.No.S2-c-95, **SOUTH**: H.No.S2-C-93, **EAST**: H.No.S2-C-51 and **WEST**: Road

(BY ORDER OF THE COURT)
(M. SHANKARAIAH)
Advocate,
Hayathnagar, R.R. District.
COUNSEL FOR THE PLAINTIFFS
Ph.No.8978757339

నవతెలంగాణ
హైదరాబాద్
శనివారం | సెప్టెంబర్ 02, 2023 | www.navatelangana.com

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెప్టెంబర్-1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా జీపీఎస్ కలదేరా పాఠశాల ఉపాధ్యాయులు లంచ్ విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పీఆర్‌టీయూ నాయకులు మందడి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం జీపీఎస్ కలదేరాలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపినట్లు వారు తెలిపారు.

ఇన్‌స్పెక్టర్ ముత్తుకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రక్షాబంధన్ పురస్కరించుకోని శుక్రవారం బ్రహ్మకుమారీలు స్మిత, వీణలు సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ కె ముత్తు, ఎస్ఐ నరేష్‌లకు రాఖీ కట్టారు. అనంతరం. ఈయన మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు.

మెరుగైన జీవనం అందించగల పార్టీ
ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కటే

- 17న ఆప్ వాలింటీర్ల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అందరికీ ఉచిత విద్యుత్, నీరు, ఉచిత నాణ్యమైన విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం అందించగల పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కటే అని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. దేశంలో "ఆప్ మోడల్" పాలనను చూసి ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల చాలా ఆసక్తిని కలిగి ఉన్నారన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ తన కార్పొరేట్ మిత్రులకు లబ్ధి చేకూర్చేందుకు కోట్లాది రూపాయల రుణాలనుమాఫీ చేసి, కార్పొరేట్ పన్నును తగ్గించి దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని, సామాన్యులకు మాత్రం ఊరట కలిగించలేదన్నారు. బీఆర్ఎస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తూ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పాలనా కొనసాగిస్తూ, లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని తిరోగమనం వైపు నడిపిస్తూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫల మయ్యారని ఆరోపించారు. మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలు చేస్తున్న తప్పిదాలు, వాటి ప్రభావం గురించి ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా బలంగా విస్తరించి ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని, అభ్యర్థుల ఎంపిక కసరత్తు ప్రారంభమైందని, ప్రజల మద్దతు కచ్చితంగా లభిస్తుందని, తెలంగాణలో ఖాతా తెరుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, గ్రామాల్లో ఆప్ శ్రేణులు పాదయాత్రలు, ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. 2023 సెప్టెంబర్ 17న ఆమ్ ఆద్మీ పార్టీ వాలింటీర్ల రాష్ట్ర సదస్సును హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆప్ వాలంటీర్లు అందరు పాల్గొని విజయవంతం చేయాలని దిడ్డి సుధాకర్ కోరారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు భూక్యా శోభన్ బాబు, డా.అన్సారీ, బుర్ర రాములు గౌడ్, డా.హరిచరణ్, డా.పుట్ట పాండు రంగయ్య, డా.సోలమన్ రాజ్, ఎండి.మజీద్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ముషీరాబాద్ జోన్ కార్యదర్శి మద్దెల దశరథ్



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్(సీపీఐఎం) ముషీరాబాద్ జోన్ కార్యదర్శి మద్దెల దశరథ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు నిరుద్యోగం ఉపాధి కుదింపునకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సీపీఐఎం) ముషీరాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో భోలక్పూర్ బడే మజీద్ ముషీరాబాద్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ. దేశంలో బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి అని అన్నారు. ఉద్యోగం లేక నిరుద్యోగుల ఎదురుచూపులు, ఒకవైపు మరోవైపు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కుల మత ఘర్షణలు పెరుగుతున్నాయని, దేశంలో ఒకవైపు పేదలపై భారాలు వేస్తూ, కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తున్న ఈ బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ నిరసనలకు పిలుపునిచ్చింద న్నారు. దేశంలో నిత్యవసర సరుకులు ధరలు హద్దు అదుపు లేకుండా బిజెపి ప్రభుత్వం పెంచుతుంది. బియ్యం ధరలు పప్పుల ధరలు కూరగాయల ధరలు నూనెల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ సామాన్య ప్రజలపై పన్నుల భారం వేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) హైదరాబాద్ కమిటీ సభ్యురాలు ఏ పద్మ. సీపీఐ(ఎం) ముషీరాబాద్ జోన్ కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.ఈ.బాబు, కమిటీ సభ్యులు ఏఏకేపాషా,ప్రవళిక నాయకులు అర్వపల్లి శ్రీరాములు, కృష్ణస్వామి, మోహన్, శేఖర్, ఆంజనేయులు, నరేష్ పాల్గొన్నారు.

పీపుల్స్ ప్లాజాలో కొలువు దీరిన మొక్కలు



నవతెలంగాణ-అంబర్‌పేట

నెక్లెస్‌రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఆరురోజుల పాటు నిర్వహిస్తున్న అల్ ఇండియా హార్టికల్చర్, అగ్రికల్చర్‌షో నగర ప్రజల ను ఆకట్టుకుంటోంది. గురువారం నుంచి నిర్వహిస్తున్న గ్రాండ్ నర్సరీ ప్రదర్శన లో రోబోటిక్ వ్యవసాయం, టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్ వంటి నూతన టెక్నాలజీ ఈ ప్రదర్శన లో ప్రత్యేకంగా ఆకట్టుకుంటు న్నా యి. 150కు పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో నర్సరీ స్టాల్స్ మెడిసినల్ ప్లాంట్స్ కిచెన్, అవుట్ డోర్, ఎక్సోటిక్ టిక్, బల్బ్, సీడ్, సీడ్ లింక్స్ ,ఇండోర్, ఆడినియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవర్స్, ఇంపోర్టెడ్ ప్లాంట్స్ అందు బాటులోఉన్నాయి. డార్జిలింగ్, కోల్‌కతా, ఢిల్లీ,హర్యానా, ముంబయి, బెంగుళూరు,పూణే, షిర్డీ, కడియం,చెన్నైతెలంగాణ, ఆంధ్రాప్రాంతాల నుంచి వచ్చిన ప్లాంట్స్ ప్రదర్శి స్తున్నారు. బోన్సాయ్ వృ క్షాలు, పూలు, పండ్ల మొక్కలు అబ్బుర పరుస్తున్నాయి. నెక్లెస్‌రోడ్‌లో ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు అందుబాటులో ఉంటాయి. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నర్సరీల నుంచి వచ్చిన మొక్కలు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నా యని మేళా ఇన్‌చార్జ్ ఖాలీద్ అహ్మద్ వివరించారు.

తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఏ రాష్ట్రంలో లేవు

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణలో జరుగుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్వాటర్స్ లో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఫోన్లు చేసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ముషీరాబాద్ నియోజకవర్గంలోని 500 మందికి మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ 500 మందికి మేడ్చల్ జిల్లాలోని అహ్మద్ గూడలో కేటాయించడం జరిగిందని, శనివారం ఆ ఇళ్ల ప్రారంభోత్సవానికి తరలివెళ్లనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ స్టేడియం నుంచి 500 మంది లబ్ధిదారులను బస్సుల్లో మేడ్చల్ జిల్లా అహ్మద్ గూడకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 10 వేలకు పైగా దరఖాస్తులు చేసుకున్నారని, కానీ తొలి విడతలో 500 మందికి ఇవ్వనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3 వేల మందికే ఇవ్వనున్న నేపథ్యంలో దరఖాస్తులు చేసుకున్న 10 వేల మందిలో లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. ఇండ్ల కేటాయింపు, పొజిషన్ సర్టిఫికెట్లను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. దేశంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం లాంటి పథకం ఏ రాష్ట్రంలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు ముఠా జై సింహా, ముచ్చకుర్తి ప్రభాకర్, ముషీరాబాద్ నియోజకవర్గ వివిధ డివిజన్ల అధ్యక్షులు శ్యామ్ యాదవ్, నర్సింగ్, రాకేష్ కుమార్, మోజస్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మహ్మద్‌అలీ, పలు డివిజన్ల ప్రధాన కార్యదర్శులు పోతుల శ్రీకాంత్, దామోదర్ రెడ్డి, సురేందర్, ఆకుల అరుణ్ కుమార్, సాయి కృష్ణ, రవి యాదవ్, ఎర్రం శ్రీనివాస్ గుప్త, సాయి చాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

ఆన్‌లైన్ రాండమైజేషన్ ద్వారా లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ- సిటీబ్యూరో

డబుల్ బెడ్ రూమ్ పథకంలో ఆన్‌లైన్ రాండమైజేషన్ ద్వారా లబ్ధిదారులకు ఇండ్ల కేటాయించడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జీహెచ్ఎంసీ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు చెందిన 24 అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి 8 ప్రదేశాలలో రాండమైజేషన్ పద్ధతిలో ఇండ్లను 11700 మంది లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆరుగురు మంత్రులు, శాసన సభ డిప్యూటీ స్పీకర్, నగర మేయర్ హాజరవుతారని తెలిపారు. ఈ రాండ మైజేషన్ కార్యక్రమం సక్రమంగా జరగడానికి ఎన్ఐసీ, జీహెచ్ఎంసీ, కలెక్టర్ ఆఫీస్‌ల నుంచి ఒక్కొక్కరి చొప్పున తీసుకోని ఒక టీంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరు ప్రాధాన్యత నిచ్చి ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూడాలని అన్నారు. ఈ టీం లకు శుక్రవారం ట్రెనింగ్ ఇస్తున్నట్లు, వీరు ఏవైనా సమస్యలుంటే అడిగి తెలుసుకోవాలని, ఈ సాఫ్ట్వేర్‌ని కేంద్ర సంస్థ అయిన ఎన్ఐసీ వారు తయారు చేసారని, ఈ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఇండ్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, డీఆర్‌ఓ వెంకటాచారి పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



- పీఆర్‌టీయూటీఎస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా సీపీఎస్‌ను రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్టియుటిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యూసుఫ్ గూడ ఉన్నతి శిక్షణ కేంద్రంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపింది. పీఆర్‌టీ యూటీఎస్ జిల్లా అధ్యక్షులు బి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నదని, పదవీ విరమణ పొందిన తర్వాత పెన్షన్ ఎంత వస్తుందో తెలియని అయోమయ పరిస్థితులలో ఉద్యోగ,ఉపాధ్యాయులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో సిపిఎస్ ను రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరిస్తామని తీర్మానాన్ని చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. చత్తీస్‌ఘడ్, హిమాచల్ ప్రదేశ్,రాజస్థాన్, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ నాగేశ్వరరావు, సురేష్ కుమార్, సుబ్బారావు, మూర్తి, పవన్ కుమార్, శ్రీధర్ రెడ్డి, మహేష్ పరమేశ్వరమ్మ , ఉమా రాణి, విజయలక్ష్మి, సునీత, నంది నిరాధా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



- ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్

నవ తెలంగాణ-ముషీరాబాద్

ఉద్యోగుల కుటుంబాలకు శాపంగా మారిన చందాతో కూడిన పించన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరి ంచాలని మధ్యంతర భృతి ప్రకటించాలని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో యుఎస్‌పిసి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాకు మద్దతుగా ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ మూర్తి, పిడబ్ల్యు సంధ్య, సామాజిక కార్యకర్త సజయ, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం (బడేచావడి) అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1 కంటే ముందే ఎం పికై ఆలస్యంగా నియామకం చేయబడిన 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు, ఇతర శాఖల ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం జూన్ 30తో తెలంగాణ మొదటి పిఆర్సి గడువు ముగిసినందున, వెంటనే రెండవ పిఆర్సీని నియమించాలన్నారు. 2023 జులై 1వ తేదీ నుండి మధ్యంతర భృతి ఐఆర్ ప్రకటించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కోడ్‌ను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాకు యుయస్‌పిసి స్టీరింగ్ కమి టీ సభ్యులు కె.జంగయ్య, వై. అశోక్ కుమార్, ఎం.సోమయ్య, యు. పోచయ్య, సయ్యద్ షౌకత్‌అలీ, కొమ్ము రమేష్, జాదవ్ వెంకట్రావు, ఎస్. హరికిషన్, జాడి రాజన్న, బి.కొండయ్య, అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ ధర్నాలో టీయస్ సీపీయస్‌టిఈఎ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు దాముక కమలాకర్, చీటి భూపతిరావు, స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, పి.నాగిరెడ్డి, టి.లింగారెడ్డి, డి.సైదులు, పి.రాజయ్య ఎన్.యాదగిరి, 33 జిల్లాల నుండి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు.

పథకాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృ తంగా ప్రజల్లోకి తీసుకువెళ్లా లని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీ య అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాబోయే ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రాముఖ్యతపై బీజేపీ కేంద్ర కార్యాలయంలో నేషనల్ ఎగ్జి క్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లా డుతూ ఓబీసీ పరిధిలోని విశ్వకర్మ సామాజిక వర్గాల కోసం కేంద్ర చేపట్టబోయే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కోరారు. మధ్య సంపద యోజన, దక్ష్ యోజన తదితర పథకాలను ప్రజల్లోకి చేరేలా కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల కోసం బీజేపీ ఎజెండాను ప్రజలకు చేరేలా కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో వీర మద్విరాజ్, ప్యారసాని వెంకటేష్ (ఐటీ,సోషల్ మీడియా తెలంగాణ కన్వీనర్) సతీష్, వెంకట్ జన్నుసత్యనారాయణ పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ - సుల్తాన్ బజార్

రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి గాయాలతో పడిమృతి చెందిన సం ఘటన నాంపల్లి హైదరాబాద్ రైల్వే పోలీ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొరబండ, హైటెక్ సిటీ మధ్యలో రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తిగా యాలతో పడి ఉన్నాడు. ట్రాక్ పై ఏదో రైల్ ప్రమాద వసత్తు డికొనడంతో పడిపో యి గాయాలతో అక్కడే మృతి చెందాడు. అతడి వయస్సు సుమారు 28 నుం డి 32 ఏళ్ల వయస్సు ఉండవచ్చు. ఎవరైన గుర్తించినట్లుగా మిస్సింగ్ కేసు లుంటే ఆయా పోలీస్ స్టేషన ఎస్‌హెచ్‌ఓలు సమాచారం అందించగలని కోరారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న అకౌంటెంట్స్ డీఈఓ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోఠీ డీఎం హెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం (రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ పే వర్తింపజేయాలి) ఇవ్వాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని, 510 జీఓలో విలీనం చేసి, తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వర కు సమ్మె కొనసాగుతుందన్నారు.

ఈ ధర్నా ఏఐటీయూసీ రాష్ట్రఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, బాల సుబ్రహ్మణ్యం, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పురాతన కట్టడాలకు పునర్ వైభవం




- కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పాత బస్తీలో పర్యాటక ప్రసిద్ధి చెందిన పురాతన కట్టడాలకు పునర్ వైభవం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శుక్రవారం కమిషనర్ సీసీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్‌తో కలిసి కమిషనర్ నగరంలో ప్రాచుర్యం పొందిన పలు పురాతన కట్టడాలు చేపట్టబోయే ప్రతిపాదించిన పనులను పరిశీలించారు. ముందుగా కమిషనర్ ధారూర్ షిఫా (ఓల్డ్ ఎంసిహెచ్ ఆఫీస్) సర్దార్ మహ ల్, చార్మినార్ ఓల్డ్ బస్టాండ్ ముర్గి చౌక్, ఖుర్షీద్ ఝా దేవిడి, సాలార్ జంగ్ మ్యూజియం ఎదురుగా ఐకాన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టే స్థలాన్ని పరిశీలించారు. ఒక్కొకటి రూ.30 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ముర్గీ చౌక్ సర్దార్ మహల్ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. చార్మినార్ ఓల్డ్ బస్టాండ్ అభివద్ధికి బీఓటి పద్దతి పై నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖుర్షీద్ ఝు దేవిడి రూ.12 కోట్ల అంచనాతో చేపట్టనున్న పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సాలర్జంగ్ మ్యూజియం వద్ద రెండు వైపుల రూ.40 కోట్ల అంచనా వ్యయంతో ఐకాన్ బ్రిడ్జి చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులి కుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సెక్రటరీ శంకర్ లాల్, సిఇ గురువీర, ఈ ఈ శంకర్, జోనల్ కమిషనర్ వెంకన్నతో పాటు తదితరులున్నారు.




తప్పని నిర్ణయం...!

కొంతమంది తల్లిదండ్రులకు పెండ్లి తర్వాత పిల్లలు తమకు దూరమవుతారన భయం ఎక్కువగా ఉంటుంది. ఇది అబ్బాయిల విషయంలో మరీ ఎక్కువగా ఉంటుంది. కొత్తగా వచ్చిన కోడలు తన కొడుకును తనకు కాకుండా చేస్తుందనే ఆత్మన్యూనతా భావం అత్తగారిలో పెరిగి పోతుంది. ఆ భయంలో కొడుకు సంతోషాన్ని కూడా పట్టించుకోకుండా తమ పెత్తనం చెలాయించాలని చూస్తుంటారు. కొన్ని ఆంక్షలు పెడుతుంటారు. దీని వల్ల కొడుకూ, కోడలు బాధ పడతారనే ఆలోచన కూడా వారికి రాదు. అలాంటి ఓ సమస్య గురించి ఈ వారం ఐద్వా అదాలత్‌లో తెలుసుకుందాం...

నాజీయాకు 23 ఏండ్లు ఉంటాయి. ముగ్గురు అన్నయ్యలు, ఒక తమ్ముడు ఉన్నారు. ఏడాది కిందట తల్లిదండ్రులు ఆమెకు యాసిన్‌తో వివాహం చేశారు. యాసిన్‌కు తండ్రి లేరు. తల్లి అన్న, తమ్ముడు, ఐదుగురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. యాసిన్ వాళ్ళ వదినకు, అమ్మకు పడకపోవడంతో పెండ్లి అయిన నాలుగు నెలలకే వేరు కాపురం పెట్టారు. తమ్ముడు కూడా విడిగా ఉంటున్నాడు.

నాజీయా పెండ్లి చేసుకుని వెళ్ళినపుడు ఆ ఇంట్లో ముగ్గురు మాత్రమే ఉండేవారు. అది కేవలం చెప్పుకోడానికి మాత్రమే. ఆడపడుచు పిల్లలు ఎవరో ఒకరు ఇంటికి వస్తుండేవారు. యాసిన్‌కు వాళ్ళ అమ్మ అంటే చాలా ఇష్టం. తన చిన్నతనంలోనే తండ్రి చనిపోతే ఆమే వాళ్ళను పెంచి పెద్ద చేసింది. అందుకే ఆయనకు తల్లి అంటే విపరీతమైన అభిమానం. ఆమె ఏం చేసినా కరక్టే అంటాడు. అదే ఇప్పుడు అతనికి పెద్ద సమస్యగా మారింది.

నాజీయా చాలా సున్నితంగా, బలహీనంగా కనిపించేది. పెండ్లయిన వారం నుండే 'నీవు చాలా బలహీనంగా వున్నావు. ఏదో ఆరోగ్య సమస్య ఉంది' అంటూ వాళ్ళ అమ్మా వాళ్ళను పిలిచి 'మీ అమ్మాయిని ఆస్పత్రికి తీసుకువెళ్ళి పరీక్షలు నిర్వహించి, ఏ సమస్యా లేదు అంటేనే ఇక్కడకు తీసుకురండి. లేకపోతే లేదు' అంటూ అత్త హుకుమ్ జారీ చేసింది. సరే అంటూ వాళ్ళు ఆస్పత్రికి తీసుకువెళ్ళి అన్ని పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు టెస్టులు చేసి 'ఈ అమ్మాయికి ఎలాంటి ఆరోగ్య సమస్యా లేదు. ఏదో విషయానికి బాగా భయపడుతున్నట్లు ఉంది' అని బలం కోసం కొన్ని మందులు రాసి ఇచ్చారు.



పది రోజుల తర్వాత తల్లిదండ్రులు తీసుకువెళ్ళి నాజీయాను వాళ్ళ ఇంట్లో వదిలి పెట్టి, డాక్టరు చెప్పిన విషయం చెప్పి వెళ్ళిపోయారు. భార్యాభర్తలు అన్యోన్యంగా ఉన్నా నాజీయా అత్త ఒప్పుకునేది కాదు. ఇద్దరినీ మాట్లాడుకోనిచ్చేది కాదు. 'వంట చేయడం రాదు, బట్టలు ఉతకడం రాదు, కనీసం ఇల్లు కూడా ఊడవటం రాదు' అంటూ ఇష్టం వచ్చినట్లుగా తిట్టేది, కొట్టేది. ఆ విషయం భర్తకు చెప్పినా పట్టించుకునేవాడు కాదు. బట్టల కోసం వాషింగ్ మిషన్ ఉన్నా వాడనిచ్చేది కాదు. ఇంట్లో బోర్ వున్నా బయటి నుండి నీళ్ళు తీసుకురమ్మనేది.

ఇంట్లో ఎప్పుడు ఎవరో ఒకరు వస్తుండడం వల్ల ఇల్లు సరిపోయేది కాదు. దాంతో యాసిన్ పక్కనే చిన్న రూమ్ అద్దెకు తీసుకున్నాడు. అయినా అత్త వాళ్ళని అక్కడకు వెళ్ళనిచ్చేది కాదు. చుట్టుపక్కల వాళ్ళతో కూడా మాట్లాడనిచ్చేది కాదు. ఇప్పుడు యాసిన్ మళ్ళీ పెండ్లి చేసుకుంటాను అంటున్నాడు. ఇలాంటి సమస్యలతో నాజీయా మా దగ్గరకు వచ్చింది. 'నేను ఆయనతో ఉండలేను. నాకు విడాకులు కావాలి' అంటూ ఏడ్చేసింది. 'తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు. అది నీ జీవితానికి, కుటుంబానికి మంచిది కాదు. ముందు మేము నీ భర్తను, అత్తను పిలిచి మాట్లాడతాము. అప్పటికీ వారు మారకపోతే అప్పుడు నీకు నచ్చినట్టు చేద్దువు' అన్నాము.

మేము యాసిన్‌ని పిలిచి 'మీ పెండ్లయి ఆరు నెలలే అవుతుంది. రెండో పెండ్లి ఎందుకు చేసుకోవాలనుకుంటున్నావు' అని అడిగాము. దానికి అతను 'ఆరు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ఆమెకు గర్భం రాలేదు. అంతే కాదు ఎప్పుడూ మా అమ్మపై నాకు ఏదో ఒకటి చెబుతూనే ఉంటుంది. ఏమైనా అంటే నేను మా ఇంటికి వెళ్ళిపోతాను అంటుంది. అయినా మా కమ్యూనిటిలో మొదటి భార్య ఉన్నా మేము రెండో పెండ్లి చేసుకోవచ్చు. అందుకే నేను రెండో పెండ్లి చేసుకుంటాను' అన్నాడు.

'నాజీయాతో విడాకులు తీసుకో. నేను నీకు ఇంకో పెండ్లి చేస్తాను. అమ్మాయిలకే పెండ్లి చేశాను. నీకు ఎందుకు చేయను' అంటూ ప్రోత్సహించింది. కానీ అతనికి నాజీయా నుండి విడిపోవడం ఇష్టంలేదు. 'నాకు నాజీయా అంటే చాలా ఇష్టం' అని తల్లితో కచ్చితంగా చెప్పేశాడు. కానీ నాజీయా వాళ్ళ అమ్మా, పిన్ని 'నువ్వు అక్కడకు వెళితే నిన్ను వాళ్ళు చంపేస్తారు' అంటూ ఆమెను భయపెట్టారు.

'పిల్లలు పుట్టాలంటే మీరు ముందు ఒకరితో ఒకరు అన్యోన్యంగా ఉండాలి. ఆ తర్వాత డాక్టరు దగ్గరకు వెళితే సమస్య ఏదైనా ఉంటే చికిత్స చేస్తారు. ఏ కమ్యూనిటీలోనైనా మొదటి భార్య అనుమతి లేకుండా రెండో పెండ్లి చేసుకుంటే శిక్ష పడుతుంది' అని హెచ్చరించాము. ఇక అప్పటి నుంచి అతను రెండో పెండ్లి గురించి మాట్లాడలేదు. వాళ్ళ అత్తను కూడా పలిపించి 'మీ కొడకూ కోడలు సంతోషంగా ఉంటేనే మీరూ సంతోషంగా ఉండగలరు. వాళ్ళ ఇద్దరి మధ్య ఎలాంటి సంబంధం లేకుండా చేస్తున్నారు. దీని వల్ల మీరు పొందే సంతోషం ఏముంది. అనవసరంగా మీ కొడుకు జీవితాన్ని నాశనం చేస్తున్నారు' అని చెప్పాము. ఇలా సుమారు నాలుగు వారాల పాటు వాళ్ళకు కౌన్సెలింగ్ ఇచ్చాము.

ప్రస్తుతం యాసిన్, నజీయా ఇద్దరూ ప్రేమగా ఉంటున్నారు. సమస్య వాళ్ళ అమ్మతో కాబట్టి ఆమెను ఒక పదిహేను రోజులు వాళ్ళ పెద్ద అబ్బాయి దగ్గరకు పంపించాము. దాంతో భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకునే అవకాశం దొరికింది. కానీ ఆమె తిరిగి రావడంతో సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. యాసిన్ వాళ్ళ చిన్న అక్క భర్త నుండి విడిపోయి వచ్చేసింది. దాంతో వీళ్ళ సమస్య రెట్టింపు అయింది. అత్తా, ఆడపడుచు ఇద్దరూ కలిసి ఆమెను హింసించడం మొదలు పెట్టారు. భరించలేక నాజీయా వాళ్ళ ఇంటికి వచ్చేసింది.

నాజీయా వాళ్ళ అమ్మ 'నువ్వు ఇక అతనితో ఉండవల్సిన అవసరం లేదు, మనం విడాకులు తీసుకుందాం, ఎన్ని రోజులు ఇలా కష్టాలు అనుభవిస్తావు' అనేది. అటు యాసిన్ వాళ్ళ అమ్మ 'నాజీయాతో విడాకులు తీసుకో. నేను నీకు ఇంకో పెండ్లి చేస్తాను. అమ్మాయిలకే పెండ్లి చేశాను. నీకు ఎందుకు చేయను' అంటూ ప్రోత్సహించింది. కానీ అతనికి నాజీయా నుండి విడిపోవడం ఇష్టంలేదు. 'నాకు నాజీయా అంటే చాలా ఇష్టం' అని తల్లితో కచ్చితంగా చెప్పేశాడు. కానీ నాజీయా వాళ్ళ అమ్మా, పిన్ని 'నువ్వు అక్కడకు వెళితే నిన్ను వాళ్ళు చంపేస్తారు' అంటూ ఆమెను భయపెట్టారు. ఈ మధ్య కాలంలో వాళ్ళ ఇంటికి దగ్గర్లో అలాంటి ఘటన ఒకటి జరిగింది. అది చెప్పి ఆమెను ఇంకా భయపడేలా చేసింది వాళ్ళ పిన్ని.

అలాంటి పరిస్థితుల్లో మేము పిలిచి 'కొన్ని రోజులు యాసిన్‌ని వాళ్ళ అమ్మను వదిలేసి హైదరాబాద్‌లో భార్యతో కలిసి ఉండమని చెప్పాము. కానీ తల్లిని వదిలి రావడం యాసిన్‌కు ఇష్టంలేదు. దాంతో భార్యా భర్తలకు ఒకరంటే ఒకరికి ఇష్టం ఉన్నా విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. యాసిన్, నాజీయాకు భరణం కింద లక్ష రూపాయలు ఇచ్చాడు. అలాగే వాళ్ళు ఇచ్చిన వస్తువులు కూడా తిరిగి ఇచ్చేశాడు. ఈ విడాకుల కారణంగా ఇరు కుటుంబాలు సంతో షించాయి కానీ భార్యా భర్తలు పడ్డ బాధ వాళ్ళ కండ్లలో మాకు స్పష్టంగా కనిపించింది.

- వై. వరలక్ష్మి, 9948794051



ఇవి తింటే చాలు...

సాధారణంగా మహిళలు ఎదుర్కొనే సమస్య రక్తహీనత. 12 శాతం ఉండాల్సిన రక్తం ఒకొక్కరికి ఆరు లేదా ఐదుకి కూడా పడిపోయినపుడు వాళ్ళు ఎదుర్కొనే సమస్యలు చెప్పటానికి వీలులేనట్టుగా ఉంటాయి. ఎప్పుడయితే హిమోగ్లోబిన్ తగ్గుతుందో ఒంట్లో రక్తం ఉండాల్సిన ప్లేస్‌ని నీరు ఆక్యుపై చేసి ఒళ్ళు బరువెక్కటం, కాళ్ళు తిమ్మెరలు, కూర్చుని లేచేటప్పుడు కళ్ళు తిరిగినట్టు ఉండటం, అధిక రక్తస్రావం ఇలాంటి సమస్యలు మొదలవుతాయి. హిమోగ్లోబిన్ శాతం పెరగాలంటే కొన్ని పద్ధతులు పాటిస్తే మంచిది.

- రక్తహీనతతో బాధపడే వాళ్ళు డాక్టర్ దగ్గరకి వెళితే ఐరన్ లేదా విటమిన్లతో కూడిన టాబ్లెట్స్ ఇస్తారు. అవి వాడితే సమస్య తగ్గుముఖం పట్టినట్టు కనిపిస్తుంది. కాని టాబ్లెట్స్ వాడటం ఆపగానే సమస్య మళ్ళీ మొదటికి వస్తుంది. అందుకే టాబ్లెట్ల ద్వారా హిమోగ్లోబిన్‌ను పెంచుకోవటం కన్నా మనం తీసుకునే ఆహారం విషయంలో కాస్తంత జాగ్రత్త పాటించి దానిని పెంచుకోవటం మంచిది.
- మన శరీరంలో ఐరన్, ఫోలిక్ ఆసిడ్, విటమిన్ సి, విటమిన్ బి12 ఇలాంటి వాటిలో దేని పరిమాణం తగ్గినా అది రక్తహీనతకు దారి తీస్తుంది. వీటి లెవెల్స్ తగ్గకుండా చూసుకుంటే చాలు, ఎలాంటి సమస్యా ఉండదు.
- ఒంట్లో ఐరన్ శాతం తక్కువగా ఉండటం వల్ల హిమోగ్లోబిన్ శాతం కూడా తగ్గిపోతుంది. అలాంటి వాళ్ళు ఎక్కువగా పాలకూర, మెంతికూర, పెసరపప్పు, రాజ్మా, బీన్స్ మొదలయినవి తినాలి.
- నువ్వులు, బార్లి, బాదం పప్పు తినటం కూడా మంచిది. మాంసాహారులు, ఎర్ర మాంసం, చేపలు తింటే మంచిది.
- ఒంట్లో విటమిన్ సి తక్కువగా ఉండి దానివల్ల హిమోగ్లోబిన్ శాతం తగ్గుతున్నట్లయితే అలాంటి వాళ్ళు జామకాయలు, బొప్పాయి, కివీ పండు, కమలాపండు, ద్రాక్ష తీసుకోవాలి. కూరగాయల్లో అయితే కాప్సికమ్, క్యాబేజ్, టమాటా ఇలాంటివి ఎక్కువగా తినాలి.
- బాదం పప్పు రక్తాన్ని పెంచటంలో ఎక్కువ దోహద పడుతుంది. రక్తహీనత ఉన్నవాళ్లు రోజుకి 10 లేక 12 బాదం పప్పులు నానబెట్టుకుని తినాలి.
- బీట్‌రూట్ రక్తహీనతకు తిరుగులేని ఔషధం. ఉదయం పూట ఒక గ్లాస్ పచ్చి బీట్‌రూట్ జ్యూస్ 20 రోజుల పాటు తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది. అలాగే బ్రౌన్ బ్రెడ్, పాస్తా, కార్న్ ఫ్లేక్స్ కూడా రక్తాన్ని వృద్ధి చేస్తాయి.

మనం తీసుకునే ఆహారంలో ఇవన్నీ ఉండేటట్లు చూసుకుంటే చాలు హిమోగ్లోబిన్ పెరగటానికి టాబ్లెట్స్ మీద ఆధార పడాల్సిన అవసరం ఉండదు.



డైనింగ్ టేబుల్ మీద మరకలు పోవాలంటే వెనిగర్, ఆలీవ్ ఆయిల్ అరకప్పు చొప్పున తీసుకుని కలుపుకున్న మిశ్రమంతో టేబుల్ తుడిస్తే సరి...

కాంగ్రెస్ కూర్పు ఎలా..?

(మొదటిపేజీ తరువాయి)

ఆయన మొదటి కండిషన్ కూడా ఇదే అన్నట్టుగా తెలుస్తోంది. ఇక షర్మిల సైతం 'మట్టి పట్టుకొని పాలేరు నుంచి పోటీ చేస్తానని' ప్రమాణం చేసి ఉన్నారు. కాబట్టి ఆమె కూడా చేరాలన్నా.. పాలేరు సీటునే ప్రధానంగా డిమాండ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. కొత్తగూడెం నుంచి జలగం వెంకట్రావు పోటీకొస్తే పాలేరు నుంచి బరిలో నిలవాలన్న యోచనలో పొంగులేటి ఉన్నారు. కాగా, ఇప్పటికే ఈ స్థానం నుంచి పోటీ చేయాలని పాత కాంగ్రెస్ నేతలు రాయల నాగేశ్వరరావు, మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి తమ్ముని కుమారుడు చరణ్ రెడ్డి, మద్ది శ్రీనివాసరెడ్డి, బెల్లం శ్రీనివాస్, రామసహాయం మాధవీ రెడ్డి వంటి నేతలు కొంతమేరకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకొని ఉన్నారు. ఈ పరిణామాలతో వీరందరికీ మొండిచేయి ఎదురయ్యే పరిస్థితి కనబడుతోంది. ఇదిలా ఉండగా పొంగులేటి సోదరుడు ప్రసాదరెడ్డి సైతం పాలేరు పైనే కన్నేసినట్టు వార్తలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో పాలేరు కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కుతుందోనన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

ఖమ్మం నుంచి తుమ్మల లేదంటే పొంగులేటి..?

ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అయితేనే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు దీటైన పోటీ ఇస్తారని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. సామాజిక సమీకరణాల దృష్ట్యా తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నుంచి పోటీ చేస్తే ఉత్తమమని, పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి కాబట్టి ఆ స్థానం నుంచి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లేదా షర్మిల అయితే మెరుగైన ఫలితం వస్తుందనే అభిప్రాయం కాంగ్రెస్ శ్రేణుల నుంచి వినిపిస్తోంది. ఇక ఖమ్మం నియోజకవర్గానికి తుమ్మల, పొంగులేటి పేర్ల పరిశీలనతో ఇప్పటికే పార్టీని నమ్ముకొని ఉన్న పాత కాంగ్రెస్ నేతలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మానుకొండ రాధాకిషోర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావీద్‌కు నిరాశ ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

కొత్తగూడెం నుంచి పొంగులేటా? జలగమా??

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర నియోజకవర్గం కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరు పోటీ చేస్తారనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే సర్వం సిద్ధం చేసుకున్నారు. రూ.కోటికి పైగా వెచ్చించి ఇంటిని సైతం నిర్మించుకొని గృహప్రవేశమూ చేశారు. అక్కడి కాంగ్రెస్ శ్రేణులు, తన అనుచరులను ప్రచార నిమిత్తం సమాయత్తం చేశారు. రేపు మాపో 'గడపగడపకు శీనన్న' కార్యక్రమాన్ని చేపట్టేందుకు రెడీ అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఉన్న మూడు జనరల్ స్థానాల్లో కన్నా కొత్తగూడెం బెటర్ ఆప్షన్ అని కాంగ్రెస్ శ్రేణుల నుంచి వినిపిస్తున్న మాట. ఈ స్థానానికి పొంగులేటే సరైన అభ్యర్థి అయినా వెంకట్రావుకు చోటు కల్పించేందుకు ప్రత్యామ్నాయం లేదు కాబట్టి శ్రీనివాసరెడ్డిని పాలేరు లేదా ఖమ్మం నుంచి బరిలో నిలవవచ్చని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. వీరిద్దరిలో ఎవరైనా పాత కాంగ్రెస్ నేతలకు ఇక్కడ కూడా చేదు అనుభవం తప్పట్లేదు. ఈ స్థానం నుంచి మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, టీపీసీసీ కార్యదర్శి ఎడవల్లి కృష్ణ పోటీకి ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే వీరిద్దరూ కొంత గ్రౌండ్ వర్క్ కూడా చేశారు. అయినా నైరాశ్యం తప్పేటట్టు లేదు. మొత్తం మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జనరల్ స్థానాల కూర్పు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనుంది.

నేటినుంచి ఎంసెట్ బైపీసీ కౌన్సెలింగ్

- అందుబాటులో 8,312 సీట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి బీ ఫార్మసీ, ఫార్మా-డీ, బయోటెక్నాలజీ, ఫార్మాసూటికల్ ఇంజినీరింగ్, బయోమెడికల్ ఇంజినీరింగ్, బయో టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎంసెట్ బైపీసీ విద్యార్థులకు శనివారం నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం నుంచి ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలనీ, హెల్ప్‌లైన్ సెంటర్లలో ధ్రువపత్రాల పరిశీలనకు వెళ్లేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. అదేనెల నాలుగు, ఐదు తేదీల్లో ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు.

నేటి నుంచి 'డబుల్' ఇండ్ల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హౌసింగ్ ఓ.ఎస్.డి సురేష్‌తో కలిసి ఇండ్ల పంపిణీపై విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. జీహెచ్ఎంసీ పరిధిలో 24 నియోజకవర్గాలకు చెందిన లబ్దిదారులకు 8 ప్రాంతాల్లో శనివారం మంత్రులు, మేయర్, డిప్యూటీ స్పీకర్, ఇతర ప్రజాప్రతినిధులు 11,700 ఇండ్లను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను లబ్దిదారుల సమక్షంలోనే లాటరీ ద్వారా కేటాయించనున్నట్టు చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలో 7 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో 95 వేల మందిని మాత్రమే అర్హులుగా నిర్ధారించినట్టు తెలిపారు. వీటికి సంబంధించిన వెరిఫికేషన్‌ను రెవెన్యూ శాఖ చేపట్టిందన్నారు. మొదటి దఫాలో 11,700 మందికి ఇండ్ల కేటాయింపు సమాచారాన్ని అందించామని తెలిపారు.

లబ్దిదారులను కేటాయింపు చేసిన లోకేషన్‌కు తీసుకొని రావడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఎమ్మార్వోలు, నోడల్ ఆఫీసర్లు కో-ఆర్డినేట్ చేస్తారని చెప్పారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకం ముఖ్యమంత్రి డ్రీమ్ ప్రాజెక్ట్ అని తెలిపారు. ఐ.డీ.హెచ్ కాలనీలో డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించిన అప్పటి గవర్నర్ నరసింహన్ ఢిల్లీలో ఐఏఎస్, ఐ.పీ.ఎస్‌లకు ఇచ్చే క్వార్టర్స్‌కంటే బాగున్నాయని కితాబు ఇచ్చారని మంత్రి గుర్తు చేశారు. 10 లేదా 15 రోజుల్లో రెండో దశ ఇండ్ల పంపిణీ ఉంటుందని, మొత్తం నిర్మించిన ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. వీటితోపాటు గృహలక్ష్మి పథకం కింద పేదవారికి ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షలు ఆర్థిక సహాయం ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను విశాలంగా 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించి ఇస్తున్నట్టు తెలిపారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధమే...

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధమేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తాజాగా ఎన్నికల సర్వేలు పరిశీలిస్తే ఏ రాష్ట్రంలోనూ బీజేపీ గెలిచే అవకాశం లేదని చెప్పారు. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరపాలన్నారు. దేశంలో జమిలి ఎన్నికల ప్రచారంపై మంత్రి స్పందిస్తూ.. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు ప్రవేశపెట్టే అవకాశముందని అనుమానం వ్యక్తం చేశారు. ఏ ఎన్నికలైనా కేసీఆర్ సర్కార్ సిద్ధంగా ఉందని, రేపు షెడ్యూల్ ఇచ్చి ఎన్నికలు పెట్టినా బరిలోకి దిగుతామని, దేనికీ భయపడేది లేదని స్పష్టం చేశారు. మోడీ క్రేజ్ దేశంలో పడిపోయిందని, బీజేపీ ఓడిపోతుందనే నివేదికలు వాళ్ల వద్ద ఉన్నాయని తెలిపారు. జమిలీ ఎన్నికలంటే అన్ని రాష్ట్రాల శాసనసభలు, పార్లమెంట్ రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. కేంద్రంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిందని, త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఓటమి నుంచి తప్పించుకునేందుకే జమిలి ఎన్నికల అంశం తెరపైకి తెచ్చారన్నారు.

నియోజకవర్గాల వారీగా ఇండ్ల పంపిణీ...

- ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్‌లో - మంత్రి కేటీఆర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి
- మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతాప్‌సింగారంలో- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్
- మేడ్చల్ నియోజకవర్గంలోని అహ్మద్‌గూడ- మంత్రి మల్లారెడ్డి
- పటాన్‌చెరు నియోజకవర్గంలోని కొల్లూర్-1లో- మంత్రి హరీశ్‌రావు
- మహేశ్వరం నియోజకవర్గం మంఖాల్‌లో- మంత్రి సబితా ఇంద్రెడ్డి
- చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో- మహమూద్ అలీ
- శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నార్సింగి, బైరాగిగూడలో- మంత్రి మహేందర్ రెడ్డి

వేదాంత రహస్య లాబీయింగ్

(మొదటిపేజీ తరువాయి)

దృష్టి సారిస్తుందని బీజేపీ సర్కార్ చెప్పుకుంటున్న గొప్పలు.. వాస్తవానికి సత్య దూరంగా, కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయని నిరూపితమయ్యింది.

ఒసిసిఆర్‌పి రిపోర్ట్ ప్రకారం.. "పర్యావరణ నిబంధనలకు వేదాంత రహస్యంగా తూట్లు పొడిచేందుకు ప్రయత్నించింది. కొత్తగా ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా మైనింగ్ కంపెనీలు తమ ఉత్పత్తిని 50 శాతం పెంచుకునేలా వేదాంత చేసిన రహస్య లాబీయింగ్ చేసింది. ఇందుకోసం 2021లో వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ అప్పటి పర్యావరణ మంత్రి ప్రకాష్ జవదేకర్‌కు లేఖ రాశారు. పర్యావరణ అనుమతులను ఎత్తివేయడం ద్వారా ఉత్పత్తి, ఆర్థిక వృద్ధిని తక్షణమే పెంచడమే కాకుండా, ఇది ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని, ఉద్యోగాలను సృష్టిస్తుందని పేర్కొన్నారు. తదుపరి పర్యావరణ క్లియరెన్స్ కోసం దరఖాస్తు చేయకుండా కంపెనీలను 50 శాతం ఎక్కువ ఉత్పత్తి చేయడానికి అనుమతించడానికి సాధారణ నోటిఫికేషన్ జారీ చేయాలని అగర్వాల్ తన లేఖలో సూచించారు. వేదాంత ప్రతిపాదించిన రహస్య మార్పులను భారత ప్రభుత్వం ఆమోదించింది. దొడ్డిదారి పద్ధతుల ద్వారా వాటిని అమలు కూడా చేసింది." అని ఓసీసీఆర్‌పీ వెల్లడించింది.

పీఎంఓ నుంచి ఒత్తిడి..!

"అగర్వాల్ లేఖపై వివిఐపి లేదా చాలా ముఖ్యమైందని గుర్తు పెట్టిన మంత్రి జవదేవకర్.. అతని మంత్రిత్వ శాఖ కార్యదర్శి, అటవీశాఖ డైరెక్టర్ జనరల్‌తో విధాన సమస్యను చర్చించమని చెప్పారు. జావదేకర్‌కు అగర్వాల్ లేఖ రాసిన తర్వాత.. వేదాంత చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) సునీల్ దుగ్గల్ నేరుగా ప్రధాని నరేంద్ర మోడీకి ఇదే విషయమై లేఖ రాశారు. ప్రస్తుతం ఉన్న పర్యావరణ క్లియరెన్స్ మోడల్‌ను తొలగించడం ద్వారా వెంటనే ఆర్థిక వృద్ధిని పెంచవచ్చని అందులో పేర్కొన్నారు. మోడీ కార్యాలయం ఈ లేఖను పర్యావరణ శాఖ కార్యదర్శికి పంపింది. పర్యావరణ అనుమతుల నిబంధనల్లో మార్పులకు సంబంధించి ఉన్నతాధికారుల నుంచి అంతర్గత వ్యతిరేకత వచ్చింది. కాగా.. అనీల్ అగర్వాల్ లాబీయింగ్‌తో ప్రభుత్వ వర్గాలు, మైనింగ్ కార్యదర్శి కూడా నిబంధనలను సడలించాలని ఒత్తిడి చేశారు. అగర్వాల్‌కు అనుకూలంగా దొడ్డిదారిన నిబంధనలు సడలించారు. ఎటువంటి బహిరంగ చర్చ లేకుండా.. అతి సులభంగా ముఖ్యమైన నిబంధనలను సవరించడం ద్వారా ప్రభుత్వం కూడా చట్టాన్ని ఉల్లంఘించి ఉండవచ్చు." అని ఓసీసీఆర్‌పీ రిపోర్ట్ వెల్లడించింది.

ప్రజలు వ్యతిరేకించిన..

"వేదాంత గ్రూపు వివాదస్పద చమురు ప్రాజెక్టుల పట్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత నెలకొన్నప్పటికీ.. ప్రభుత్వంతో లాబీయింగ్ ద్వారా ముందుకు సాగింది. వేదాంతకు చెందిన చమురు వ్యాపార కంపెనీ కెయిర్న్ ఇండియా వేలంలో దక్కించుకున్న ఆయిల్ క్షేత్రాల్లో అన్వేషణాత్మక డ్రిల్లింగ్ కోసం ప్రజాభిప్రాయ సేకరణలను రద్దు చేయడానికి విజయవంతంగా లాబీయింగ్ చేసుకుంది. ఆ విధంగా రాజస్థాన్‌లో ఆరు వివాదాస్పద ఆయిల్ ప్రాజెక్టులను దక్కించుకుంది." అని ఓసీసీఆర్‌పీ తన రిపోర్ట్‌లో వెల్లడించింది. భారత్‌లో 'లాబీయింగ్' చట్టబద్ధం కాదు. అలాగని ప్రభుత్వం, కార్పొరేట్ల మధ్య ఇలాంటి సంబంధాలను నియంత్రించే నిబంధనలు లేకపోవడం గమనార్హం. ఈ రిపోర్ట్ పైన అనీల్ అగర్వాల్, పీఎంఓ, మాజీ మంత్రి జవదేకర్ స్పందించాల్సి ఉంది. కాగా.. 2016 నుంచి 2020 కాలంలో వేదాంత ట్రస్టులు బీజేపీకి రూ.50 కోట్ల విరాళాలు అందించింది.

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయండి

- గిరిజన సంక్షేమ కార్యదర్శికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టేందుకు షెడ్యూల్‌ను విడుదల చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శికి శుక్రవారం ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేసేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకూ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని కోరారు. ఆ ప్రక్రియను ఈ నెలలో పూర్తి చేసేందుకు ఉత్తర్వులివ్వాలని సూచించారు.

నేడు నింగిలోకి ఆదిత్య ఎల్-1

(మొదటిపేజీ తరువాయి)

నింగిలోకి దూసుకెళ్లనుంది. సూర్యుడిపై అధ్యయనం చేయడానికి అంతరిక్ష ఆధారిత తొలి భారతీయ అబ్జర్వేటరీ ఆదిత్య ఎల్ -1 ప్రయోగానికి సంబంధించి లాంచ్ రిహార్సల్స్, వాహన అంతర్గత తనిఖీలు అన్నీ ఇప్పటికే పూర్తయ్యాయని ఇస్రో తెలిపింది. ఈ ప్రయోగంలో సూర్యుని వివరణాత్మక అధ్యయనం కోసం ఏడు వేర్వేరు పేలోడ్‌లను కలిగి ఉంటుంది. వీటిలో నాలుగు పేలోడ్‌లు సూర్యుని నుంచి వచ్చే కాంతిని గమనిస్తాయి. మిగిలిన మూడు ప్లాస్మా మరియు అయస్కాంత క్షేత్రాలను కొలుస్తాయి. ఆదిత్య ఎల్-1లో అతిపెద్ద సాంకేతిక సవాల్‌గా ఉండే పేలోడ్ విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనా గ్రాఫ్ (వీఈఎల్‌సీ) దీన్ని పరీక్షించినట్టు ఇస్రో తెలిపింది. భూమికి 1.5 మిలియన్ దూరంలో ఉన్న లాగ్రాంజియన్ పాయింట్ 1 (లేదా ఎల్1) చుట్టూ ఒక హాలో కక్ష్యలోకి ప్రయోగించబడుతుంది. ఈ కక్ష్య నుంచి సూర్యునికి చేరేందుకు సుమారు నాలుగు నెలలు సమయం పడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ ప్రయోగంలో అంతరిక్ష నౌక సౌర విస్ఫోటనం, సంఘటనలకు దారితీసే ప్రక్రియల క్రమాన్ని గుర్తించడంలో సహాయపడుతుంది. అంతరిక్ష వాతావరణంపై లోతైన అవగాహనకు ఈ ప్రయోగం దోహదం చేయనుందని ఇస్రో వెల్లడించింది. సోలార్ కరోనా యొక్క భౌతిక శాస్త్రం, దాని పని విధానం, సౌర గాలి, ఉష్ణోగ్రత, భూమికి సమీపంలోని అంతరిక్ష వాతావరణం వంటి విషయాలను తెలుసుకునే లక్ష్యాలుగా సన్ మిషన్ ప్రయోగం జరగనుందని ఇస్రో పేర్కొంది.

విషజ్వరాలను అరికట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

బెడదను అరికట్టడానికి దోమల మందు చల్లడం, ఫాగింగ్‌లాంటి చర్యలు ప్రభుత్వం నామమాత్రంగా నిర్వహిస్తున్నదని విమర్శించారు. పీహెచ్‌సీలలో టెస్టులు చేయించుకున్నప్పటికీ రిపోర్టులు రావడానికి మూడు, నాలుగు రోజుల సమయం పడుతోందని వివరించారు. ఈలోగా డెంగీలాంటి జ్వరాల బారిన పడడంతో రక్తంలోని ప్లేట్‌లేట్లు పడిపోయి ప్రమాదకర స్థితికి వెళ్తున్న సంఘటనలు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో చూస్తున్నామని తెలిపారు.

ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అవసరమైతే కొన్ని ప్రాంతాలకు డాక్టర్ల బృందాన్ని పంపించి వైద్యం అందించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యంత్రాంగాన్ని సమయాత్తం చేసి, అవసరమైన చర్యలు చేపట్టాలనీ, సంచార వైద్యశాలల ద్వారా ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

జమిలిపై కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు లోక్‌సభ ఎన్నికల అనంతరం 5 నుంచి 7 నెలల్లోగా జరగవలసి ఉంది. ఈ రాష్ట్రాలన్నిటితోనూ సంప్రదించి, లోక్‌సభ ఎన్నికలతోపాటు శాసన సభల ఎన్నికల నిర్వహణకు ఒప్పించడం సాధ్యం కావచ్చు. కానీ మిగిలిన 15 రాష్ట్రాల పరిస్థితి వేరుగా కనిపిస్తోంది. వీటిలో కొన్ని రాష్ట్రాల శాసన సభల పదవీ కాలం ఒక ఏడాది నుంచి నాలుగేళ్ల వరకు ఉంది. ఉదాహరణకు.. కర్నాటక, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో ఈ ఏడాదిలోనే ఎన్నికలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం రాష్ట్రాల్లో 2022లో ఎన్నికలు జరిగాయి. ఈ 15 రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వాలు లేవు. కొన్నిటిలో బిజెపి, మరికొన్నిటిలో కాంగ్రెస్, ఇతర పార్టీలు, కూటములు అధికారంలో ఉన్నాయి. ఈ పార్టీలు ఇప్పటికే వ్యతిరేకిస్తున్నాయి.

పార్లమెంట్‌తో పాటు రాష్ట్రాల్లో మెజార్టీ అవసరం

'ఒక దేశం-ఒకేసారి ఎన్నికలు' బిల్లు ఆమోదం పొందాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి. దీనికి సంబంధించిన బిల్లుకు పార్లమెంట్‌లోని ఉభయ సభల్లోనూ మూడింట రెండొంతుల మంది ఎంపీల మద్దతు తప్పనిసరి. అంతేకాకుండా దేశంలోని 50 శాతం రాష్ట్రాలు దీనిని ఆమోదించాలి. లోక్‌సభ సభ్యుల్లో 67 శాతం మంది, రాజ్యసభ సభ్యుల్లో 67 శాతం మంది మద్దతివ్వాలి.

క్రీడా శిక్షకుల కోసం దరఖాస్తులు..

గిరిజన సంక్షేమ శాఖ ఆహ్వానం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన సంక్షేమ మోడల్ క్రీడా పాఠశాలల్లో కోచింగ్ ఇచ్చేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆ శాఖ అదనపు డైరెక్టర్ డి సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏహెచ్ఎస్ బాలురు కిన్నెరసాని, ఏహెచ్ఎస్ బాలికలు కాచనపల్లి, ఏహెచ్ఎస్ బాలురు కొత్తగూడ, వాటర్ స్పోర్ట్స్ అకాడమి ఏహెచ్ఎస్ బోయినపల్లిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కోచ్‌లుగా పనిచేయటానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 2023-24 సంవత్సరానికిగాను ఆర్చెరీ, వాలీబాల్, బాస్కెట్ బాల్, ఫెన్సింగ్‌ల్లో ఏడాదిపాటు ఎన్ఎస్,ఎన్ఐఎస్ డిప్లొమా కోర్సు పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. "ర్తీఙఖ్రీఞవ్రీఞఖ్రీవ.ఎ్ర్ర్ర.్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి చేసిన ఫారాలను రెజ్యూమ్‌తో పాటు sportsofficertwd@gmail.com మెయిల్‌కు, అకడమిక్ సెల్, కమిషనర్ కార్యాలయం, గిరిజన సంక్షేమ శాఖ, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ నందు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 12 తుది గడువనీ, ఆరోజు సాయంత్రం 5.00 గంటల వరకు అప్లికేషన్లను సమర్పించాలని తెలిపారు. వివరాల కోసం 9908550250, 9247267050 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ఉద్యమంలో ఎన్నారైల పాత్ర అమోఘం

- రాష్ట్రాభివృద్ధికి సహకరించండి : అమెరికాలో మంత్రి నిరంజన్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైల పాత్ర అమోఘమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గుర్తు చేశారు. ఎన్నో త్యాగాల పునాదుల మీద రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో అద్భుతాలను సృష్టించగలుగుతున్నామని వివర్శించారు. రాష్ట్ర ప్రగతి అప్రతిహతంగా కొనసాగుతున్నదని తెలిపారు. తన అమెరికా పర్యటనలో నాలుగోరోజైన శుక్రవారం వాషింగ్టన్ డీసీలో తెలంగాణ ఎన్నారైలు ఏర్పాటు చేసిన 'మీట్ అండ్ గ్రీట్' మంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్ పాల్గొన్నారు. ఎన్ఆర్ఐలు జయంత్ చల్లా, భువనేష్, రవి పల్లా, ఈశ్వర్ బండా తదితరులు ఉన్నారు. మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో బియ్యం విషయంలో గందరగోళం ఏర్పడిందన్నారు. ఆరునెలల ముందు నిల్వలు ఉన్నాయని చెప్పిన కేంద్రం...ఇప్పుడేమో నిల్వలు లేవంటూ ఎగుమతులు నిషేధించిందని విమర్శించారు.

ప్రపంచ క్రికెట్‌లోనే అతిపెద్ద సమరం.. భారత్, పాకిస్థాన్ పోరు. మరి, ఆసియా కప్‌లో అంతకుమించిన పోరాటం ఉంటుందా?!. 2019 వరల్డ్‌కప్ తర్వాత తొలిసారి వన్డేల్లో తలపడుతున్న దాయాదులు.. 2023 ప్రపంచకప్ ముంగిట బల పరీక్షకు సిద్ధమవుతున్నారు. ఆధునిక క్రికెట్‌లో టీమ్ ఇండియా ఎదురులేని ఆధిపత్యం చూపిస్తుండగా.. రోహిత్‌సేన గుత్తాధిపత్యానికి సవాల్ విసిరేందుకు పాకిస్థాన్ రంగం సిద్ధం చేసింది. ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్న భారత్, పాకిస్థాన్ ఆసియా కప్ పోరు నేడు.

ఎన్నాండ్లో వేచిన సమరం!

- భారత్, పాకిస్థాన్ ఢీ నేడు
- ఆటకు రానున్న వరుణుడు

మ.3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



నవతెలంగాణ-పల్లెకల్

ఆసియా కప్‌లో ఇటీవల సరికొత్త ప్రత్యర్థులు పుట్టుకొచ్చారు!. పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్.. శ్రీలంక, బంగ్లాదేశ్ ముఖాముఖి పోరు మైదానంలో అభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి. కానీ ఆట స్థాయి, సమరంలో సత్తా పరంగా.. భారత్, పాకిస్థాన్ ముందు అవేవీ నిలువజాలవు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ భావోద్వేగంలో ప్రపంచ క్రికెట్ తడిసి పోయింది. ద్వైపాక్షిక క్రికెట్ లేకపోవటంతో.. ఐసీసీ, ఏసీసీ ఈవెంట్లలో అరుదుగా వస్తున్న దాయాదుల పోరు మరింత ప్రత్యేకత సంతరించుకుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అటువంటి పోరే నేడు అభిమానుల ముందుకు వచ్చింది. ఆసియా కప్‌లో భాగంగా గ్రూప్-ఏ మ్యాచ్‌లో నేడు భారత్, పాకిస్థాన్ పోటీపడుతున్నాయి. తారాస్థాయి ఒత్తిడిని జయించి.. ప్రత్యర్థిని ఎవరు గెలుస్తారో చూడాలి.

అతడిపైనే ఫోకస్

2022 టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై విరాట్ కోహ్లి ఆడిన ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులతో పాటు పండితులను పరవశింపచేసింది. గతంలోనూ పాకిస్థాన్‌పై చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఎన్నో నమోదు చేసినా.. ఆ ఇన్నింగ్స్ ప్రత్యేకత వేరు. దీంతో పాక్‌తో పోరు అనగానే అందరి చూపు విరాట్ కోహ్లిపైనే పడింది. బ్యాటింగ్ పరంగా గత వైభవం దిశగా అడుగులు వేస్తోన్న విరాట్ కోహ్లి పొరుగు దేశంపై విశ్వరూపం చూపించేందుకు సిద్ధమవుతున్నాడు. విరాట్ కోహ్లికి కెప్టెన్ రోహిత్ శర్మ, యువ స్టార్ శుభ్‌మన్ గిల్ సైతం తోడైతే పాకిస్థాన్ బౌలర్లకు చుక్కలే. మిడిల్ ఆర్డర్‌లో ఇషాన్‌కు అవకాశం దక్కనుంది. అయితే శ్రేయస్ అయ్యర్‌ను ఆడిస్తారా? లేక తెలుగు తేజం తిలక్ వర్మకు నం.4 స్థానంలో అవకాశం కల్పిస్తారా అనేది తేలాల్సి ఉంది. బౌలింగ్ విభాగంలో కూర్పు సైతం ఆసక్తికరంగా మారింది. జడేజా, కుల్దీప్‌లు ఇద్దరు తుది జట్టులో నిలిస్తే.. ముగ్గురు పేసర్లకే చాన్స్ ఉంటుంది. పేస్ ఆల్‌రౌండర్‌గా శార్దుల్ ఠాకూర్ నిలిస్తే.. జశ్‌ప్రీత్ బుమ్రాకు తోడుగా ఆడేందుకు మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి మధ్య పోటీ ఉంటుంది.

కాస్త సరికొత్తగా..!

ఇటీవల కాలంలో పాకిస్థాన్ నుంచి భారత్‌కు గట్టి ప్రతిఘటన ఎదురవుతోంది. భారత్‌తో గత ఐదు వన్డేల్లో పాకిస్థాన్ ఒక్క మ్యాచ్‌లోనే నెగ్గింది. కానీ ఆ ఒక్క విజయంతోనే పాకిస్థాన్ ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకుంది. పాక్ శిబిరంలో ఇప్పుడు నాణ్యమైన క్రికెటర్లు ఉన్నారు. బ్యాటింగ్ పరంగా పాకిస్థాన్ ఇప్పుడు మెరుగ్గా కనిపిస్తుంది. బౌలింగ్ విభాగంలో ఆ జట్టు ఎప్పుడూ బలమైనదే. కెప్టెన్ బాబర్ ఆజామ్, మహ్మద్ రిజ్వాన్, ఫకర్ జమాన్‌లకు ఇమామ్ ఉల్ హాక్, ఆఘా సల్మాన్‌లు జత కట్టారు. లెఫ్టార్మ్ సీమర్ షహీన్ షా అఫ్రిది భారత బ్యాటర్లను బాగా ఇబ్బంది పెట్టాడు. ఇప్పుడూ అదే ప్రదర్శన పునరావృతం చేసేందుకు సిద్ధమవుతున్నాడు. నసీం షా, హరీశ్ రవూఫ్, మహ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్‌లు సైతం భారత బ్యాటర్లకు సవాల్ విసరగల సమర్థులు.

వర్షం ముప్పు

భారత్, పాకిస్థాన్ మ్యాచ్ నేడు కొత్త పిచ్‌పై జరుగనుంది. బంగ్లా, శ్రీలంక మ్యాచ్ తరహాలో ఈ పిచ్ ఎలాగైనా స్పందించవచ్చు. పిచ్ నుంచి సీమర్లు, స్పిన్నర్లకు అనుకూలత ఉంటుంది. అయితే, మ్యాచ్ ఆరంభానికి ముందు వర్షం ప్రమాదం పొంచి ఉంది. మ్యాచ్ సమయంలో వర్షం సూచనలు లేవు. కానీ మ్యాచ్‌కు ముందు 70 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో మ్యాచ్ ఆరంభం కాస్త ఆలస్యం కానుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే వీలుంది!.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శార్దుల్ ఠాకూర్/మహ్మద్ షమి, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, జశ్‌ప్రీత్ బుమ్రా.

పాకిస్థాన్ : ఫకర్ జమాన్, ఇమామ్ ఉల్ హాక్, బాబర్ ఆజామ్ (కెప్టెన్), మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), ఆఘా సల్మాన్, ఇఫ్తికర్ అహ్మద్, షాదాబ్ ఖాన్, మహ్మద్ నవాజ్, షహీన్ షా అఫ్రిది, నసీం షా, హరీశ్ రవూఫ్.



సచిన్ ఇంటి ముందు ధర్నా

- భారత రత్న వెనక్కి ఇవ్వాలని డిమాండ్

ముంబయి : భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ చిక్కుల్లో పడ్డారు!. ముంబయిలోని ఆయన నివాసం వద్ద శుక్రవారం ప్రహర్ జనశక్తి పార్టీ (పీజేపీ) కార్యకర్తలు ధర్నాకు దిగారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మద్దతుగా ఓ సంస్థకు సచిన్ టెండూల్కర్ ప్రచార కర్తగా వ్యవహరిస్తున్నారు. భారత రత్న పురస్కారం అందుకున్న వ్యక్తి ఇటువంటి ప్రకటనలతో రూ. వందల కోట్లు సంపాదించాలని అనుకుంటే.. ముందు భారత రత్నను వెనక్కి ఇవ్వాలి. సచిన్ టెండూల్కర్ చర్యల వల్ల తర్వాతి తర్వం నష్టపోతుంది. సచిన్‌కు భారత రత్న ఇవ్వకుంటే.. ఆయన ఇంటి ముందు ధర్నా చేసేవాళ్లం కాదని' పీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఓంప్రకాశ్ బాబారావ్ తెలిపారు. సచిన్ ఇంటి ముందు కూర్చుని ధర్నా చేసిన నాయకులు, కార్యకర్తలను బంద్రా పోలీసులు అరెస్టు చేశారు.

ప్రో కబడ్డీ వేలం వాయిదా

- ఆసియా క్రీడల సన్నద్ధతే కారణం



ముంబయి : ప్రో కబడ్డీ లీగ్ (పీకెఎల్) పదో సీజన్ ఆటగాళ్ల వేలం వాయిదా పడింది. ఈ మేరకు లీగ్ నిర్వాహకులు, ప్రసారదారు శుక్రవారం తెలిపారు. హాంగ్జౌ ఆసియా క్రీడల్లో పతకమే లక్ష్యంగా భారత మెన్, ఉమెన్ జట్లు శిక్షణ శిబిరంలో సాధన చేస్తున్నాయి. ఓ వైపు ఆసియా క్రీడల సన్నాహక శిబిరం జరుగుతుండగా.. ప్రొ కబడ్డీ లీగ్ ఆటగాళ్ల వేలం అంత మంచిది కాదేమోనని భారత కబడ్డీ సమాఖ్య ప్రతినిధులు లీగ్ నిర్వాహకులు తెలిపారు. దీంతో సెప్టెంబర్ 9, 10న ముంబయిలో జరగాల్సిన పదో సీజన్ ఆటగాళ్ల వేలాన్ని వాయిదా వేస్తున్నట్టు పీకెఎల్ నిర్వాహకులు ప్రకటించారు. ఆటగాళ్ల వేలం రీ షెడ్యూల్ తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు.

సంయుక్త కార్యదర్శిగా బాబు

- తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం నియామకం



హైదరాబాద్ : తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం (బీఏటీ) సంయుక్త కార్యదర్శిగా యుపీఎస్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు బీఏటీ సంయుక్త కార్యదర్శిగా ఈవెంట్స్, ప్రోటోకాల్ అంశాలను యుపీఎస్ బాబు పర్యవేక్షించనున్నారు. ఈ మేరకు ఆగస్టు 16న జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం తీర్మానం మేరకు యుపీఎస్ బాబుకు శుక్రవారం గచ్చిబౌలిలోని కార్యాలయంలో బీఏటీ ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపీచంద్ నియామక పత్రం అందజేశారు.


శ్రీలీల, బాలకృష్ణ

చిచ్చా సందడి షురూ..

'భగవంత్ కేసరి' మేకర్స్ రెండు రోజుల క్రితం విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ గణేష్ సాంగ్ ప్రోమోతో అలరించారు. శుక్రవారం పూర్తి లిరికల్ వీడియోను విడుదల చేశారు. గణేష్ చతుర్థిని సెలబ్రేట్ చేసుకుంటూ బాబాయ్, అమ్మాయిగా బాలకృష్ణ , శ్రీలీల ఈ పాటలో సందడి చేశారు. ఈ పాట కోసం తమన్ పెప్పీ, మాస్ ట్యూన్ కంపోజ్ చేశారు. తెలంగాణ యాసలో ఉన్న ఈ పాట ఆర్కెస్ట్రేషన్ అందర్నీ ఆకట్టుకుంటోంది. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం, కరీముల్లా, మనీషా పాండ్రంకి హై-పిచ్డ్ వోకల్స్‌తో ఎనర్జిటిక్‌గా ఆలపించిన తీరు సైతం పాటని మళ్ళీ మళ్ళీ వినాలపించేలా ఉండటం విశేషం.

అలాగే బాలకృష్ణ, శ్రీలీల తమ క్రేజీ డ్యాన్స్‌తో పాటను మరో స్థాయికి తీసుకెళ్లారు. వారి కాస్ట్యూమ్‌లు, గెటప్‌లు, డ్యాన్స్‌లు అన్నీ పాటకు పర్ఫెక్ట్‌గా అనిపించాయి. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ బ్రిలి యంట్‌గా ఉంది. కాజల్ అగర్వాల్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల చేయబోతున్నారు.

నవచిత్రం

ఏక్ దమ్ ఏక్ దమ్

రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'. ఈ చిత్ర మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్ 'ఏక్ దమ్ ఏక్ దమ్' ఈనెల 5న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ, నూపూర్ సనన్ రెట్రో అవతార్‌లలో కనిపించడం ఆకట్టుకుంది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కి వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. టైగర్ దండయాత్ర గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన లభించింది. వరుసగా పాన్ ఇండియా బ్లాక్ బస్టర్స్ 'ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2' చిత్రాలను రూపొందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈ చిత్రంలో గాయత్రి భరద్వాజ్ మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. దసరా కానుకగా ఈ చిత్రాన్ని అక్టోబర్ 20న విడుదల చేస్తున్నారు.


రవితేజ, నూపూర్ సనన్

సకుటుంబంగా ఎంజాయ్ చేస్తున్నారు


వై.రవిశంకర్, శివ నిర్వాణ, నవీన్ యెర్నేని

విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన 'ఖుషి' సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ప్రేమను ఏకగ్రీవంగా పొందుతున్న నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసింది. నిర్మాతలు మాట్లాడుతూ, 'ఈ సినిమాను ప్రేక్షకులు యూనానిమస్‌గా సూపర్‌హిట్ చేశారు. ఎర్లీ మార్నింగ్ నుంచి యూఎస్ కాల్స్ వస్తున్నాయి. సినిమా ఘన విజయం అందుకుందని చెబుతున్నారు. ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్ అందరూ ఖుషి మూవీని ఎంజాయ్ చేస్తున్నారు. విజయ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ వచ్చాయి. డిస్ట్రిబ్యూటర్స్ కంటిన్యూస్‌గా కాల్స్ చేస్తున్నారు. షో బై షో కలెక్షన్స్ పెరుగుతున్నాయని రిపోర్ట్ ఇస్తున్నారు. ఇది ఇంకా ఎంత పెద్ద రేంజ్‌కు వెళ్లందో మరికొద్ది రోజుల్లో చెబుతాం. వెరీ క్లీన్ మూవీ. ఈ మధ్య కాలంలో ఇలాంటి సినిమా రాలేదు. మంచి మూవీ కాబట్టి అవార్డ్స్ కు కూడా అవకాశం ఉంది' అని తెలిపారు.

దర్శకుడు మాట్లాడుతూ, 'ఖుషి సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే సంతోషంగా ఉంది. దేవుడు, నమ్మకాలు, కర్మ సిద్ధాంతం అనేది మన దేశంలో వందల ఏళ్ల క్రితం నుంచి ఉంది. ఈ నేపథ్యంతో బ్యూటిఫుల్ లవ్ స్టోరీని ఇప్పుడున్న సొసైటీకి చెప్పాలనుకుని ఈ కథ రాసుకున్నాను. ఆ పాయింట్‌కు ప్రేక్షకులు కనెక్ట్ అవుతున్నారు. ఎవరు ఏది నమ్మినా నమ్మకున్నా ప్రేమించే మనుషులతో కలిసి ఉండాలని చెప్పాం' అని అన్నారు.



రష్మిక మందన్నా

వాటిని నమ్మకండి

'షూటింగ్ దశలో ఉన్న కొన్ని సినిమాల నుంచి నన్ను తీసేశారని లేదా నేనే తప్పుకున్నానే వార్తలు బాగా వినిపిస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా నా ఫ్యాన్స్‌తో పాటు పలువురు వీటి గురించే అడుగుతున్నారు. అవన్నీ అవాస్తవం. వాటిని నమ్మకండి' అని నాయిక రష్మి మందన్న మీడియాకి క్లారిటీ ఇచ్చింది. 'భీష్మ' తర్వాత నితిన్, రష్మిక, వెంకీ కుడుముల కాంబోలో మరో సినిమా ఇటీవల ఓకే అయిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రాజెక్ట్‌తోపాటు ఓ బాలీవుడ్ ప్రాజెక్ట్‌లో రష్మిక నటించడం లేదని వినిపిస్తోంది.

ఈ నేపథ్యంలో రష్మిక దీని గురించి స్పందిస్తూ, 'నన్ను ఏ ప్రాజెక్ట్ నుంచి తీసెయ్యలేదు. అలాగే నేను ఏ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోలేదు. ప్రస్తుతం రణ్‌బీర్ కపూర్‌తో 'యానిమల్', అల్లు అర్జున్‌తో 'పుష్ప2', ధనుష్‌తో డి51తో పాటు 'రెయిన్‌బో'లో నటిస్తున్నా. ఇవన్నీ మల్టీ లాంగ్వేజ్ సినిమాలే. వీటిల్లోని పాత్రలన్ని మిమ్మల్ని అలరిస్తాయి' అని తెలిపింది.

క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్


నవీన్ పోలిశెట్టి, అనుష్క

నవీన్ పొలిశెట్టి, అనుష్క శెట్టి జంటగా రూపొందిన సినిమా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. తాజాగా సెన్సార్‌ని పూర్తి చేసుకోవడంతోపాటు సెన్సార్ సభ్యుల అభినందనలతో ఈ సినిమా యు/ఏ సర్టిఫికెట్ పొందింది. ఈ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 151 మినిట్స్ రన్ టైంతో తెరపైకి రాబోతోంది. యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ నిర్మాణంలో దర్శకుడు మహేష్ బాబు.పి తెరకెక్కించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా సెప్టెంబర్ 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా రిలీజ్ కాబోతోంది.

ఈ సినిమా టీజర్, పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇదే రెస్పాన్స్ రేపు థియేటర్‌లోనూ దక్కుతుందనే నమ్మకంతో మూవీ టీమ్ ఉన్నారు. మరోవైపు ప్రమోషన్ టూర్స్‌లో భాగంగా హీరో నవీన్ పోలిశెట్టి గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరులో పర్యటిస్తున్నారు. ఈ టూర్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది అని చిత్ర బృందం తెలిపింది.

నవ్వించే తురుమ్ ఖాన్‌లు



స్టార్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ పై ఎండీ.ఆసిఫ్ జానీ నిర్మాతగా, శివకళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'తురుమ్ ఖాన్‌లు'. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఎస్‌విఐటీ కాలేజ్, సికింద్రాబాద్‌లో ఘనంగా జరిగింది. అత్యంత వైభవంగా జరిగిన ఈ ఈవెంట్‌కి బాలీవుడ్ స్టార్ సోనూసూద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. పల్లెటూరు రివేంజ్ కామెడీ జోనర్‌లో మొదటి సారి మహబూబ్ నగర్ స్లాంగ్‌లో తెరకెక్కించిన ఈ చిత్రం అన్ని పనులను ముగించుకొని ఈనెల 8న విడుదలకు రెడీ అయ్యింది. నిర్మాత ఎండి ఆసిఫ్ జానీ మాట్లాడుతూ, 'అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే సినిమా ఇది' అని తెలిపారు.

సినిమాలో చాలా మంచి సబ్జెక్ట్ ఉంది. వచ్చే ఏడాదికి తురుమ్ ఖాన్‌లు పార్ట్ 2, పార్ట్ 3 తీస్తే బాగుంటుంది. అందరూ కొత్త వాళ్ళే అయినా ఈ సినిమా రెండున్నర గంటలసేపు ప్రేక్షకులను కచ్చితంగా నవ్విస్తుంది' అని సోనూసూద్ అన్నారు.

పవర్‌స్టార్ బర్త్‌డే గిఫ్ట్‌గా రిలీజ్


యామిన్ రాజ్, ప్రియాంక, విరాట్ కార్తిక్

యామిన్ రాజ్, విరాట్ కార్తిక్, ప్రియాంక రేవ్రి కీలక పాత్రధారులుగా సాయి సునీల్ నిమ్మల దర్శకత్వం వహించిన చిత్రం 'ప్రేమదేశపు యువరాణి'. ఏజీఈ క్రియేషన్స్, ఎస్2 మెచ్2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆనంద్ వేమూరి, హరి ప్రసాద్ సిహెచ్ నిర్మించిన ఈ చిత్రం పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ వేడుకలో హీరో అరవింద్ కృష్ణ, శివారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు సాయి సునీల్ నిమ్మల మాట్లాడుతూ, 'కొత్త జోనర్ కథతో సినిమా చేశాం. పవన్‌కల్యాణ్ మీద ఉన్న అభిమానంతో ఆయన పుట్టినరోజున సినిమాను విడుదల చేస్తున్నాం' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కేటీఆర్ రాక ఆలస్యం..?

- బీఆర్ఎస్ వర్గాలకు సైతం స్పష్టత కరువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అమెరికా పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ తిరిగి హైదరాబాద్‌కు రావటానికి ఇంకా సమయం పడుతుందా..? ఇప్పుడప్పుడే ఇక్కడకు రావటానికి ఆయన సుముఖంగా లేరా..? అంటే అవుననే సమాధానమే ఆ పార్టీ వర్గాల నుంచి వస్తున్నది. బీఆర్ఎస్ తొలి జాబితా నేపథ్యంలో.. అలకలు, అసంతృప్తులకు దూరంగా ఉండేందుకే ఆయన గత నెల 19న అమెరికా ఫ్లయిటెక్కిన విషయం విదితమే. దీంతోపాటు పలు అధికారిక, కుటుంబ పనుల నిమిత్తం మంత్రి ఆ దేశంలో పర్యటించారు.

ఈ క్రమంలో షెడ్యూల్ ప్రకారం ఆయన శుక్రవారమే హైద రాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. కానీ రాలేదు. దీంతో శనివారం కేటీఆర్ తిరుగు ప్రయాణమవుతారనే వార్తలొచ్చాయి. అయితే ఈ వార్తలపై ఇటు మంత్రి కార్యాలయంగానీ, అటు తెలంగాణ భవన్ వర్గాలుగానీ స్పష్టతని వ్వలేకపోవటం గమనార్హం. ఈ క్రమంలో ఆయన రాక మరింత ఆలస్యం కానుందని తెలుస్తోంది. దీంతో టిక్కెట్లు ఆశించిన ఆయన సన్నిహితులు, స్నేహితులు మరిన్ని రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఐఎంఏ రాష్ట్ర మీడియా కన్వీనర్‌గా డాక్టర్ కిరణ్ మాదాల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర మీడియా కన్వీనర్‌గా డాక్టర్ కిరణ్ మాదాల నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బీ.ఎస్.రావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.కాళీ ప్రసాద్ రావు, గౌరవ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జె.విజయరావు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాదాల మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానని తెలిపారు. తనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బిజినెస్

జీఎస్టీ వసూళ్లలో 11 శాతం వృద్ధి

- రూ.1.6 లక్షల కోట్లుగా నమోదు



న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది ఆగస్టులో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు 11 శాతం పెరిగి రూ.1.6 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వరుసగా మూడో మాసంలోనూ పన్ను వసూళ్లు రూ.1.6 లక్షల కోట్లు దాటాయని కేంద్ర రెవెన్యూ విభాగం కార్యదర్శి సంజయ్ మల్హోత్రా అన్నారు. 2022 ఆగస్టులో రూ.1,43,612 కోట్ల జీఎస్టీ వసూళ్లు జరిగాయని పేర్కొన్నారు. నిబంధనలకు లోబడి చెల్లింపులు పెరుగుతున్నాయని, పన్ను ఎగవేతలు తగ్గుముఖం పట్టాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లలో రెండంకెల వృద్ధి చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో 10 శాతం పెరిగి రూ.3,479 కోట్లుగా చోటు చేసుకున్నాయి. 2022 ఆగస్టులో ఇక్కడ రూ.3,173 కోట్ల వసూళ్లు జరిగాయి. గడిచిన నెలలో తెలంగాణలో 13 శాతం పెరిగి రూ.4,3993 కోట్ల జీఎస్టీ వసూళ్లయ్యింది. గతేడాది ఇదే నెలలో రూ.3,871 కోట్లుగా చోటు చేసుకుంది.

తగ్గిన విదేశీ మారకం నిల్వలు..

భారత విదేశీ మారకం నిల్వల్లో తగ్గుదల చోటు చేసుకుంది. ఆగస్టు 25తో ముగిసిన వారంలో మారకం నిల్వలు 30 మిలియన్ డాలర్లు పతనమై 594.85 బిలియన్లుగా నమోదయ్యాయని ఆర్‌బిఐ గణంకాలు తెలిపాయి. ఇంతక్రితం వారంలోనూ రికార్డ్ స్థాయిలో 7.28 బిలియన్లు కరిగిపోయాయి. సమీక్షా వారంలో ఐఎంఎఫ్ వద్ద భారత నిల్వలు 12 మిలియన్లు తగ్గి 5.06 బిలియన్లుగా ఉన్నాయి.

93 శాతం రూ.2వేల నోట్లు వెనక్కి.. : ఆర్బీఐ



ముంబయి:ఆర్బీఐ ఉపసంహరించుకున్న రూ.2,000 నోట్లలో ఇప్పటి వరకు 93 శాతం నోట్లు బ్యాంక్‌లకు చేరాయి. ఆగస్టు 31 నాటికి రూ.3.32 లక్షల కోట్లు వెనక్కి వచ్చాయని శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. 2023 మే 19న మార్కెట్ నుంచి రూ.2000 నోటును చెలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 30 వరకు ఈ నోట్లను మార్చుకోవడానికి అవకాశం కల్పించింది. మొత్తం నోట్లలో 93 శాతం నోట్లు వెనక్కి రాగా ఇక ప్రజల వద్ద కేవలం రూ. 0.24 లక్షల కోట్లు ఉన్నాయని పేర్కొంది. ఈ నెలతో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంకా రూ.2,000 నోట్లు ఉన్నవారు వెంటనే మార్చుకోవాలని ఆర్బీఐ సూచించింది.

నెల్లూరులో యూనియన్ బ్యాంక్ డిజిటల్ మేళా..



నెల్లూరు : ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీసు నెల్లూరులో డిజిటల్ మేళాను నిర్వహించినట్టు తెలిపింది. శుక్రవారం మద్రాస్ బస్టాండ్ సమీపంలో దీన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ జ్ఞానరంజన్ సారంగి, రీజినల్ మేనేజర్ కె జోగారావు, మార్కెట్ కమిటీ ఏడీఎం అనిత, మార్కెట్ వ్యాపారస్తులు ముక్కం నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ చెల్లింపులకు వీలుగా వ్యాపారస్తులకు బ్యాంక్ అధికారులు క్యూఆర్ కోడ్స్‌ను పంపిణీ చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో బ్యాంక్‌లు కీలక పాత్ర పోశిస్తున్నాయని సారంగి పేర్కొన్నారు. చిరు వ్యాపారస్తులను డిజిటలైజేషన్‌లో వారిని భాగస్తులుగా చేయడం తమ బ్యాంక్ లక్ష్యమన్నారు. అనంతరం బాలాజీనగర్‌లోని అంజనా రూరల్ డెవలప్‌మెంట్ వాలంటరీ ఆర్గనైజేషన్‌కు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వాటర్ ప్యూరిఫైయర్‌ను, నిత్యావసర సరుకులు అందజేశారు.

సాంకేతికతను మెరుగుపర్చుకుంటే.. అంచనాలకు మించి సేవలు

- ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ జోనల్ మేనేజర్ ఎల్‌కె శ్యాంసుందర్
- హైదరాబాద్ సైఫాబాద్ జోనల్ ఆఫీసులో ఘనంగా ఎల్ఐసీ 67వ వార్షికోత్సవం



హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) 67వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సైఫాబాద్‌లోని జోనల్ ఆఫీస్ భవనంలో ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ జోనల్ మేనేజర్ ఎల్‌కె శ్యాంసుందర్ లాంచనంగా ఎల్ఐసీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ.. 1956 సెప్టెంబర్ 1న ఎల్ఐసీ ఆవిర్భవించిందన్నారు. సాంకేతికతను మెరుగుపర్చుకోవడంతో పాటుగా ఖాతాదారులకు అంచనాలకు మించి సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ అధికారులు జి మధు సూధన్, పి రమేష్ బాబు, ఆర్ సతీష్ బాబు, రాజేష్ భరద్వాజ్, ఉతప్ జోసెఫ్, ఎంఎస్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటికీ పరిహారం అందలే

మణిపూర్‌లో ఎదురు కాల్పుల్లో మరణించిన బీఎస్ఎఫ్ జవాన్

- సాయం కోసం ఆయన భార్య ఎదురు చూపులు
- పూట గడవటం కోసం అప్పులు
- స్పందించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు





న్యూఢిల్లీ: దేశంలో భద్రతా దళాలపై అమితమైన ప్రేమను కనబరుస్తున్నామని చెప్పే బీజేపీ దానిని చేతల్లో మాత్రం చూపెట్టటం లేదు. ఇందుకు మణిపూర్‌లోని ఒక ఘటనే నిదర్శనంగా నిలుస్తున్నది. జాతి హింసలో భాగంగా ఎదురు కాల్పుల్లో బీఎస్ఎఫ్ జవాన్ మరణించగా.. ఆయన భార్యకు ఇప్పటికీ పరిహారం అందలేదు. దీంతో సదరు జవాన్ కుటుంబం సాయం కోసం దీనంగా ఎదరు చూస్తున్నది. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందనా రాకపోవటం గమనార్హం.

మూడు నెలల నుంచి ఎదరు చూపులు

మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో బీఎస్ఎఫ్ జవాన్ రంజిత్ యాదవ్ మూడు నెలల క్రితం చనిపోయాడు. అప్పటి నుంచి రంజిత్ యాదవ్ కుటుంబం ఒంటరైంది. ఆర్థిక సాయం లేకపోవటంతో ఆయన భార్య కౌసల్య యాదవ్ అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏదైనా పరిహారం కోసం ఎదురుచూస్తున్నది. పరిహారం కోసం కౌసల్య మణిపూర్ ప్రభుత్వాన్ని రెండుసార్లు సంప్రదించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ, కేంద్ర ప్రభుత్వం నుంచి కానీ తనకు ఎలాంటి డబ్బులు అందలేదని ఆమె అంటున్నారు. మే 3 నుంచి మణిపూర్‌లో హింస చెలరేగడంతో విధుల్లో భాగంగా రంజిత్ యాదవ్ మణిపూర్‌కు వెళ్లాడు. చివరగా జూన్ 5వ తేదీ రాత్రి కౌసల్యతో రంజిత్ ఫోన్‌లో మాట్లాడాడు. జూన్ 6న రంజిత్ ఛాతీ దగ్గర బుల్లెట్ తగలటంతో గాయమైంది. కక్చింగ్‌లోని జితన్ ఆస్పత్రికి తరలించగా.. ఆయన అక్కడ చనిపోయినట్టు వైద్యులు ప్రకటించారు. అదే రోజు అంటే జూన్ 6న రంజిత్ మృతదేహాన్ని కుటుంబసభ్యులకు తీసుకొచ్చారు.

నాన్న వస్తాదని కుమారుడి ఎదురు చూపులు

రంజిత్, కౌసల్యల కుమారుడు ఆయుష్(10).. తన తండ్రి ఏ క్షణంలోనైనా తిరిగి వస్తాడనే నమ్మకంతో పాఠశాలకు వెళ్లకుండా ఎదురుచూస్తున్నాడు అని కౌసల్య తెలిపింది. రంజిత్ యాదవ్‌కు భార్య, కుమారుడితో ఆయనపై ఆధారపడిన వృద్ధ తల్లిదండ్రులు, ఇద్దరు సోదరీమణులు, సోదరుడు సంజీత్(26)లు ఉన్నారు. పదోతరగతి వరకు చదివిన కౌసల్య ఉద్యోగం కోసం కష్టపడాల్సి వస్తున్నదని చెప్పింది. పూట గడవటం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పింది.

జాబితాలో లేని రంజిత్ యాదవ్ పేరు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా జూన్ 1న తన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. హింసలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం కక్చింగ్ నుంచి అందిన సమాచారం ప్రకారం ఆరుగురికి రూ. 5 లక్షల పరిహారం (కేంద్ర ప్రభుత్వ వాటా) లభించింది. అయితే, అందులో రంజిత్ యాదవ్ పేరు లేకపోవటం గమనార్హం.

'ప్రభుత్వాలు మాట నిలబెట్టుకోవాలి'

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రంజిత్ యాదవ్ కుటుంబాన్ని ఆదుకోవాలనీ, వారికి ఆర్థికంగా చేయూతనివ్వటంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పించాలని మాజీ సైనికులు కోరారు. ప్రభుత్వాలు తమ హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. లేకపోతే దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుడి మరణాన్ని పరిహసించినట్టవుతుందని వారు తెలిపారు.

సిలబస్ నుంచి సీపీఐ, డీఎంకే అంశాల తొలగింపు

రామజన్మభూమి, బీజేపీపై పాఠాలు చేర్చిన ఎన్‌యూ వర్సిటీ

విశ్వవిద్యాలయ తీరుపై విద్యావేత్తల ఆందోళన



న్యూఢిల్లీ : నాగ్‌పూర్ యూనివర్శిటీ (ఎన్‌యూ) తీరు వివాదాస్పదమవుతున్నది. ఎం.ఏ హిస్టరీ సిలబస్‌లో బీజేపీ గురించి ఒక అంశంగా చేర్చింది. ఇంతవరకు సిలబస్‌లో ఉన్న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(సీపీఐ), ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) విభాగాలను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నది. విశ్వవిద్యాలయం తీరుపై ఇటు విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాలు విద్య విషయంలోనూ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డీఎంకే ఔట్.. ఏఐఏడీఎంకే ఇన్

మునుపటి పాఠ్యాంశాల్లో జన్ సంఘ్‌పై విభాగాలు, రిపబ్లికన్ పార్టీపై ఒక అధ్యాయం కూడా అలాగే ఉంచబడింది. అయితే 'కాంగ్రెస్ భాగస్వామి', తమిళనాడులోని అధికార డీఎంకేకు సంబంధించిన అంశాలను తొలగించటం గమనార్హం. దీనిని అదే తమిళనాడులోని ప్రధాన ప్రతిపక్షం, ఎన్డీయేఏలో భాగస్వామి ఆలిండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏఐఏడీఎంకే)తో భర్తీ చేయబడటం గమనార్హం. ఇక ఖలిస్తాన్ ఉద్యమంపై ఒక అధ్యాయం తొలగించబడింది. రామజన్మభూమి ఉద్యమంపై దృష్టిసారించే "1980-2000 నుంచి భారతీయ ప్రజా ఉద్యమాలు" అనే కొత్త అధ్యాయం కూడా చేర్చ బడింది.

గతంలోనూ ఇలాగే

2019లో విశ్వవిద్యాలయం నాలుగో సెమిస్టర్ కోసం బీ.ఏ హిస్టరీ సిలబస్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్)పై ఒక అధ్యాయాన్ని ప్రవేశపెట్టినప్పుడు ఇలాంటి వివాదాన్ని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఇప్పుడు వివాదం చెలరేగే అవకాశమున్నదని తెలిసినప్పటికీ.. విశ్వవిద్యాలయం ఈ విధంగా వ్యవహరించటాన్ని విద్యావేత్తలు, నిపుణులు తప్పుబడుతున్నారు.

'తప్పుడు విషయాలను బోధించలేం'

కాగా, ఈ కొత్త సిలబస్‌ను ఎన్.యూ బోర్డ్ ఆఫ్ స్టడీస్ (చరిత్ర) చైర్మెన్ శ్యామ్ కోరెట్టి రూపొందించారు. "మేము సీపీఐ జాతీయ పార్టీగా లేనందున దాన్ని తొలగించి, జాతీయ స్థాయిలో పట్టు ఉన్నప్పటికీ పాత సిలబస్‌లో లేని బీజేపీని చేర్చాం. మేము 2010 వరకు మాత్రమే బీజేపీ చరిత్రను చేర్చాము. విద్యార్థులకు తప్పుడు విషయాలు బోధించలేము" అని కోరెట్టి అన్నారు.ఈ ఏడాది ఎన్.యూ విభాగాల్లో అమలు చేసిన నూతన విద్యా విధానం (ఎన్ఈపీ)కి కట్టుబడి ఉండాలని కోరెట్టి ఉద్ఘాటించారు.

'బీజేపీ భావజాలాన్ని రుద్దుతున్నారు'

మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు విజయ్ వాడెట్టివార్ ఈ చర్యను విమర్శించారు. "వారు (బీజేపీ) వారి భావజాలమైన కులతత్వం, మతం, ద్వేషాన్ని పౌరులపై రుద్దుతున్నారు. బీజేపీని స్థాపించిన ఆరెస్సెస్ మహిళలను ఎప్పుడూ గౌరవించలేదు. బీజేపీ గురించి ఏం నేర్పాలి?" అని విజయ్ వాడెట్టివార్ అన్నారు.

'రెరా' అమలు పటిష్టం చేయండి

- చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ చట్టం (రెరా) అమలును పటిష్టం చేయాలని ఆ సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ చెప్పారు. శుక్రవారంనాడిక్కడి ప్రజా ఆరోగ్యశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సిబ్బందికి జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'రెరా' చట్టంలోని నిబంధనల మేరకు బిల్డర్లు, ప్రమోటర్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొంది నిర్మాణ పనులు చేపట్టాలనీ, ప్రతి మూడునెలలకూ పనుల పురోగతి నివేదికలు, వార్షిక అకౌంట్స్ ఆడిట్ నివేదికలు సమర్పించాలని చెప్పారు. దీనిపై బిల్డర్లతో పాటు ప్రజలకు కూడా ఇంకా పూర్తిస్థాయి అవగాహన రావాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బెంగలూరు అడ్వకేట్, ట్రయల్ బేస్ అడ్వకేట్ పార్టనర్ సోహెల్ అహ్మద్, చార్టెడ్ అకౌంటెంట్ టీ వినయ్ 'రెరా' చట్టంపై అవగాహన కల్పిస్తూ, పలు సెక్షన్లు, నిబంధనలను వివరించారు. ప్రాజెక్టుల్లో ఎలాంటి మార్పు చేర్పులు చేయాలన్నా, మూడింట రెండు వంతుల మంది ఆమోదం తప్పనిసరి అని తెలిపారు. 'రెరా' నిబంధనలు ఉల్లంఘించిన ప్రాజెక్టులు ఉత్తరప్రదేశ్‌లోనే ఎక్కువగా ఉన్నాయనీ, వాటిని బ్లాక్ లిస్టులో పెట్టడం 'రెరా' అథారిటీకి కీలక ఆయుధమని చెప్పారు. కార్యక్రమంలో టీఎస్ రెరా సభ్యులు కే శ్రీనివాసరావు, జే లక్ష్మీనారాయణ, సలహాదారు సయ్యద్ లతీఫ్ రహమాన్, లీగల్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్తయ్య, రెరా పరిపాలన అధికారి గంగాధర్, జాయింట్ డైరెక్టర్ అశ్విని, రవీందర్, శ్రీనివాస్, గోపాల్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవెగౌడ మనవడు ప్రజ్వల్ ఎన్నిక చెల్లదు

- కర్నాటక హైకోర్టు తీర్పు

బెంగళూరు : లోక్‌సభ ఎంపీగా మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, జేడీఎస్ నాయకుడు ప్రజ్వల్ రేవణ్ణ ఎన్నిక చెల్లదని కర్నాటక హైకోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. వచ్చే ఆరేండ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత విధిస్తున్నట్టు జస్టిస్ కె.నటరాజన్ ఏకసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో హసన్ నియోజకవర్గం అభ్యర్థిగా నామినేషన్ వేసినప్పుడు అఫిడవిట్‌లో తన ఆస్తులను పూర్తిగా వెల్లడించకుండా అవకతవకలకు పాల్పడ్డారని ధ్రువీకరించింది. హసన్ నియోజకవర్గ ఓటరు జి. దేవరాజెగౌడ, బీజేపీ అభ్యర్థి ఎ.మంజు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు విచారించింది. హసన్ నియోజకవర్గంలో ఓట్ల సంఖ్యలో రెండోస్థానంలో ఉన్న మంజు కూడా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నందున ఆయన ఎన్నికైనట్టు ప్రకటించలేమని స్పష్టం చేసింది. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడినందుకు ప్రజ్వల్ తండ్రి రేవణ్ణ, సోదరుడు సూరజ్‌పైనా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది.

" చెల్లని వివాహాల" ద్వారా పుట్టిన పిల్లలకు తల్లిదండ్రుల ఆస్తిలో వాటా : సుప్రీం

న్యూఢిల్లీ : చెల్లని వివాహాల నుంచి పుట్టిన పిల్లలకు తల్లిదండ్రుల ఆస్తిలో వాటా పొందే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అలాంటి పిల్లలకు చట్టబద్ధత కల్పించబడుతుందని సుప్రీంకోర్టు శుక్రవారం తన తీర్పులో పేర్కొంది. హిందూ వారసత్వ చట్టాల ప్రకారం మాత్రమే తల్లిదండ్రుల ఆస్తిపై హక్కులు పొందవచ్చని పేర్కొంది. చెల్లని వివాహాల ద్వారా జన్మించిన పిల్లలకు వారి తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా లేదా హిందూ అవిభాజ్య కుటుంబానికి చెందిన ఆస్తులపై కాపర్సనరీ హక్కు ఉందా అనే చట్టపరమైన సమస్యపై 2011 నుంచి పెండింగ్‌లో ఉన్న పిటిషన్ పై తీర్పు ఇచ్చింది. గత నెల నుంచి ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై పలువురు న్యాయవాదుల వాదనలను విచారించింది. 2011లో సుప్రీంకోర్టు ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ ఇలాంటి పిల్లలకు తల్లిదండ్రుల స్వీయ ఆర్జిత ఆస్తిలో మాత్రమే వాటా ఉంటుందని, వారి పూర్వీకుల కాపర్సెనరీ ఆస్తిలో వాటాను కోరలేరని, అందుకు వారికి అర్హత ఉండదని తీర్పు చెప్పింది.

క్యాపిటేషన్ ఫీజు వసూలు చేయొద్దు

అది రుజువైతే పదిరెట్లు జరిమానా

- ఫీజుల్లో 5 శాతమే లాభాలు పొందాలి
- 50 శాతం సిబ్బంది జీతాలివ్వాలి
- 15 శాతం గ్రాట్యుటీ, పీఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలి
- ఫీజు వివరాలు నోటీసు బోర్డులో ఉంచాలి
- వార్షికాదాయాన్ని 30లోపు విద్యాశాఖకు సమర్పించాలి : ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లకు ప్రభుత్వ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం దృష్టిసారించింది. అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజుల వసూలుకు చెక్ పెట్టాలని భావించింది. అందులో భాగంగా విధివిధానాలను ఖరారు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాల యాజమాన్యం వసూలు చేస్తున్న ఫీజుల్లో ఐదు శాతమే వారి లాభాలు పొందాలని స్పష్టం చేశారు. 50 శాతం సొమ్మును సిబ్బంది జీతాలకే కేటాయించాలని సూచించారు. 15 శాతం భవనాల మరమ్మతులు, విద్యుత్, నీటి బిల్లులతోపాటు స్టేషనరీకి వినియోగించాలని తెలిపారు. 15 శాతం సొమ్మును ఆ పాఠశాల అభివృద్ధికి వాడుకోవాలని పేర్కొన్నారు. 15 శాతం సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలనీ, ఉదాహరణకు గ్రాట్యుటీ, ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్), గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీంను అమలు చేయాలని కోరారు. కాపిటేషన్ ఫీజును వసూలు చేయొద్దని ఆదేశించారు. ఏదైనా పాఠశాల, వ్యక్తి కాపిటేషన్ ఫీజును వసూలు చేసినట్టు రుజువైతే చర్యలు తీసుకుంటామనీ, అందుకు పది రెట్లు జరిమానా విధించి తిరిగి వసూలు చేస్తామని హెచ్చరించారు. ఆయా పాఠశాలల నోటీసు బోర్డుపై ఫీజు వివరాలు ఉంచాలని కోరారు. వార్షికాదాయ వివరాలను ఈనెల 30లోపు విద్యాశాఖకు సమర్పించాలని ఆదేశించారు. అది చార్టెర్డ్ అకౌంటెంట్ ధ్రువీకరించాలని సూచించారు. ఒక పాఠశాల కంటే ఎక్కువ విద్యాసంస్థలను ఒకే యాజమాన్యం నడిపితే విడివిడిగా వివరాలను అందించాలని కోరారు. ప్రతి పాఠశాల గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అందులో ఆ యాజమాన్యం ప్రెసిడెంట్, సెక్రెటరీ/కరస్పాండెంట్/మేనేజర్‌తోపాటు హెడ్మాస్టర్ లేదా ప్రిన్సిపాల్, బోధనా సిబ్బందిలో ఒకరు, పేరెంట్ టీచర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, డీఈవో సిఫారసు చేసిన చదువుకున్న తల్లి ఉండాలని వివరించారు. ఏడాదికి మూడుసార్లు గవర్నింగ్ బాడీ సమావేశాలను నిర్వహించాలని సూచించారు. ఆ విద్యాసంస్థ ఆర్థిక పరమైన పరిస్థితిని బట్టి సిబ్బందికి జీతాలను చెల్లించాలని కోరారు. ఎంఈవోలు, డీప్యూటీఐవోఎస్‌లు, డిప్యూటీఈవోలు, డీఈవోలు ప్రయివేటు పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజు వివరాలు, ఖర్చు, సిబ్బందికి చెల్లిస్తున్న జీతాలకు సంబంధించి వాటిని సందర్శించి వివరాలను పరిశీలించాలని ఆదేశించారు.

బ్రిక్స్ విస్తరించటం అమెరికాకు తీవ్ర ప్రమాదం!



న్యూయార్క్: బ్రిక్స్ విస్తరణ వేగం పెరిగితే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని, ఎందుకంటే బ్రిక్స్ సభ్యదేశాలు అమెరికా ఆంక్షల నుంచి తప్పించుకుని, వాణిజ్యాన్ని తమతమ కరెన్సీలలో నిర్వహించుకుంటాయని రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి మర్జోరీ టేలర్ గ్రీన్ గురువారం అన్నారు. జార్జియా రాష్ట్రంలోని తన నియోజకవర్గంలో మాట్లాడుతూ జో బైడెన్ పాలన బ్రిక్స్ విస్తరణతో అమెరికా ఎదుర్కోనున్న ప్రమాదాన్ని విస్మరిస్తున్నదని ఈ రిపబ్లికన్ కాంగ్రెస్ మహిళ జో బైడెన్‌ను తీవ్ర స్థాయిలో విమర్శించింది. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణ ఆఫ్రికా దేశాలతో ఏర్పడిన బ్రిక్స్ మరో ఆరు దేశాలను కలుపుకుని ఒక బలమైన ఆర్థిక సమూహంగా ఏర్పడిన విషయం తెలిసిందే. బ్రిక్స్ ఇప్పటికే యూరోపియన్ యూనియన్ స్థాయిని దాటిపోయింది.

అమెరికా రష్యాకు వ్యతిరేకంగా 'పనికిమాలిన ఉక్రెయిన్ యుద్ధం'లో కూరుకు పోయిందని, అమెరికా చేష్టలతో అలసిపోయిన అనేక బలమైన దేశాలు సమీకృతం అవుతున్నాయని ఆమె అన్నారు. ఈ క్రమంలో బ్రిక్స్ దేశాల వాణిజ్య ఒప్పందాలు చేసు కుంటున్నాయి. బ్రిక్స్ సభ్యదేశాలలో ఒక దేశం మరొక దేశంలోని సరుకులను కొంటూ, అదే దేశానికి సరుకులను అమ్ముతూ అమెరికన్ డాలర్‌ను పట్టించుకోకుండా తమతమ దేశాల కరెన్సీలలోనే చెల్లింపులను జరపటం జరుగుతోంది. ఇంత కంటే అమెరికాకు ఉపద్రవం ఏముంటుందని గ్రీన్ ప్రశ్నిస్తోంది. బ్రిక్స్ బలోపేతం అవుతూ వుంటే అమెరికన్ డాలర్ బలహీనపడుతుందని, అది అంతిమంగా అమెరికా దివాళా తీయటానికి దారితీస్తుందని ఆమె అన్నారు. ఈ పరిస్థితి సాధారణ అమెరికన్ రిటైర్మెంట్ ప్లాన్లను, వ్యక్తిగత పొదుపును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని ఆమె తన విచారాన్ని వ్యక్తం చేశారు. "అమెరికన్ డాలర్ కొరగానిదైతే మన పిల్లల భవిత ఏమైపోతుంది? రష్యా, చైనా, ఇండియావంటి దేశాలలో నివసిస్తున్న వందలాది కోట్ల ప్రజలు తమతమ కరెన్సీలలోనే అమ్మకాలు, కొనుగోళ్ళు జరుపుకుంటుంటే మన డాలర్ ను ఎవరు పట్టించుకుంటారు. ఇంతకంటే ఆందోళన కరమైన విషయం అమెరికాకు ఏముంటుంది?" అని గ్రీన్ వాపోయింది.

దక్షిణ ఆఫ్రికాలో బ్రిక్స్ చారిత్రక శిఖరాగ్ర సదస్సు జరిగిన సందర్భంలో అమెరికన్ కాంగ్రెస్ సభ్యురాలైన గ్రీన్ ఇలా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ శిఖరాగ్ర సదస్సులో బ్రిక్స్‌ను విస్తరించాలనే నిర్ణయించటం జరగటమే కాకుండా అర్జెంటీనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలను చేర్చుకోవటం కూడా జరిగింది. ఈ దేశాలు 2024నుంచి పూర్తి స్థాయి బ్రిక్స్ సభ్య దేశాలు అవుతాయి. ఇలా విస్తరింపబడుతున్న బ్రిక్స్ పశ్చిమ దేశాల అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకు ప్రత్యామ్నాయంగా మారుతుంది. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలలోని ప్రజల న్యాయమైన ఆకాంక్షలను నెరవేర్చే సాధనంగా బ్రిక్స్ మారుతుంది.

ఐరోపాలో కరెంటు బిల్లుల మోత



గ్రీస్ :యూరోపియన్ యూనియన్ దేశాలలో రష్యన్ సహజ వాయువు అందు బాటులో లేనందున ఇంధన ధరలు చుక్కలను తాకుతున్నాయి. దీనితో శీతాకాలం నాటికి గృహాలకు సరఫరాచేసే కరెంటు చార్జీలు విపరీతంగా పెరగను న్నాయి. ఇటలీలో ఆగస్టు21 నుంచి 27 మధ్యలో కరెంటు చార్జీలు 30శాతం పెరిగాయి. నోమిస్మా ఎనర్జియా అనే రీసెర్చ్ గ్రూపు అంచనా ప్రకారం అక్టోబర్ 1 నుంచి ఇటలీ కుటుంబాలు 7నుంచి 10శాతం అధికంగా కరెంటు చార్జీలను భరించవలసి వుంటుం ది. గ్యాస్ ధరలు పెరగటంవల్లనే ఇటు వంటి పరిస్థితి ఏర్పడిందని నోమిస్మా ఎనర్జియా పేర్కొంది. శీతాకాలం నాటికి అంతర్జాతీయ ఇందన ధరలు 40శాతం పెరుగుతాయని, కరెంటు చార్జీలు 20 శాతం దాకా పెరగటం అనివార్యమని నోమిస్మా ఎనర్జియా అధ్యక్షుడు డేవిడ్ తబ రెల్లీ ప్రకటించారు. అలాగే గతవారంలో ఎస్టోనియాలో కరెంటు బిల్లులు 93శాతం పెరిగాయి. లత్వియా, లిథ్యూనియా దేశాలలో కూడా కరెంటు బిల్లులు 23శాతం పెరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యా నుంచి చమురు, గ్యాస్, బొగ్గు దిగుమతులను నిషేధించాలనే నిర్ణయం పర్యవసానంగా యూరోపియన్ యూనియన్ దేశాలలో ఇందనంపైన చేస్తున్న వ్యయం విపరీతంగా పెరిగింది. ఇటీవల కాలందాకా ఫ్రాన్స్ విద్యుచ్ఛక్తిని ఎగుమతి చేసేది. గత శీతాకాలంలో పొరుగుదేశాల నుంచి ఫ్రాన్స్ కు విద్యుత్తును దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఫ్రాన్స్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో 70శాతం న్యూక్లియర్ పవర్ ప్లాంటుల నుంచే వస్తుంది. వీటిలో చాలావరకు మెయింటెనెన్స్ కి వచ్చి నిర్వహణలోపం పడిపోవడంతో జోగ్గుతో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయలని సోమవారంనాడు ఫ్రాన్స్ నిర్ణయించింది.